హైదరాబాదు ఎడిషన్
ఉదయం *
హైదరాబాదు
సోమవారం
23-10-1978
THE ANDHRA PATRIKA
Regd. No. H/HD 23
Licenced to Post
Without Prepayment

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

305191

FOUNDER : DESODDHARAKA K. NAGESWARA RAO

HYDERABAD EDITION
సంపుటం : 65
సంచిక : 198
పుటలు : 6
వెల : 30 పైసలు

మంత్రుల శాఖలు బదలీ తాత్కాలికమేకావచ్చు

ముఖ్యమంత్రి చర్యపై రాజారాం అభిప్రాయం

హైదరాబాదు, అక్టోబరు 22: రాష్ట్రంలో శాఖలను లాటరీ చూచేబదులు ముఖ్యమంత్రులు తమ స్వంత రాష్ట్రాలకు చాలకాలంపాటు దూరంగా వుండవలసిన పరిస్థితి నిర్వహించే ఆ మంత్రుల పనితీరు మరోకటికి బదిలీచేసి ముఖ్యమంత్రి వుండని ఆర్థిక విద్యుత్ శాఖల మంత్రి శ్రీ రాజారాం విలేకరులతో అన్నారు.

ముఖ్యమంత్రి ఇటీవల ఇద్దరు మంత్రుల శాఖలు యితరులకుపోవాలని విషయాన్ని గురించి ప్రశ్నించగా శ్రీ రాజారాం అది తాత్కాలిక ఏర్పాటుకావచ్చునని, రాష్ట్రంలోని మంత్రులకాక తూర్పు కోస్తాలో విశేషంగా లభ్యమవుతున్న బాక్సైట్ నిక్షేపాలను వినియోగించి అల్యూమినియం తయారు చేయటానికి ఒక కర్మాగారాన్ని నిర్మించే విషయాన్ని కూడా శ్రీ పట్నాయక్ రష్యన్ నిపుణులతో చర్చించారు.

భిలాయ్, బోకారో ఉక్కు కర్మాగారాలను అధునికం చేసే విషయంలో కూడా శ్రీ బిజూ చర్చల వల్ల రష్యాలో అవగాహన కుదిరింది.

రష్యా నుండి మరింతగా మెతక యినుము దిగుమతి చేసుకునే అవకాశాలను కూడ పరిశీలించటం జరిగింది. వచ్చే సంవత్సరం ఆరంభంలో 20 వేల టన్నుల మెతక యినుము దిగుమతి జరగవచ్చని అనుకుంటున్నారు.

శాఖల బదలాయింపు మంత్రివర్గంలో మార్పులకు నాంది కావచ్చా అని ప్రశ్నించగా, కావచ్చని అంటూ శ్రీ రాజారాం 'పోర్టుఫోలియోలను పునర్విభజన, కేటాయింపు ముఖ్యమంత్రికి గల హక్కు' అన్నారు. తాము త్వరలో ముఖ్యమంత్రిని కలుసుకోగలమన్నారు.

కొత్త పోప్‌గా జాన్‌పాల్ పదవీ స్వీకారం

వాటికన్‌సిటీ, అక్టోబరు 22:

కొత్త పోప్‌గా రెండవ జాన్‌పాల్ రెండు లక్షల మంది క్రైస్తవుల సమక్షంలో పదవీ స్వీకారం చేశారు. ప్రపంచంలోని 70 కోట్ల రోమన్ కాథలిక్‌ల మతాధినేతగా ఇటాలియన్ దేశీయుడు కాని వ్యక్తి అభిషిక్తుడు కావటం 455 సంవత్సరాలలో ఇదే ప్రథమం. జాన్‌పాల్ పోలాండ్ దేశీయుడు. ఈ ఉత్సవం తిలకించటానికి వేలాది పోలాండ్ ప్రజలు వచ్చారు. ఉత్సవానికి హాజరైన వంద దేశాల ప్రతినిధులలో పోలాండ్, ఇటలీ, లెబనాన్, బెల్జియం దేశాధినేతలూ, స్పెయిన్ రాజదంపతులూ ఉన్నారు.

హాస్పిటల్‌లో వాజ్‌పేయి చేరిక

న్యూఢిల్లీ, అక్టోబరు 22:

కాట్మండూనుండి అస్వస్థులుగా తిరిగి వచ్చిన విదేశాంగమంత్రి శ్రీ వాజ్‌పేయిని ఆలిండియా భారత వైద్య శాస్త్ర సంస్థలో చేర్చారు. కడుపునొప్పితో బాధపడుతున్న శ్రీ వాజ్‌పేయి పరిస్థితి యిప్పుడు మెరుగైనదనీ ఆయన ఒకటి రెండు రోజులు హాస్పిటల్లో వుండవలసివుంటుందనీ డాక్టర్లు అన్నారు.

విశాఖ ఉక్కు ఫాక్టరీ: త్వరలో రష్యా నిపుణుల బృందం రాక

న్యూఢిల్లీ, అక్టోబరు 22

కేంద్ర ఉక్కుగనుల మంత్రి శ్రీ బిజూ పట్నాయక్ రష్యా, హంగరీ, రుమేనియా, పశ్చిమజర్మనీ దేశాలలో పర్యటన పూర్తి చేసుకుని నెడెక్కడికి తిరిగివచ్చారు. ఆయన అక్కడ భారత్‌లో సమగ్ర ఉక్కు కర్మాగారాల ఆధునికీకరణకు సంబంధించిన పథకాల గురించి చర్చలు జరిపారు

శ్రీ పట్నాయక్ పర్యటనకు ప్రయోజనకరమైన పర్యటనగా అధికారులు అభివర్ణించారు

అయితే విశాఖ ఉక్కు కర్మాగారం ఆర్థిక సాంకేతిక వివరాల గురించి చర్చించడానికి త్వరలోనే రష్యా నిపుణుల బృందం ఇక్కడికి వస్తున్నట్టు నిర్వసనీయంగా తెలుస్తోంది. రష్యా శాస్త్రవేత్తలు రెండు నుండి 6 నెలలు ఇక్కడ పూర్తి చేయవలసి వుంది.

విశాఖ ఉక్కు కర్మాగారానికి సంబంధించిన సవివరమైన ప్రాజెక్టు నివేదికను భారత్ ఇదివరకే రష్యాకు అందజేసింది. కర్మాగారం నిర్మాణం పూర్తి కావటానికి మూడేళ్ళు పట్టవచ్చు

విశాఖ ఉక్కు కర్మాగారం రష్యనులు తాజాగా పెంపొందించిన సాంకేతిక విజ్ఞానం ఆదారంగా తయారు చేయబడిన డిజైన్‌లను అనుసరించి నిర్మించబడుతుంది. కర్మాగారానికి కావలసిన యంత్రాలలో కొన్నింటిని ముందేతోనే నిర్మిస్తారు.

విశాఖ ఉక్కు కర్మాగారాన్ని గురించే

తమిళనాడు బంద్ నిర్ణయంలో మార్పులేదు

మద్రాసు, అక్టోబరు 22:

తమిళనాడు బంద్, సాధారణ సమ్మె అనుకున్నట్లుగా లేదు జరుగుతాయని ఆ నిర్ణయంలో మార్పు లేదని శ్రీ కల్యాణసుందరం నేడిక్కడ చెప్పారు. అఖిలపక్ష, అన్ని కార్మిక సంఘాల సంఘం ఈ బంద్, సమ్మెకు పిలుపు నిచ్చింది. శ్రీ కల్యాణసుందరం దీని కన్వీనరుగా వ్యవహరిస్తున్నారు.

తమిళనాడు ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానానికి నిరసనగా ఈ బంద్ తలపెట్టబడింది. ప్రభుత్వంతో సంప్రదించడానికి తామెప్పుడూ సిద్ధమేనని, ప్రభుత్వమే జోక్యం చేసుకోవటంలేదని ఆయన అన్నారు. తమతో ఘర్షణకు దిగే వైఖరి వదలించుకుని సమస్యను పరిష్కరించటానికి యత్నించమని ఆయన ముఖ్యమంత్రి శ్రీ రామచంద్రన్‌కు విజ్ఞప్తి చేశారు.

సుమారు బాగ్రత్త నిర్బంధం ప్రభుత్వం 2200 మందిని నిర్బంధం లోకి తీసుకుంది.

నల్గొండ గ్రామ స్త్రీల నగ్నన్యత్యాలకు కారణం చేతబడా? మానసిక రుగ్మతా?

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 22: నల్గొండజిల్లా తొర్రూరుపల్లి గ్రామంలో ఇటీవల కొందరు స్త్రీలు విపరీతంగా ప్రవర్తించడానికి కారణం చేతబడికాదని, ఇది ఒక రకమైన హిస్టీరియా అని మానసిక వైద్యశాల సూపరింటెండెంట్ డా. సి. రామిరెడ్డి నెడెక్కడ పత్రికా విలేకరులకు చెప్పారు.

ఈ గ్రామంలో 10 మంది స్త్రీలు హఠాత్తుగా బెట్టు ఎక్కడం కేకలు పెట్టడం వస్త్రాలు విప్పుకుని నగ్నంగా గంతులువేయడం వంటి విపరీతపు పనులు చేయడంతో అక్కడ విచిత్రమైన పరిస్థితి తలెత్తింది. ఆ తరువాత ప్రభుత్వం డా. రెడ్డి నాయకత్వంలో మానసిక వైద్యనిపుణులను అక్కడికి పంపించింది.

10 సంవత్సరాల క్రితం ఈ గ్రామంలో ఒకసారి ఇదేవిధంగా జరిగిందని వారంతా త్వరితంగానే కోలుకున్నారని, ఆలాగే వీరు కూడా త్వరలోనే కోలుకుంటారని డా. రెడ్డి చెప్పారు.

ఇప్పుడు విపరీతంగా ప్రవర్తించిన 10 మంది స్త్రీలలో ఒక్కామెపట్ల తక్కిన వారందరూ ఏవో ఒకరకమైన అర్థిక ఇబ్బందులు, మానసికమైన చిరాకులూ పున్నవారేనని డా. రెడ్డి చెప్పారు. వీరిలో అర్థికంగా ఘరవాలేని పరిస్థితిలో వున్న స్త్రీ కూడా ఒకామె వున్నదని, అయితే ఆమెకు ఇంతకుముందే ఈ వ్యాధివున్నదని తెలిపారు.

మానసికంగా దెబ్బ తిన్నవారు బట్టలు ఎక్కడం, వస్త్రాలు విప్పుకుని తిరగడం వంటివి చేయడం వైద్య చరిత్రలో కొత్త ఏమీ కాదన్నట్టుగా అనేకమంది ఈ విధంగా ప్రవర్తించడం వినిత్రమేనని అయితే చెప్పారు.

ఈ స్త్రీలంతా కొందరు తమకు చేతబడి చేశారనే అభిప్రాయంలో వున్నారని ఆయన చెప్పారు. చేతబడి సంగతి ఎలా వున్నా వీరిలో కొందరు నిందితులుగా పేర్కొనబడిన వారు ఆర్థికంగా తమకన్నా వున్నతమైన స్థాయిలో వుండటం గురించి, వారు తమపై అజమాయిషీ చెలాయిందామని చూడటం గురించి కోపాన్ని వ్యక్తం చేశారని ఆయన అన్నారు.

ఈ స్త్రీలలో ఒకామె తమను ఇబ్బందులకు గురి చేస్తున్న కొందరు సంపన్నుల ఆడవాళ్ళ తమలో బయటికి వచ్చి కూలి చేసుకో నవసరం లేదని, బ్రతుకుతెరువు కోసం కష్టపడవలసిన అవసరం లేకుండా వారంతా సుఖంగా జీవిస్తున్నారని అన్నట్లు డా. రెడ్డి చెప్పారు.

బాగా బ్రతికిన మరో అమ్మాయి వివాహం అయిన తరువాత దుర్భరమైన జీవితాన్ని గడపవలసి వచ్చిందని, ఇద్దరు సంపాదించేదానిలో ఆరుగురు జీవితం గడపవలసిన పరిస్థితిలో వుండగా అమె ఈ విచిత్రమైన ప్రవర్తనకు గురైనదని డా. రెడ్డి చెప్పారు.

ఒక 19 ఏళ్ళ బాలుడు కుక్క కరిచిన రెండు నెలలకు రాబిస్‌వచ్చి చనిపోయాడని, దానిలో ఇది ప్రారంభమైనదని ఆయన చెప్పారు. అమాయకులైన గ్రామస్థులు కుక్కకరిచిన రెండు నెల్లకు రేబిస్ వస్తుందని తెలియక అది చేతబడి అనుకున్నారని అక్కడి నుంచి సంఘటనలు ప్రారంభమైనాయని ఆయన వివరించారు.

వారికి అక్కకరిచిన ఆరు నెలల వరకు ఈ వ్యాధి వచ్చే అవకాశం వుందని నన్ను జెప్పమని, అలాగే ఒక్కొక్కరితో వారి వారి సమస్యలను విడిగా చర్చించామని డా. రెడ్డి తెలిపారు. వారు తమపై చేతబడి చేసిన వారిగా చెపుతున్న ముగ్గురు నిందితుల మధ్యగల వైషమ్యాలను కూడా వారికి వివరించామని దానిలో వారి పరిస్థితి చాలావరకు చక్కబడిందని ఆయన చెప్పారు.

వైద్యుల బృందం ఈ స్త్రీలందరి ఇళ్ళకూ వెళ్లి ఒక్కొక్కరి కుటుంబ పరిస్థితిని పరిశీలించిందని చెప్పారు.

ఈ స్త్రీలు నగ్నంగా నంచరించడం, బెట్టు ఎక్కడం వంటివి చేసిన మాట నిజమేనా అని ప్రశ్నించగా ఇద్దరు నగ్నంగా నంచరించారని, ఒకామె 50 ఏళ్ళ వృద్ధురాలు చెట్టెక్కినదని ఆయన చెప్పారు.

ఈ వ్యాధి ఒకరి నుంచి ఒకరికి సాంక్రమిక కారణ మేమిటనగా ముందు సోకిన స్త్రీ తరువాత ఈవిధంగా ఇద్దరు పిల్లల తల్లి నేతబడికి గురవుతుందని అనడం జరిగి వుండవచ్చునని, ఆ తరువాత మానసిక స్థితిమీద దెబ్బ ఇద్దరు పిల్లల తల్లులలో సంఘర్షణ ప్రారంభమై వారిలో ఎవరో ఒకరు ఈవిధమైన ప్రవర్తనను ప్రారంభించడం జరిగి వుండవచ్చునని ఆయన చెప్పారు.

విద్యుత్ సిబ్బంది సమ్మె విరమిస్తే చర్చలకు ప్రభుత్వం సంసిద్ధత

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 22: ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి బోర్డులో పెండిన సమ్మె చేస్తున్న సిబ్బంది వెంటనే సమ్మె విరమించి, చర్చలు సాగిస్తే వారికి సహకరించడానికు సిద్ధంగా ఉన్నామని రాష్ట్ర విద్యుత్, ఆర్థిక శాఖల మంత్రి శ్రీ జి. రాజారాం తెలియజేశారు.

శ్రీ రాజారాం నెడెక్కడ పత్రికా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ, విద్రోహ చర్యలకు పాల్పడవద్దని సమ్మె చేస్తున్న వారికి విజ్ఞప్తి చేశారు.

సమ్మె ప్రారంభమయినప్పటి నుండి ఇంత వరకు సుమారు 120 విద్రోహ చర్యలు జరిగినట్లు ఆయన చెప్పారు. నిశాఖపట్నంలో 16, రాజమండ్రిలో 13, నెల్లూరులో 35, వరంగల్‌లో 11, బుమ్మంలో 15, నిజామాబాదులో 16, కడపలో 6, అనంతపురంలో 2, నెల్లూరులో 10, ఇద్దరోహ చర్యలు జరిగినట్లు మంత్రి వివరించారు.

సమ్మె వల్ల విద్యుత్ సరఫరాకు ఏవిధమైన అంతరాయం కలుగలేదని, ఇతర రాష్ట్రాల నుండి విద్యుత్‌ను తెచ్చుకోవడం లేదని ఇప్పటికీ తమినాడు రాష్ట్రానికి విద్యుత్ సరఫరా చేస్తున్నామని శ్రీ రాజారాం చెప్పారు

విద్రోహ చర్యల వల్ల ఏర్పడిన అవాంతరాలు అప్పుడప్పుడు చక్కదిద్దడం జరిగిందనీ, మరొక పది రోజుల్లో ఎక్కువ రంగాలు ఉన్నదని ఆయన తెల్పారు

ఉస్మానియా బి. ఇ. లో కొత్త కోర్సులు ప్రారంభం

హైదరాబాదు, అక్టోబర్ 22:

ఉస్మానియా విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కళాశాలలో బి. ఇ. కోర్సులో 4.5 సంవత్సరాలలో అక్టోబర్ 23వ తేదీ నుండి ప్రొడక్షన్ ఇంజనీరింగ్ కోర్సులను ప్రవేశపెడుతున్నట్లు మెకానికల్ ఇంజనీరింగ్ శాఖాధిపతి డా. వి. వి. సుబ్బారావు తెలియజేశారు.

ఈ కోర్సులను రాష్ట్ర విద్యాశాఖా మంత్రి శ్రీ బి. నరసింగరావు ప్రారంభిస్తారు.

మెకానికల్ ఇంజనీరింగ్ శాఖలో ప్రస్తుత శాస్త్ర పథకాలలో ఒక భాగంగా ప్రొడక్షన్ ఇంజనీరింగ్ స్పెషలైజేషన్ ప్రారంభించేందుకు విశ్వవిద్యాలయ విశాలాల సంఘం అనుమతించిందని శ్రీ సుబ్బారావు నేడు పత్రికా ప్రతినిధుల సమావేశంలో తెలిపారు.

బి. ఇ. కోర్సులోని మొదటి మూడు సంవత్సరాలలో ప్రస్తుత మార్కులను పెంచుకొని పాత్రు మార్కులను 15 నుండి కోర్సులోని 4.5 సంవత్సరాలలో ప్రొడక్షన్ ఇంజనీరింగ్ కోర్సులకు ఎంపిక చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు.

పార్ట్ టైం ప్రొడక్షన్ ఇంజనీరింగ్ కోర్సులను కూడా ప్రవేశపెట్టే ఆలోచన ఉన్నదని దానికి విశ్వవిద్యాలయ ఆమోదం ఉన్నదని శ్రీ సుబ్బారావు పేర్కొన్నారు. విశ్వవిద్యాలయం అనుమతి లభిస్తే ప్రొడక్షన్ ఇంజనీరింగ్ పార్ట్ టైం కోర్సులను వచ్చే ఒకటి రెండు జూనియర్ కాలేజీలలో ప్రారంభించే అవకాశం వున్నదని వెల్లడించారు.

కొత్తగా ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లు, చేసే పని పట్ల పారిశ్రామిక వేత్తలు అసంతృప్తి చెందుతున్నట్లు ఎక్కువ మంది తెలిపారని పరిశ్రమలకు అనుగుణంగా ఇంజనీరింగ్ కోర్సులు ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు.

కాంగ్రెస్ 30 ఏళ్ల కృషి బుగ్గిపాలు: జనతా పై ఇందిర విమర్శ

చిక్కమగళూరు, అక్టోబరు 22:

జనతాపార్టీ అధికారానికి వచ్చినప్పటినుంచి కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరించిన సోషలిజం, సెక్యులరిజం, విలంభ విధానంపై దాడి ప్రారంభించిందని, పేరుకుమాత్రం ఇది తమపై దాడిగా గోచరిస్తుందని మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి విమర్శించారు.

పెద్ద సంఖ్యలో జనం హాజరైన ఒక సభలో ఇక్కడ ఆమె గంటసేపు చేసిన ప్రసంగంలో అధికభాగం ఎమర్జన్సీ విధింపునకు కారణాలను, తమ హయాంలో గైకొన్నసంస్కేమ చర్యలను జనతా పరిపాలనలో లోపాలను వివరించారు.

పేద, బలహీన, అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమానికి తమ ప్రభుత్వం చేసిన మార్పులకు జనతా ప్రభుత్వం ఎసరు పెడుతున్నదని శ్రీమతి గాంధి ఆరోపించారు. రాజ్యాంగం ఇచ్చిన హామీలను అమలుకు తమ ప్రభుత్వం ప్రయత్నించిందని, మహిళల హక్కులకోసం పోరాడిందని ఆమె అన్నారు.

తాను నిరంకుశురాలనే ఆరోపణను ప్రస్తావించి, రూపాయివిలువ తగ్గింపు, ఎమర్జన్సీ విధింపు—కేవలం ఈ రెండు సందర్భాలలో తప్ప అన్ని అంశాలపై క్యాబినెట్‌ను సంప్రతించానని ఆమె చెప్పారు. శాంతి ప్రయోజనాలకు కూడా అణుశక్తి పరీక్షలు జరపబోమని ప్రధాని మురార్జీ క్యాబినెట్ అనుమతితోకుండా విదేశాలలో ప్రకటించారని, రూపాయి విలువ, ఎమర్జన్సీ గురించి తర్వాత తమ క్యాబినెట్ ఆమోదం తెలిసిందని శ్రీ మురార్జీ ప్రకటనకు క్యాబినెట్ ఆమోదించినట్టు, వార్త ఏదీ రాలేదని ఆమె అన్నారు.

శాస్త్ర, సాంకేతిక రంగాలపై, మహిళల హక్కులపై జనతా ప్రభుత్వానికి విశ్వాసం లేదని అంటూ, పేదలకోసం తమ ప్రభుత్వం ప్రారంభించిన కార్యక్రమాలు ఎమర్జన్సీ సమయంలో మరింత శ్రద్ధగా అమలు జరిగాయని శ్రీమతి గాంధి చెప్పారు.

30 ఏళ్ళుగా కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కృషి బుగ్గిపాలైందన్నారు.

మిస్లింలీగ్ తటస్థ వైఖరి

కొచ్చిన్, అక్టోబరు 22:

చిక్కమగళూరు ఎన్నికలో తటస్థ వైఖరి అవలంబించాలని తన పార్టీ నిర్ణయించినట్టు ఇండియన్ యూనియన్ ముస్లింలీగ్ అధ్యక్షుడు శ్రీ ఇబ్రహీం సులేమాన్‌సేట్ అదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు.

పార్టీ కర్ణాటక విభాగంలో సంప్రదించిన అనంతరం, దేశంలోని రాజకీయ పరిస్థితిని కూడా మదింపు వేసి పార్టీ ఈ నిర్ణయం గైకొన్నట్టు ఆయన చెప్పారు.

ఇందిరకు సురాజ్యపార్టీ మద్దతు

చిక్కమగళూరు ఎన్నికలో శ్రీమతి గాంధి తరపున ప్రచారానికి తాను, శ్రీ హెచ్. ఎం. చెన్నారెడ్డి వెళ్ళనున్నట్టు సురాజ్య వ్యవస్థాపకుడు, మాజీ కేంద్రమంత్రి శ్రీ హనుమంతయ్య తెలియజేశారు.

శ్రీమతి గాంధి మద్దతు కోరుతూ తమతో సోనియాతో మాట్లాడారని, ముఖ్యమంత్రి శ్రీ అర్స్ లేఖ వ్రాశారని శ్రీ హనుమంతయ్య తెలిపారు.

ఫెర్నాండెజ్ విమర్శ

పేదల ప్రతినిధిగా శ్రీమతి గాంధి ప్రచారం చేసుకోవడాన్ని కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ ఫెర్నాండెజ్ ఆక్షేపించారు.

"ఇప్పుడు ఎన్నిక జరుగుతున్న చిక్కమగళూరు నియోజక స్థానంలో 80 శాతం ప్రజలు పేదవారు, నిరక్షరాస్యులు. తండ్రి కూతురు దేశాన్ని దాదాపు 30 ఏళ్ళు పాలించారు. ఈ పేదరికానికి వారే బాధ్యులు" అని ఆయన విలేకరులతో అన్నారు.

"అత్యంత పేదరికాన్ని రద్దుచేయడం అనేదాన్ని కార్యక్రమానికి గత 30 సంవత్సరాలలో కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 800 కోట్లు కేటాయించింది. జనతా ప్రభుత్వం వచ్చే అయిదేళ్ళకు అయిదువందల కోట్లు రూ. 4210 కోట్లు, నెత్తిపనుపట్టి నెట్టుకొచ్చిన రాజ్యాంగమే నిర్మించింది. 23 ఏళ్ళు న్యాయం, ఇందిర దీనిని పట్టించుకోలేదు. ఎమర్జన్సీలో అమెకు కొత్తగా పట్టినవారి గురించి తెలిసిందా?" అని ఆయన అడిగారు.

హరిజనులపై అత్యాచారాలు, మత కలహాల గురించి శ్రీమతి గాంధి నిమగ్నతపై ఏలేకుల ప్రశ్నకు సమాధానమిస్తూ, ఆమెని హైదరాబాదులో అమె పార్టీ అధికారంలో వున్న రాష్ట్రాలలోనే జరిగిన ఘర్షణలు సంగతి వివరించమని ఆయన ప్రశ్నించారు.

పాలిటెక్నిక్ విద్యార్థులపై లాఠీఛార్జి

హైదరాబాదు, అక్టోబరు 22:

శనివారం సాయంత్రం పోలీసులు మాసాబ్‌ట్యాంక్ వద్ద గల ప్రభుత్వ పాలిటెక్నిక్ హాస్టల్‌లో తలుపులు బద్దలు కొట్టి ప్రవేశించి నిష్కారణంగా విద్యార్థులను కొట్టారని, ఆందోళన సాగిస్తున్న జె. ఎన్. టి. యు. సి. విద్యార్థులతో తమ కెలాంటి సంబంధం లేదని అంటున్నా వినిపించుకోలేదని పాలిటెక్నిక్ విద్యార్థి సంఘం ముఖ్యమంత్రికి సమర్పించిన ఒక విజ్ఞప్తిలో ఫిర్యాదు చేసింది. ఈ లాఠీచార్జిలో 18 మంది తీవ్రంగా గాయపడ్డారనీ, ఇందుకు కారకులైన అధికారులపై చర్య తీసుకోవాలనీ ఈ ఉద్యమం పై ఒక విచారణ కమిషన్ దర్యాప్తును ఉత్తర్వు చేయాలనీ కూడ విద్యార్థి సంఘం కోరింది.

ఉస్మానియా బి. ఇ. లో కొత్త కోర్సులు ప్రారంభం

హైదరాబాదు, అక్టోబర్ 22:

ఉస్మానియా విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కళాశాలలో బి. ఇ. కోర్సులో 4.5 సంవత్సరాలలో అక్టోబర్ 23వ తేదీ నుండి ప్రొడక్షన్ ఇంజనీరింగ్ కోర్సులను ప్రవేశపెడుతున్నట్లు మెకానికల్ ఇంజనీరింగ్ శాఖాధిపతి డా. వి. వి. సుబ్బారావు తెలియజేశారు.

ఈ కోర్సులను రాష్ట్ర విద్యాశాఖా మంత్రి శ్రీ బి. నరసింగరావు ప్రారంభిస్తారు.

మెకానికల్ ఇంజనీరింగ్ శాఖలో ప్రస్తుత శాస్త్ర పథకాలలో ఒక భాగంగా ప్రొడక్షన్ ఇంజనీరింగ్ స్పెషలైజేషన్ ప్రారంభించేందుకు విశ్వవిద్యాలయ విశాలాల సంఘం అనుమతించిందని శ్రీ సుబ్బారావు నేడు పత్రికా ప్రతినిధుల సమావేశంలో తెలిపారు.

బి. ఇ. కోర్సులోని మొదటి మూడు సంవత్సరాలలో ప్రస్తుత మార్కులను పెంచుకొని పాత్రు మార్కులను 15 నుండి కోర్సులోని 4.5 సంవత్సరాలలో ప్రొడక్షన్ ఇంజనీరింగ్ కోర్సులకు ఎంపిక చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు.

పార్ట్ టైం ప్రొడక్షన్ ఇంజనీరింగ్ కోర్సులను కూడా ప్రవేశపెట్టే ఆలోచన ఉన్నదని దానికి విశ్వవిద్యాలయ ఆమోదం ఉన్నదని శ్రీ సుబ్బారావు పేర్కొన్నారు. విశ్వవిద్యాలయం అనుమతి లభిస్తే ప్రొడక్షన్ ఇంజనీరింగ్ పార్ట్ టైం కోర్సులను వచ్చే ఒకటి రెండు జూనియర్ కాలేజీలలో ప్రారంభించే అవకాశం వున్నదని వెల్లడించారు.

కొత్తగా ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లు, చేసే పని పట్ల పారిశ్రామిక వేత్తలు అసంతృప్తి చెందుతున్నట్లు ఎక్కువ మంది తెలిపారని పరిశ్రమలకు అనుగుణంగా ఇంజనీరింగ్ కోర్సులు ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు.

జె.ఎన్.టి.యు. కాలేజీలు, హాస్టళ్లు మూసివేత

హైదరాబాదు, అక్టోబరు 22:

నాగార్జున ఇంజనీరింగ్ కళాశాలను, పైలట్స్, అల్కాజెర్టర్ కళాశాలను, విశ్వవిద్యాలయ ఆధీనంలో ఒక సమీకరణం బయోమెడికల్ ఇంజనీరింగ్‌కోర్సు సీట్లు వగైరాలలో అనుసరిస్తున్న మూడు వారాలు వేచిచూసి ఆ మూడు వారాలు ప్రవేశాల సీట్లలో ఖాళీ చేయాలని జె. ఎన్. టి. యు. రిజిస్ట్రార్ తెలియజేశారు.

భోపాల్, అక్టోబరు 22 :

మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శంభునాథ్‌శుక్లా ప్రయోగంలో గత రాత్రి హనీమోదియా ఆసుపత్రిలో మరణించారు. ఆయన వయస్సు 75 ఏళ్ళు.

జనతా అభ్యర్థికి కె. హెచ్. పాటిల్ వర్గం కాంగ్రెసువాదుల ప్రచారం

బృందాలు (విలేకరి)

బెంగుళూరు, అక్టోబరు 22: చిక్‌మగళూర్ ఉపఎన్నికలో శ్రీమతి ఇందిరాగాంధి పోటీచేస్తున్న జనతాపార్టీ అభ్యర్థి శ్రీ వీరేంద్రపాటిల్‌కు గెలిపించేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రీ కె. హెచ్. పాటిల్ వర్గం వారు ప్రచారం ప్రారంభించారు. పార్టీ అధ్యక్షుడు శ్రీ డ్యూరన్‌సింగ్ ఈ ఉపఎన్నికలో వివరిని బలపరచాలో ఇంకా నిర్ణయించక ముందే వీరి పని ప్రారంభించడం గమనార్హం.

శ్రీ పాటిల్ మొన్న పార్టీ మాజీ అధ్యక్షుడు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిని కలిసి సుదీర్ఘంగా చర్చలు జరిపారు. శ్రీ పి. సుబ్రమణ్యం నివేదికపై అభిప్రాయ సేకరణ త్వరగా నిర్ణయం తీసుకునేట్లు చూడవలసిందిగా శ్రీ రెడ్డిని అయన అభ్యర్థించినట్లు తెలియవచ్చింది. కన్నాటకలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కలిసి చర్చలు జరిపిన శ్రీ సుబ్రమణ్యం శ్రీమతి ఇందిరాగాంధిని వ్యతిరేకించమని సిఫార్సు చేశారని కూడా తెలుస్తోంది.

అయితే వ్యతిరేకంగా ప్రచారం చేసేందుకు అయిష్టతను వెలిబుచ్చారని తెలుస్తోంది. శ్రీ స్వరన్ సింగ్‌కు లేఖలో శ్రీ పాటిల్ అర్థించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ వాదులు అభిప్రాయ వర్గం పోటీలను విజ్ఞప్తి చేశారు. అమిస అన్నారు.

ధాన్యం మద్దతు ధరపై కేంద్రం ఉత్తర్వు: వీరప్ప వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 22: ధాన్యానికి మద్దతు ధర విషయమై కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వును నిగూఢంగా ఉంచాలన్న ఉద్దేశ్యం రాష్ట్ర ప్రభుత్వానికి ఎంతమాత్రం లేదని రాష్ట్ర సౌర పరిశోధన శాఖ మంత్రి శ్రీ అగిశం వీరప్ప స్పష్టం చేశారు.

ధాన్యం మద్దతు ధర విషయమై కేంద్రప్రభుత్వం రాష్ట్రానికి ఇచ్చిన ఉత్తర్వు ఉద్దేశ్యపూర్వకంగానే రాష్ట్ర ప్రభుత్వం తొక్కిపట్టిందని శాసనసభ్యుడు ప్రతిపక్ష నాయకుడు శ్రీ కె. రోశయ్య వెలిబుచ్చిన అభిప్రాయం సరైనది కాదని శ్రీ వీరప్ప నేడిక్కడ పత్రికా ప్రతినిధుల సమావేశంలో తెలియచేశారు.

కేంద్రప్రభుత్వం నుండి తమకు ఈ విషయమై ఒక తంతి సెప్టెంబరు 30వ తేదీ సాయంత్రం మాత్రమే అందినదనీ ఆయన అన్నారు.

ఇంతవరకూ ప్రకటించిన మద్దతు ధర కంటే ఎక్కువగా బోనస్, లేక ప్రీమియం అని చెప్పినందువల్ల కేంద్రం పంపిన తంతిలో పేర్కొన్నదనీ, అయితే ఈ విషయమై పూర్తి వివరాలు కేంద్రం నుండి ఇంతవరకు రాలేదని ఆయన అన్నారు. పూర్తి వివరాలు అందిన పిదప ఈ ఉత్తర్వు వల్ల వచ్చే పరిణామాలను తమ శాఖ పరిశీలించిన తర్వాత దాన్ని రాష్ట్ర మంత్రివర్గం పరిశీలించి, ఒక నిర్ణయం ప్రకటించగలదని మంత్రి చెప్పారు.

ఈ విషయమై అవసరమనుకుంటే దక్షిణాది రాష్ట్రాలలో తాము సంప్రదించగలమని శ్రీ వీరప్ప అన్నారు.

మునిసిపల్ అధికారుల అక్రమాలపై కఠిన చర్యకు మంత్రి హామీ

తిరుపతి, అక్టోబరు 22 :

మునిసిపల్ ప్రత్యేకాధికారులు తమ తమ విధ్యుక్త ధర్మాలలో ఉపేక్షనహస్తే అటు వంటి సంఘటనలను ప్రభుత్వ దృష్టికి తీసుకు వస్తే, వారిపై కటిన చర్య తీసుకోవడంలో ప్రభుత్వం వెనుకాడదని మునిసిపల్ పరిపాలనా శాఖామంత్రి శ్రీ వడ్డె నాగేశ్వరరావు తమరై ఏర్పాటు చేసిన అభినందన సభలో ప్రసంగిస్తూ పలికి ఇచ్చారు.

సభలో పలువురు ప్రముఖులు మునిసిపల్ ఆఫీసర్ల నడవడికను విమర్శిస్తూ మాట్లాడగా శ్రీ నాగేశ్వరరావు జవాబు చెబుతూ ఎటువంటి తిక్క అధికారిచేత నయినా పని చేయించుకునే చాకచక్యం అలవరచుకోవాలని ఉద్బోధించారు.

తమ ప్రసంగంలో మాజీ మునిసిపల్ కౌన్సిలరులు తమకు అధికారం లేదుకదా అని ప్రత్యేకాధికారులను కలుసుకోవడంలో సిగ్గు పడకూడదని, వారు ప్రత్యేకాధికారులను కలుసుకొని తమ అమూల్యాభిప్రాయాలను ఇస్తూ ఉండవలసిందిగా కోరారు.

టి. టి. డి. ప్రతి సంవత్సరం ఇచ్చే రు. 1.5 లక్షల గ్రాంటును, తిరుపతి మునిసిపాలిటీ తెక్కలు చూపనందున ఇవ్వటం లేదని వచ్చిన ఆరోపణపై ఈ విషయాన్ని ప్రభుత్వానికి ఎందుకు తెలియజేయలేదని శ్రీ నాగేశ్వరరావు ఎదురు ప్రశ్న వేశ

పాప్యులర్ మార్టు

మాబ్రాంచీలలో జపలు కొని ఉచిత బహుమతి లాటరీ కూపన్లు కూడ పొందండి/ మొత్తం 500 బహుమతులు కలవు/

కావలెను

N. B. R. M. జూనియర్ కాలేజి, గుండ్లపల్లేరు, కృష్ణాజిల్లా.

తే 14,10.78న తేదీ ఆంధ్రజ్యోతి, ఆంధ్రపత్రిక దినపత్రికలలో ప్రకటించిన మేనేజ్మెంట్ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తులు స్వీకరింపబడుచున్నవి. 27.10.78 వరకు పొడిగింపబడినది. దరఖాస్తు దాఖలు తేది. 29-10-78 తేది ఉదయం గం.10.0 లకు కాలేజి ఆవరణలో జరుగు ఇంటర్వ్యూలకు తమ స్వంతఖర్చులతో హాజరుకావలయును.

– కరస్పాండెంట్.

కేంద్రపొగాకు పరిశోధనాలయం

రాజమండ్రి

F No 68(4)/78.A. III
Dt 12.10.78

వేలం ప్రకటన

ది 7.11.78 మధ్యాహ్నం 2–30గం కందుకూరు [ప్రకాశంజిల్లా] ఆంధ్రప్రదేశ్ లోపొగాకుపరిశోధనాలయంలోని APG No 2085గల ఒకట్రాక్టర్ కార్డ్ డీజిల్ (ట్రాక్టర్లు) [42 హెచ్ పి.] "ఉన్నది ఉన్నట్లుగా" బహిరంగ వేలములో అమ్మబడును.

పనిచేయు ట్రాక్టరు కందుకూరు పొగాకు పరిశోధనాక్షేత్రములో ఆఫీసు పనిచేయు వేళలలో [ఉదయము 8గం. నుండి 12 గం.వరకు] పరిశీలించుకొనవచ్చును. పొగాకుపాటదారు పాడిన మొత్తములో సగం [50శాతం] అప్పటికప్పుడు కట్టి, మిగతా సగము నిర్ణీతకాలములో చెల్లించి ట్రాక్టరు విడిపించుకొనగలరు.

వేలము తాలూకా మిగతా వివరములు వరతులు ఆఫీసుకొండవారివీధి, లక్ష్మీపురములో గుంటూరులోని పొగాకు పరిశోధనాలయములోని ఆఫీసులో పొందవచ్చును.

డైరెక్టర్,
కేంద్రపొగాకు పరిశోధనాలయం, రాజమండ్రి.

సెంట్రల్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్

[భారత ప్రభుత్వ యాజమాన్య సంస్థ]

రీజినల్ ఆఫీసు : 6—2—969/1, కైరతాబాద్,
పోస్టుబాక్స్ నెం : 54, హైదరాబాదు—500004.
టెలిఫోను నెం : 36114—221832

ఉడెన్ క్రేట్ల సప్లయికొరకు టెండరు నోటీసు

1 524 ఎం X 0.610 ఎం (5'X2') సైజుగల 30,000(సుమారు) ఉడెన్ క్రేట్లు నిల్వలు చేయుటకు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. టెండరు ఫారములలో పాటు వివరమైన స్పెసిఫికేషన్లకై రు. 30(తిరిగి ఇవ్వబడదు)ను చెల్లించి రీజినల్ మేనేజర్, సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్, రీజినల్ ఆఫీసు, హైదరాబాదు నుండి ఏ పనిదినమునైనా ది 9—11—1978 సా. 5 గం. వరకు పొందవచ్చును. టెండర్లు సెంట్రల్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్, రీజినల్ ఆఫీసు, హైదరాబాదు వద్దమాత్రమే స్వీకరింపబడును.

టెండర్లు చేరవలసిన ఆఖరు తేది ది. 15—11—78 మ. 2 గం. సదరు టెండరు అదేదినమున మ. 3 గం.లకు ఈ కార్యాలయములో తెరువబడును.

ధరావతు సొమ్మును నిర్ణీత రీతిలో జతపరచని టెండర్లు అచ్చితముగా తిరస్కరించబడును. ఏదేని ఒక పరిమాణాన్నంతటిని కొనుగోలు చేయుటవలెననుచున్నతుకు ఈ కార్పొరేషన్ లోబడి వుండదు, మరియు ఏ కారణము తెలుపకుండగనే పరిమాణాన్ని పెంచుటకు మరియు తగ్గించుటకు అధికారం గల్గి వుండును.

నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ వారిచే రిజిష్టరై యున్న స్మాల్‌స్కేల్ యూనిట్లు మరియు ఆయా స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ నుండి కాంపెటెన్సీ సర్టిఫికేటును పొంది దాఖలుపర్చగల్గు చిన్నతరహా యూనిట్లకు టెండరు ఫారములు ఉచితంగా ఇవ్వబడును.

తేది: 17.10.78.

పి. నాగేశ్వరరావు,
రీజినల్ మేనేజర్.

భారత ఆహార సంస్థ

రీజినల్ ఆఫీసు : 11—5—450, రెడ్ హిల్స్, హైదరాబాద్—500004.

టెండరు Engg. 25 (Am Ro)/78—79 — మెయిలింగ్ పని.

1978—79 సంవత్సరమునకు ఆంధ్రప్రదేశ్‌లో ఈ క్రింది ప్రదేశములలోని ఫుడ్ కార్పొరేషన్ గోడవున్నలకు, మరియు అనుబంధ నిర్మాణములకు వార్షిక మరామత్తులు, మరియు నిర్వహణకు సీలువేసిన పర్యంతేజి లేటు టెండర్లకు గుర్తింపబడిన సి.పి. డబ్ల్యు.డి / రాష్ట్ర పి. డబ్ల్యు. డి. / రైల్వేస్ / ఎలెక్ట్రిసిటీ బోర్డు మరియు పబ్లిక్ రంగంలోని సంస్థలకు చెందిన కంట్రాక్టర్లనుండి కోరబడు చున్నవి.

వరుస. నెంబరు.	ప్రదేశము.	అంచనా విలువ.	ధరావతును ఈ క్రింది వారి పేర్ల డ్రా చేయవలెను.
1.	తీపువరం.	రు. 13523	ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా.
			" తాడేపల్లిగూడెం రు. 339
2.	ఆకివీడు.	రు. 10417	" తాడేపల్లిగూడెం రు. 261
3.	పిక్కవోలు.	రు. 10478	" కాకినాడ. రు. 262
4.	తిమ్మనచెర్ల.	రు. 15171	" కర్నూలు. రు. 380
5.	ఒంగోలు.	రు. 17536	" గుంటూరు. రు. 439
6.	తాడేపల్లిగూడెం.	రు. 6533	" తాడేపల్లిగూడెం రు. 164
7.	పాకోల్లు.	రు. 9418	" తాడేపల్లిగూడెం రు. 236
8.	నిజామాబాద్.	రు. 6024	" నిజామాబాద్. రు. 151

పూర్తిచేయవలసిన కాలము :— అన్నిపనులకు మూడు నెలలు.

టెండరు ఫారములను (ఇతరులకు మార్చుకొనరాదు.) రు. 15.66ల వంతున 1 నుండి 5 వరకు ఐటెమ్ పనులకును మరియు రు.10.44 వంతున, వ. నెం. 6నుండి 8 వరకు,ఐటెమ్ పనులకు చెల్లించి (తిరిగి యివ్వబడదు.) అన్ని పనిరోజులలోనూ ఉ: 11.00 గంటలనుండి సా : 4.00. గంటల మధ్య తేది 6.11.1978 వరకు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, (సివిల్), ఫుడ్ కార్పొరేషన్ వారినుండి పైఅడ్రసులో పొందవచ్చును.

భర్తీ చేసిన టెండర్లను, పని పేరును కవరుపైన వ్రాసి, ధరావతును ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, పేర్ల పైన (4)వ కాలములో సూచించిన వారి పేర్ల ఏదేని షెడ్యూలు బ్యాంకుపై డ్రా చేసిన డిమాండుడ్రాఫ్టును జతపర్చి, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, (సివిల్), ఫుడ్ కార్పొరేషన్ వారికి పైతెలిపిన అడ్రసుకు 8—11—78 సా. 3.00 గంటల లోగా దాఖలు చేయవలెను. సదరు టెండర్లు అదేరోజు సా : 3—30 గంటలకు తెరువబడును. ధరావతు చెల్లించని టెండర్లు మరియు షరతులలో కూడిన టెండర్లు నిరాకరింపబడును. ధరావతు, రొఖ్ఖము, చెక్కుల రూపంలో అంగీకరించబడదు.

ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, (సివిల్)—I.

ఆంధ్ర సచిత్ర వారపత్రిక చదవండి!

ఉపాధ్యాయులు కావలెను

ప్రతిభనిలయ్, మహాబలం, విజయవాడ—4 8, 9 మరియు పై తరగతులకు గణితము బోధించుటకు వీలుగా. ఉపాధ్యాయులు కావలెను. పిలంబరి గ్రేడు [టీచర్ ట్రైనింగ్] ఉపాధ్యాయులు కావలెను. అర్హులు 25వ తేదీలోగా దరఖాస్తు పంపగలరు.

త్రుటి నింగ్

అంబాసిడర్ కారు మరియు జీప్ డ్రైవింగ్ మరియు మెకానిజం నేర్పి వెంటనే రైపెన్సు ఇవ్వబడును. వివరములకు 1 రు. పంపుము.

A.P.T.T. College (Recognised)
Arendelpet, 6th line, Guntur-2

భారత ప్రభుత్వము

సి.పి.డబ్ల్యు.డి.హైద్రాబాదు

ఈ దిగువ సామగ్రి నిల్వలు చేయుటకు ప్రభుత్వ శాఖలు మరియు డి.జి.ఎస్.&డి. జాబితాలోగల సప్లయిదారులు మరియు సాల్ డిస్ట్రిబ్యూటర్లు మరియు సప్లయిదారులనుండి సీలు వేసిన కొటేషన్లు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (ఇ) సెంట్రల్ ఎలక్ట్రికల్ డివిజన్, సి.సి.డబ్ల్యు.డి. చాపెల్‌రోడ్, హైదరాబాదు—1 వారిచే తేదీ 28—10—78 నాడు మ. 3 గం. వరకు కోరబడుచున్నవి.

బి.ఎస్.బి. గుర్తుతో గల (బి.ఎస్. 694/1964 పార్ట్—II మార్చబడినది మరియు 1753/61 చే భర్తీచేయబడినది.) పి. వి. సి. ఇన్‌సులేటెడ్ పి.వి.సి. స్టీల్ కేబుల్, సింగిల్ కోర్ అల్యూమినియం కండక్టర్ 440 'ఏ' గ్రేడ్ 1. 1.5 చ.మి.మీ ... 70,000 మీటర్లు.

(2) 4 చ.మిమీ. (స్ట్రాండెడ్ కండక్టర్).. 20,000 మీటర్లు

కొటేషన్లు అదే దినమున మ. 3.30 గం.లకు తెరువబడును. స్పెసిఫికేషన్లు మరియు కొటేషన్‌కు సంబంధించి సప్లయి చేయవలసిన ఐటమ్‌ల వివరాలు ఈ కార్యాలయమునుండి ఉచితంగా పొందవచ్చును.

davp 635(1394)/78

దక్షిణ మధ్యరైల్వే పబ్లిక్ డివిజనల్ సూపరింటెండెంటు శ్రీ ఎ. జె. గురుశంకర్‌కు టీం చాంపియన్ షిప్‌ను రైల్వే జనరల్ మేనేజరు సతీమణి శ్రీమతి సారాథామస్ బహూకరించినప్పటి చిత్రం.

తంతి-తపాలా శాఖకు 154 కోట్లు నికరలాభం

న్యూఢిల్లీ, అక్టోబరు 22: 1978—79 లో తంతితపాలా శాఖకు రు. 154.65 కొట్లు నికరలాభము వస్తుందని అనుకుంటున్నామని కేంద్ర కమ్యూనికేషన్స్ మంత్రి శ్రీ బ్రిజలాల్‌వర్మ చెప్పారు.

తంతి—తపాలా శాఖ సలహా మండలిలో ప్రసంగిస్తూ, పోస్టల్ అకవుంటింకి లోబడి రు. 32.04 కొట్లు నుండి రు. 1.90 కొట్లకు తగ్గిందని, యిది సంతోషదాయకమైన విషయమని ఆయన అన్నారు.

ఎం. పి. ముఖ్యమంత్రిపై అవినీతి ఆరోపణల విచారణ వ్యాస్‌నియామకం

భోపాల్, అక్టోబరు 22: మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిపై వచ్చిన అవినీతి ఆరోపణల విచారణకు ఇండోరు జోన్ న్యాయమూర్తి శ్రీ ఎస్.ఎన్. వ్యాస్‌ను నియమించారు. ముఖ్యమంత్రి 1972 జనవరి 1977 ఏప్రిల్ మధ్యకాలంలో కొన్నిరకాల అవినీతికి పాల్పడారన్న ఆరోపణలు గురించి ఈయన విచారిస్తారు. ముఖ్యమంత్రి శ్రీ వి. జె. నరసింహా ఈ సంగతి తెలియచేశారు.

ఇంతకుముందే శ్రీ జి. పి. సింగ్ ఈ అంశంపై విచారణ జరుపుతున్నారు. అయితే ఆయన్ను హైకోర్టు ప్రధానన్యాయమూర్తిగా నియమించడంతో ఇప్పుడు వారి సరసన శ్రీ వ్యాస్ నియమించారు.

ఆందోళనను కల్గించే కొన్ని నిత్యావసర వస్తువుల ధరలు

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

విజయవాడ, అక్టోబరు 22 : నిత్యావసర వస్తువులలో కొన్ని రకాల వస్తువులనులు, నూనెల ధరలు నిలకడగా ఉన్నప్పటికీ, కందిపప్పు, చింతపండు, మిర్చి మున్నగువాటి ధరలు బాగా పెరిగి, వినియోదారులకు ఆందోళనను కలిగిస్తున్నాయి.

ఈ దశాబ్దంలో ఎన్నడూ లేనంతగా చింతపండు, కందిపప్పు ధరలు పెరిగాయి.

ఇటీవల వచ్చిన భారీ వర్షాల వలన పంటలు దెబ్బతినడం, ముఖ్యంగా వెనకరపంట వాల్లన పంతు కూడా పండక పోవడం దాని ధర పెరుగుదలకు కారణంగా చెబుతున్నారు.

కందులు,చింతపండు ముప్పుగుపని (వస్తు తం ఉన్న గిరాకీకి తగినట్లుగా యితర ప్రాంతాలనుంచి తగినంతగా రావడం లేదని, ఉన్న వరుకే అటూ ఇటూ మారుతున్నదని, ధరలు పెరుగుటకు అది కూడా కారణమని వర్తకులు అంటున్నారు.

హిందూపురం,బార్సి, జగదీశ్‌పూర్ నుంచి ఎక్కువగా ఇక్కడకు చింతకండు వస్తూ ఉంటుందని, (వస్తుతం సీజను అయిపోయి (కొత్తగా సరుకు రావడం లేదని వారు చెబుతున్నారు.

ఈ ఏడాది ఏప్రిల్ మాసంలో కిలో కందిపప్పు ధర రు. 4—50లు ఉండగా, ఇప్పుడు దాని ధర రు. 5.60లకు పెరిగింది. అదే విధంగా చింతపండు ధర ఏప్రిల్‌లో కిలో రు. 6 లు ఉండగా, ఇప్పుడు దాని ధర రు. 9.00 లకు పెరిగింది. ఈ మిర్చి ధర రు. 7 లు నుంచి రు. 10 లకు పెరిగింది.

కొన్ని ఏపాకార సంస్థల్లో ధరలు కొంత తక్కువగా ఉన్నప్పటికీ, (పైచేటు వ్యాపారుల వద్ద నుంచి సరుకు లభిస్తూండటంతో ఎక్కువగా వారిపై వేళకుగోలు దారులు ఆధారపడవలసి వస్తోంది.

డిసెంబరు 15 తర్వాత కొస్తా ఉత్తర (ప్రాంతం నుంచి జనవరి 15 వాటికి మధ్య కొస్తా నుంచి (కొత్త కందులు రావచ్చునని, అలాగే సంక్రాంతికి (కొత్త చింతపండు రావచ్చునని, అప్పుడు ధరలు కొంత తగ్గుముఖం పట్టవచ్చునని వర్తకులు అంటున్నారు.

అగ్ని ప్రమాదంలో ఇద్దరి మృతి

హైదరాబాదు, అక్టోబరు 22: ఆదిలాబాదుజిల్లా నిర్మల్ తాలూకాలోని కొత్తూరు గ్రామంలో ఏ. నరసారెడ్డి ఇంట్లో అగ్నిప్రమాదం సంభవించి శ్రీమతి రాజమ్మ, లింగారెడ్డి మరణించారు. ఇంట్లో ఉన్న ఆహార ధాన్యాలు, తదితర వస్తువులన్నీ కాలిపోయాయి. ఇంట్లో నిల్వచేయబడిన పీడీ అకులు లాంతరుపడి కాలిపోవడంలో ఈ ప్రమాదం సంభవించింది.

మున్సిపల్ ఎన్నికలలో నేషనల్ కాన్ఫరెన్సు ఆధిక్యత

శ్రీనగర్, అక్టోబరు 22: శ్రీనగర్, అనంత్‌నాగ్ పట్టణాలలో జరిగిన మునిసిపల్ ఎన్నికలలో రూలింగ్ నేషనల్ కాన్ఫరెన్స్ అత్యధిక స్థానాలను గెలుచుకొంది.

అనంత్‌నాగ్ పట్టణ ప్రాంత కమిటీలోని 15 స్థానాలలో ఈ పార్టీ 10 స్థానాలను, జనతా రెండుస్థానాలు, ఇండిపెండెంట్ అభ్యర్థి ఒక స్థానాన్ని గెలుచుకున్నారు. శ్రీనగర్‌లో ఇప్పటికే నాలుగు స్థానాలను సంపాదించుకోవటం వలన రూలింగ్ నేషనల్ కాన్ఫరెన్సు మొత్తం 24 స్థానాలు సాధించింది.

కాంగ్రెసు (ఐ) కు ఒక్క స్థానం కూడా లభించ లేదు.

చిన్న వ్యాపారులకుబ్యాంకుల బుణాలు : పొగాకు బోర్డు అధ్యక్షుని విజ్ఞప్తి

గుంటూరు, అక్టోబరు 22: పొరపాగాకు రైతులు గుత్త పట్టుబడి దారుల దయాదాక్షిణ్యాలకు లొంగి వుండకుండా వారిని కాపాడాలి అంటే, గుత్త వ్యాపారస్థులకు పోటీగా చిన్న వాణిజ్యస్థులకు ఆర్థిక బలం సమకూర్చాలని అదుపుచేత బాంకులలో చిన్న వ్యాపారస్థులకు అధికంగా బుణాలు ఇవ్వాలని పొగాకు బోర్డు అధ్యక్షుడు శ్రీ ఎం. శ్యామసుందర్ నిల్మిక్కడ విజ్ఞప్తి చేశారు.

చిన్న వ్యాపారస్థులకు బుణాలు లుస్తేనే పొగాకు ధరలు సరిగా ఉండి తుదకు రైతులు బాగు పడతారని, లేకపోతే గుత్త వ్యాపారస్థుల చెప్పు చేతలకు లోనయి నష్టపోతారని ఆయన హెచ్చరించారు. ఇచ్చిన బుణాలు తిరిగి రాబట్టుకోడానికి చాలవన్న భద్రతా చర్యలు అమలు పర్చాలని ఆయన తెలిపారు.

బాంకు ఆఫీసర్స్ క్లబ్ పొగాకు పరిశ్రమకు పట్టుబడిపై ఏర్పాటు చేసిన పత్రికకు ఆయన ప్రారంభోత్సవం జరుపుతూ 1977లో బాంకులు పొగాకు పరిశ్రమకు 63 కోట్ల రూపాయలు బుణం లివ్వగా అందులో కోటిన్నర రూపాయలు మాత్రమే చిన్న వ్యాపారస్థులకు లభించడం శోచనీయమని ఆయన వ్యాఖ్యానించారు.

క్లబ్ అధ్యక్షుడు శ్రీ పి. కృష్ణారావు స్వాగతం చెప్పారు.

విమానం కూలి ఇద్దరి మరణం

రాజకోట్, అక్టోబరు 22: నైమానిక బలం శిక్షణ విమానం కూలి పోగా దాని పైలట్, ఒక వ్యవసాయ కూలీ మరణించారు. ఒక స్త్రీ స్వల్పంగా గాయపడింది. ఈ వార్త ఇక్కడ తెలియవచ్చింది. గాయపడిన స్త్రీని ఉప్‌లేటా పట్టణంలోని ఆస్పత్రిలో చేర్చారు.

వరద నిరోధంపై రాష్ట్ర ప్రభుత్వంతో కేంద్ర బృందం చర్చలు

హైదరాబాదు, అక్టోబరు 22: వరద నిరోధక కేంద్ర బృందం రాష్ట్ర ప్రభుత్వంతో 27వ ఇక్కడ చర్చలు జరుపుతుంది.

ముందుగా వరద దెబ్బకు గురైన జిల్లాల్లో పర్యటించి వచ్చి ఈ చర్చల్లో పాల్గొంటుంది.

వచ్చే 5 ఏళ్లలో దేశంలో మరో 25 వేల పోస్టు ఆఫీసులు

మద్రాసు, అక్టోబరు 22 : వచ్చే ఐదు సంవత్సరాలలో గ్రామీణ ప్రాంతాలలో 25 వేల తపాలా కార్యాలయాలు, రెండున్నర లక్షల తపాలా పెట్టెలు ఏర్పాటుచేయాలని బృహత్తరమైన లక్ష్యాన్ని నిర్ణయించుకున్నారు. ఈ లక్ష్యం నెరవేరినప్పుడు ప్రతి గ్రామంలోనూ ఒక తపాలాపెట్టె ఉంటుంది.

ఈ పథకాన్ని విజయవంతం చేయడానికి పనిలో 50 వేల మంది ఎక్స్‌ట్రా డిపార్టుమెంటల్ ఏజెంట్లను నియమించాలని నిర్ణయించడమైనది. అదనపు ఉద్యోగులు లభిస్తాయికి కూడా శ్రీ ఎం. ఎల్. గ్యాండ్ [తపాలా అభివృద్ధి, ఏజెన్సీ కార్యకలాపాల పర్యవేక్షకుడు] మొన్న ఇక్కడ చెప్పారు.

మూడు లోకాలపాటు కొనసాగనున్న ప్రాంతీయ పోస్టుమాస్టర్ జనరల్స్ సమావేశం ప్రారంభమయింది. తమిళనాడు, కర్ణాటక, కేరళ, ఆంధ్రప్రదేశ్‌ల పోస్టుమాస్టర్ జనరల్స్ పాల్గొంటున్నారు.

పై లక్ష్యాన్ని సాధించడానికి తీసుకోవలసిన చర్యలను వీరు పరిశీలిస్తారు.

సంవత్సరానికి తపాలా కార్యాలయాల సంఖ్యను మరో 50 వేలు చేరుకు పెంచేందుకు ఒక పథకం అమలు జరగవలసి శ్రీ గ్యాండ్ చెప్పారు.

కొన్ని సంవత్సరాల క్రితం ప్రయోగాత్మకంగా తీసుకున్నట్లుగా తక్కువ విజయవంతం అవుతున్నదని, ప్రస్తుతం 66 వేల సంతర తపాలా కార్యాలయాలు పనిచేస్తున్నాయనీ ఆయన వివరించారు.

గ్రామీణ ప్రాంతాలలో పోస్టల్ సేవింగ్స్ బ్యాంక్ ఖాతాదారులకు గుర్తింపు కార్డులు లుచ్చే పద్ధతిని త్వరలో ప్రవేశపెట్టనున్నట్లు శ్రీ గ్యాండ్ చెప్పారు. కార్డుల ముద్రణ అప్పుడే పూర్తి అయిందనీ కావలసినవారికి వీటిని ఉచితంగా లుపంపిణీ జరుగుతుందనీ, వారు తమ ఫోటోగ్రాఫులను మాత్రం పిన్లం చేసుకోవలసి ఉంటుందనీ, ఆయన అన్నారు.

గుర్తింపు కార్డులు ఉంటే తపాలా కార్యాలయాల నుంచి డబ్బు తీసుకోవడం ఖాతాదారులకు తేలిక అవుతుంది. తమ సంతకాల విషయంలో వారు తపాలా కార్యాలయానికి సంతృప్తి కలిగించవలసిన అవసరం ఉండదు.

వ్యవసాయ పరిశోధనకు రూ. 325 కోట్లు : బర్నాలా వెల్లడి

గౌహతి, అక్టోబరు 22 : వ్యవసాయ పరిశోధకు కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రాముఖ్యం యిస్తుందని, దీనికనుగుణంగానే ఆరవ ప్రణాళికలో కేటాయింపును 325 కోట్ల రూపాయలకు పెంచివదను, అయిదవ ప్రణాళికలో కేటాయింపు 152కోట్ల రూపాయలు మాత్రమేనని కేంద్ర వ్యవసాయ నీటిపారుదలశాఖ మంత్రి శ్రీ హరిజిత్‌సింగ్ బర్నాలా మొన్న ఇక్కడ తెలియ జేశారు.

అస్సాం వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆవరణలోని ఖానాపారా లో భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి ప్రాంతీయ సంఘం రెండవ సమావేశాన్ని శ్రీ బర్నాలా ప్రారంభిస్తూ ఆధునిక శాస్త్రీయ పద్ధతులను గ్రామీణ ప్రాంతాలకు విస్తరింప చేయవలసిన అవసరాన్ని నొక్కి చెప్పారు.

ఈశాన్య ప్రాంతం ప్రత్యేక సమస్య గురించి శ్రీ బర్నాలా ప్రస్తావిస్తూ అనేక విధాలుగా వెనుకబడినఈ ప్రాంతం అభివృద్ధికి తక్షణం ఏదో ఒకటి చేయవలసి ఉన్నదన్నారు.

వరదలకు కారణాలను శాస్త్రవేత్తలు శ్రద్ధగా పరిశీలించాలని, వరదల నివారణకు చర్యలను సూచించాలని ఆయన కోరారు. వరదలు సంభవించే ప్రాంతంలో, వరదలురాని సమయాలలో పంటలు పండించడానికి శాస్త్రవేత్తలు తగు పద్ధతులను రూపొందించాలని, వరదల నుంచి, పంటలను రక్షించడానికి పద్ధతులు కనుగొనాలని ఆయన చెప్పారు.

ఆరు లోక్‌సభ స్థానాలకు జనవరి లోగా ఎన్నికలు

తిరుపతి, అక్టోబరు 22 : దేశంలో ఆరు లోక్‌సభా నియోజకవర్గాలలో ఎన్నికలు వచ్చే జనవరిలోగా జరగగలవని భారత ప్రధాన ఎన్నికల అధికారి శ్రీ షకర్ ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు. అయితే చిక్కమగళూరు ఉపఎన్నిక మాదిరిగా అని అంత ఆసక్తిని కల్గించవని ఆయన చలోక్తిగా అన్నారు.

రాష్ట్రఎన్నికల అధికారి శ్రీ టి.కృష్ణారావు వెంటరాగా శ్రీ షకర్ తిరుమలవెళ్ళి శ్రీ వెంకటేశ్వరస్వామికి సవినయంతంగా పూజలు చేసివచ్చారు.

పారిశ్రామిక సంబంధాల బిల్లుపట్ల బాధ్యతను పార్లమెంట్ విడనాడజాలదు: రవీంద్రవర్మ, ఉద్ఘాటన

న్యూఢిల్లీ, అక్టోబరు 22: దేశంలో అత్యధికమైన అధికారం గల పార్లమెంటు పారిశ్రామిక సంబంధాల బిల్లు విషయంలో సమాజం పట్ల తనకు గల బాధ్యతను విస్మరించజాలదని కేంద్ర కార్మిక మంత్రి శ్రీ రవీంద్రవర్మ అన్నారు.

పారిశ్రామిక సంబంధాల బిల్లు కేవలం సిబ్బందికి సంబంధించినది మాత్రమే గాక సమాజం యావత్తుకు, ఆర్థిక వ్యవస్థకు, అభివృద్ధికి, జీవన ప్రమాణాలకు సామాజిక న్యాయానికి సంబంధం కలదని ఆయన అన్నారు. ఇటువంటి బిల్లు విషయంలో యజమానులకు గానీ, సిబ్బందికి గానీ వీటో అధికారం వుండబోదని ఆయన అన్నారు.

ప్రస్తుతం పార్లమెంటు ముందున్న పారిశ్రామిక సంబంధాల బిల్లు పైన మరో రెండు బిల్లుల పైన ఒక గోష్ఠిని ప్రారంభిస్తూ, ఈ బిల్లును ఉపసంహరించుకునే ఉద్దేశ్యం (ప్రభుత్వానికి లేదని, ఇది ఖరారు అయ్యే లోపల దేశవ్యాప్తంగా దీనిపై చర్చ జరగాలని ప్రభుత్వం ఆకాంక్షిస్తుందని ఆయన చెప్పారు.

బిల్లుపై విమర్శలు రావడం పార్లమెంటుకమే అయినప్పటికీ విమర్శకు సరైన అవగాహన, హేతువాదం ప్రాతిపదికగా వుండాలని మంత్రి అన్నారు.

స్వార్థశక్తులు లేనిపోని వివాదాన్ని సృష్టిస్తున్నాయని, అలాగాక విమర్శల వల్ల ఆలోచనలకు దారి తీసే చర్చ ప్రారంభం కావాలని శ్రీ వర్మ అన్నారు.

ఈ బిల్లును పార్లమెంటు సమష్టి సంఘానికి నివేదించడం జరిగిందని, తరువాత ఉభయసభల పరిశీలనకు తీసుకురావడం జరుగుతుందని శ్రీ వర్మ చెప్పారు.

బిల్లులోని అంశాలలో ఏవీ మార్పురానంతవిత్రతమైనదేమీ కాదని, తగు విధంగా ఇందులో మార్పుచేర్పులు చేసుకోవచ్చునని ఆయన అన్నారు.

నీరు, విద్యుచ్ఛక్తి పరిశ్రమలతో సహా 12 పరిశ్రమలను అవసర పరిశ్రమలుగా ప్రకటించేందుకు వుద్దేశించిన అంశాన్ని గురించి ప్రస్తావిస్తూ, దీనిని తొలగించవచ్చునని, అయితే ఆ పని చేసేలోపల కొంత ఆలోచించడం అవసరమని మంత్రి అన్నారు.

ఆదోనిలో ప్రశాంతత: డి. ఐ. జి. వివరణ

(స్వకీయ విలేఖరి)

కర్నూలు, అక్టోబరు 21: ఆదోనిలో నెమ్మది నెమ్మదిగా ప్రశాంత పరిస్థితి నెలకొంటోంది. రోజు ఉదయం 9 నుంచి 10 గంటల వరకు కర్ఫ్యూ తొలగిస్తున్నారు. అయితే అవాంఛనీయ సంఘటన లేవీ జరగడం లేదు. ప్రజలు మామూలుగా తమ పనులు చూచుకుంటున్నారు. దుకాణాలు, హోటళ్ళు పని చేస్తున్నాయి అని విలేకరులతో మాట్లాడుతూ డిప్యూటీ పోలీసు ఇన్స్పెక్టరు జనరల్ శ్రీ ఎస్. రాధాకృష్ణమూర్తి విస్తృత ఇక్కడ తెలియజేశారు.

ఇప్పుడున్న మూడు పోలీసు సేవస్థలకు తోడు అదనంగా మరో మూడు కొత్త సేవస్థలను, ఆరు అవుట్ పోస్టులను వెంటనే శాంతిభద్రతలు కాపాడేందుకు ఏర్పాటు చేశామని కూడా ఆయన చెప్పారు. ఇదికాక తుందు జాగ్రత్త చర్యగా సాయుధ పోలీసు బలాన్ని కూడా అక్కడ ఉంచామని వివరించారు. సంఘ వ్యతిరేక శక్తులపై పోలీసు తగు చర్యలు తీసుకుంటోందన్నారు.

పరిస్థితులను జాగ్రత్తగా గమనిస్తున్నారు. గస్తీలను కాపలా కాస్తున్నారు. పోలీసులు అక్కడ జరిగిన కొట్లాటలో మ.గ్గురు మాత్రమే మరణించారు. 100 మందిని అరెస్టు చేసి (ద్రోణావలం, నంద్యాల, కర్నూలు జైళ్ళకు పంపించామని. జిల్లాకలెక్టరు శ్రీ ఎస్. ఎస్. హరిహరన్, పోలీసు సూపరింటెండెంటు శ్రీ వి. ఎస్. రవి తదితరులు 10 నుంచి అక్కడే మకాం చేశారు. డిప్యూటీ ఐజీగా నందన్నగా శాంతిభద్రతలకు భంగం రాకుండా చూచేందుకు అనుక్షణం పోలీసు బలాన్ని అక్కడ ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు.

ఈ ప్రణాళికా కాలంలోనే ఎలెక్ట్రానిక్ ఎక్స్ఛేంజీలు

న్యూఢిల్లీ, అక్టోబరు 22: ప్రస్తుత ప్రణాళికా కాలంలో ఎలెక్ట్రానిక్ ఎక్స్ఛేంజీలను ప్రవేశ పెట్టడం, గ్రామీణ ప్రాంతాలలో పోస్టల్ సేవింగ్స్ బాంకు డిపాజిట్లకు గుర్తింపు కార్డులను ఉచితంగా సరఫరా చేయడం జరుగుతుంది.

కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ బ్రిజ్ లాల్‌వర్మ ఈ విషయాన్ని చెప్పడించారు. న్యూఢిల్లీ కమ్యూనికేషన్ ఫెస్టివల్ ఏలాయిలో ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన చెప్పారు.

అమ్మకము

జీపర్ జీపు C. J. 3 మోడల్, పి. 4 ఇంజిన్ ఆమర్చబడి, టి. పి. ఎస్. స్టీల్ బాడీ కలిగినది. అమ్మబడును. సంప్రదించండి : పోస్ట్ 423558, నెం. 72, జి. ఎస్. చెట్టి రోడ్ మద్రాసు — 17.

అమ్మకము

ఈ 1971 మోడల్ మాస్సే ఫెర్గూసన్ 135 ట్రాక్టరుమంచి వర్కింగ్‌కండిషన్‌లో గలది అమ్మబడును. సంప్రదించండి : పి. బాక్స్ నెం. 8, తిరువళ్ళేరి జంక్షన్, పిన్—627 001, తమిళనాడు.

భారత ప్రభుత్వము

సి.పి.డబ్ల్యు.డి. హైద్రాబాద్

(1) బేగంపేట, హైదరాబాద్ వద్ద ఇంటర్ స్టేట్ పోలీస్ వైర్‌లెస్ స్టేషన్ యొక్క స్టాఫ్ క్వార్టర్లు నిర్మించుట. సబ్ వర్కు : 8 నంబర్లు టైపు II క్వార్టర్లు నిర్మాణం. అంచనా ఖరీదు రు. 1,37553.

(2) బేగంపేటవద్ద ఇంటర్ స్టేట్ పోలీసు వైర్‌లెస్ట్రాన్‌స్మిటింగ్ స్టేషన్ యొక్క స్టాఫ్ క్వార్టర్లు నిర్మాణం. సబ్ వర్క్: 1 నంబరు టైపు I క్వార్టర్లు, 4 నంబర్లు టైపు III క్వార్టర్లు నిర్మాణం. అంచనా ఖరీదు రు. 1,10,788. పై పనులు చేయుటకై సీలు వేసిన టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, హైదరాబాద్ సెంట్రల్ డివిజన్ II. సి. పి. డబ్ల్యు.డి. 'డి' బ్లాకు, 1వ అంతస్తు ఏ.జి. ఆఫీసు, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్—500476 వారిచే తేదీ 2—11—78నాడు మ. 3 గం.ల వరకు కోరబడుచున్నవి. షరతులు మరియు టెండరు ఫారములకు ఒక్కొక్కదానికి రు. 30 మరియు అమ్మకం పన్ను చెల్లించి (తిరిగి యివ్వబడదు) ది 1.11.78 వరకు పొందవచ్చును.

davp 635(1429)/78

భారత ప్రభుత్వము

తంతి-తపాలా శాఖ

కడపజిల్లా, పుల్లంపేట —516107 వద్ద లోపలి వైపు, వెలపలి వైపు వర్షపునీరు లోపాటు పి ఒ&ఎస్‌పి ఎం యొక్క క్వార్ట

బస్సురూట్ల జాతీయీకరణ మరో రెండేళ్లు ఆలస్యం

విశాఖపట్నం, అక్టోబరు: 22

రాష్ట్రంలో అన్ని బస్సురూట్లు జాతీయీకరణ వర్తమాన ఆర్థిక సంవత్సరం ఆఖరుకు పూర్తి చేయాలన్నది లక్ష్యమని, అంటే ఈ లక్ష్య సాధనకు మరో రెండు సంవత్సరాలు పడుతుందని ఆర్. టి. సి. అధ్యక్షులు శ్రీ పి. నరసింగరావు చెప్పారు.

విశాఖపట్నంలో బస్సు రూట్లు నవంబరు 1 నుండి జాతీయం చేసేందుకు 150 బస్సులతో ఆర్. టి. సి. సిద్ధంగా వుందని, అంటే బస్సు ఆపరేటర్లు వేసిన రిట్ పై హైకోర్టు "స్టే" యిచ్చిందని, ఈ కారణంగా ఆర్. టి. సి. ప్లానులన్నీ తలక్రిందులయ్యాయని ఆయన చెప్పారు.

కడప, నెల్లూరు, ప్రకాశం జిల్లాలలోను, తెలంగాణాలోని కొన్ని ప్రాంతాలలోను బస్సురూట్ల జాతీయీకరణకు పుర్తి ఇంచిన 430 పథకాలు సిద్ధంగా వున్నాయని, ప్రభుత్వం ఆమోదించిన వెంటనే వాటిని అమలు జరుపుతామని శ్రీ నరసింగరావు చెప్పారు. ఈ ఏడాది గ్రామాలకు 'లింకు' బస్సు సర్వీసుల పథకాన్ని అమలు జరుపడం, యింతవరకు జాతీయం చేసిన బస్సు రూట్లను స్థిరపరచుకోవడమే లక్ష్యమన్నారు.

గ్రామాలకు "లింకు" సర్వీసు పథకం మొదటి దశలో ఏప్రిల్, మే మాసాలలో 1114 గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించబడిందని, యింతవరకు ఈ "లింకు" సర్వీసు కల్పించబడిన 3200 గ్రామాలకు, తక్కిన గ్రామాలకు 1979 మార్చి ఆఖరుకు బస్సు సౌకర్యం కల్పించబడుతుందని ఆయన చెప్పారు.

వున్న బస్సులన్నిటిని నడిపేందుకు ఈనెల ప్రత్యేకంగా కృషి చేశామని, ప్రస్తుతం 11—13 శాతం బస్సులకు "స్పేర్"గా వుంచామని శ్రీ నరసింగరావు చెప్పారు. ఆర్. టి. సి. కి. ప్రస్తుతము మొత్తం 5600 బస్సులు వున్నాయని, 1500 కొత్త బస్సులు ఈ సంవత్సరం ప్రవేశపెట్టబడతాయని వీటిలో 200 ఈ వరకే ప్రవేశ పెట్టబడినవని అన్నారు.

అప్రెంటీస్ వారు వెంకు 100 మొదలు 200 దాకా బస్సులను యిస్తున్నారని, గత మాసం 60 బస్సులు మాత్రమే యిచ్చారని ఆయన చెప్పారు. ప్రమాదాలలో శాశ్వత దెబ్బతిని పోతే తప్ప యిప్పుడున్న బస్సుల స్థానే కొత్త బస్సులను నడపవలసిన అవసరం ఏమాత్రం లేదన్నారు.

కరీం నగర్‌లో ఆర్. టి. సి. వర్క్‌షాప్ వచ్చే జనవరిలో ప్రారంభింపబడుతుందన్నారు.

హైదరాబాదు నగరపాలకసంఘం అమలుచేస్తున్న కార్మికుల గృహవసతి పథకంక్రింద నిర్మిస్తున్న ఇళ్లను పరిశీలిస్తున్న తమిళనాడు కార్మికమంత్రి శ్రీ ఎస్. రఘునందన్. వారివెంట తమిళనాడు గృహనిర్మాణశాఖ కార్యదర్శి శ్రీ పి. కందస్వామి, హౌసింగ్ బోర్డు చీఫ్ ఇంజనీరు శ్రీ వి. ఎస్. రామకృష్ణన్ కూడా ఉన్నారు.

శ్రీమతి గాంధి ప్రకటన ప్రజల్లను అవమానించటమే

న్యూఢిల్లీ, అక్టోబరు 22

గత లోక్‌సభ ఎన్నికల్లో తాము వోడిపోవటానికి, పదవ్యుతి పొందటానికి భారత్‌లో అస్థిరత్వాన్ని సృష్టించ ప్రయత్నిస్తున్న విదేశీ శక్తులే కారణమని శ్రీమతి గాంధి అనటం ఆమె ఫాసిస్టు పద్ధతి ఆలోచనలకు తార్కాణమనీ, అది భారత ప్రజలను అవమానపరచటమేనని జనతా అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర్ అన్నారు

పదకొండేళ్ళుగా ప్రధానిగా వుండి కూడా ఆమె దేశ రాజకీయాల్లో విదేశీ శక్తులు పలుకుబడిని అరికట్టలేక పోయారంటే ఆమె ప్రజా ప్రతినిధిగా వుండ తగదని శ్రీ చంద్రశేఖర్ అన్నారు

శ్రీ చరన్‌సింగ్‌ను చిక్‌మగలూర్ జనతా ఎన్నికల ప్రచారంలో పాల్గొనవలసిందిగా అర్థించామనీ, ఆయన కూడ అందుకు సమ్మతించగానే వున్నా ఆనారోగ్య కారణాల వల్ల ప్రచారంలో పాల్గొనకపోవచ్చునీ శ్రీ చంద్రశేఖర్ అన్నారు

చిక్కమగలూరులో జనతా అభ్యర్థి విజయావకాశాలు, రోజు రోజుకీ పెరుగుతున్నాయనీ, శ్రీమతి గాంధి గెలవడం సులువు కాదనీ న్యాయశాఖ మంత్రి శ్రీ శాంతిభూషణ్ ఇండోర్‌లో చెప్పారు

ప్రజాస్వామ్యం అంటే కొద్ది మందికి లైసెన్సా: ఇందిరప్రశ్న

బెంగుళూరు, అక్టోబరు 22:

ప్రజాస్వామ్యం అంటే అర్థం కొద్ది మందికి లైసెన్సా లేక ఎక్కువ మందికి స్వాతంత్ర్యమా అని శ్రీమతి ఇందిరా గాంధి ప్రశ్నించారు. దేశంలోని అత్యధిక సంఖ్యాకులు, ముఖ్యంగా దళిత అల్ప సంఖ్యాక వర్గాలవారు ఆర్థిక సామాజిక న్యాయాలకు, సమానావకాశాలకు నోచుకోనప్పుడు, ప్రజాస్వామ్యానికి అర్థం వుంటుందా అని ఆమె ప్రశ్నించారు.

అక్టోబరు 23 న కర్ణాటక కాంగ్రెస్ వాదులు ఏర్పాటు చేసిన సమైక్యతా సమావేశానికి ఒక సందేశం పంపుతూ శ్రీమతి గాంధి, గాంధి, నెహ్రూ, అజాద్ ప్రభృతుల నాయకత్వాన కాంగ్రెస్ ఏ లక్ష్యాలనుద్ఘాటించిందో విశ్వసించిందో, ఆ లక్ష్యాలనే జనతా పార్టీ నాశనం చేయటానికి తలపెట్టిందనిఅన్నారు.

సమావేశానికి శ్రీమతి గాంధి తామై సందేశం పంపారని సమావేశ కర్తలలో ఒకరైన శ్రీ లక్కన్న వెల్లడించారు.

కాంగ్రెస్ సిద్ధాంతాలను, లక్ష్యాలను నాశనం చేయటానికి జనతా పార్టీ తీసుకుంటున్న చర్యలు కాంగ్రెస్ వాదులందరికీ కాక ఆ సిద్ధాంతాలలో నమ్మకంగల ఏ పార్టీ వారికైనా ఒక పెద్ద సవాలని శ్రీమతి గాంధి అభిప్రాయపడ్డారు. పరిస్థితి అత్యంత ప్రమాదకరంగా వుందనీ, దాని నెదుర్కోవటానికి అందరూ సమైక్యం కావాలనీ ఆమె పిలుపు యిచ్చారు.

ముందు నన్ను ఎన్నిక కానివ్వండి

ముదిగెరె, అక్టోబరు 22:

'ముందు నన్ను ఎన్నిక కానివ్వండి' ఎన్నికైతే ఏమి చేస్తారన్న ప్రశ్నకు శ్రీమతి గాంధి ఇచ్చిన సమాధానం యిది:

గెలుస్తామనే భరోసా వుందా అని ఒక విలేకరి ప్రశ్నించగా 24 గంటల ప్రచారం తరువాత పరిస్థితి బాగా వుందనిపిస్తోంది అని ఆమె అన్నారు. అయితే ఫలితాన్నిగురించి ఆరాటపడటం లేదన్నారు. గెలవటానికి పోరాడటం లేదా అని ప్రశ్నించగా 'అవునని కోండి' అన్నారు.

రాయ్‌బరేల్లీ కన్నా చిక్‌మగలూరు చాలా క్లిష్టకరంగా వుందనీ, ప్రతి దేశంలో జోక్యం కలిగించుకునే శక్తులజోక్యమే రాయ్‌బరేల్లీలో తమ వోటమికి కారణమనీ ఆమె అన్నారు.

శ్రీమతి గాంధి గత 24 గంటలలో అనేక బహిరంగ సభలలో ఉపన్యసించారు. వాన జల్లులు పడుతున్నా ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరైనారు. శ్రీమతి గాంధి రాక సందర్భంగా పలు గ్రామాలు ఆర్చిలతో తోరణాలతో అలంకరించబడ్డాయి.

చిక్‌మగళూర్ ఎన్నికకు 8 మంది పరిశీలకులు

బెంగుళూరు, అక్టోబరు 23:

చిక్‌మగలూరులో ఎంతో ధనం ఖర్చు చేయబడుతున్నదని ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తున్న శ్రీ జి. రంగస్వామి ఫిర్యాదుచేశారు. కాని బుజువు చేయలేకపోయారని శ్రీ చక్రధర్ చెప్పారు.

చిక్‌మగలూర్ ఎన్నికకు పర్యవేక్షకులుగా వ్యవహరించవలసిందని కోరబడిన న్యాయాధికారులందరూ అలా వ్యవహరించటానికి నిరాకరించారనీ, రాష్ట్రానికి చెందిన 8 మంది సీనియర్ అధికారులు ఎన్నికల కమీషన్ పక్షాన పరిశీలకులుగా వ్యవహరించగలరనీ శ్రీ చక్రధర్ వెల్లడించారు.

చిక్‌మగలూర్ నియోజకవర్గంలో పోలీసు సిబ్బందిని అతిగా నియోగించవలదని తాము కర్ణాటక ఐ.జి.కి చెప్పామని ఆయన అన్నారు.

జనతాపార్టీవారు దవర్జన్య చర్యలకు పూనుకోవచ్చని శ్రీమతి గాంధి చేసిన ఆరోపణను గురించి ప్రశ్నించగా ఎన్నిక చాల సాఫీగా జరుగుతున్నట్టు తమకు సమాచారం అందిందని ఆయన అన్నారు.

ఒక ఉప ఎన్నికకు మామూలుగా రు. 4 లక్షలుఖర్చవుతుందనీ, చిక్‌మగలూర్‌లోకూడ అంతే అవుతుందనీ ఆయన అన్నారు.

శ్రీమతి గాంధి నామినేషన్ వేసిన సమయంలో శ్రీ సంపత్‌కుమార్ అక్కడ వుండటాన్ని గురించి జనతా పార్టీ చేసిన ఫిర్యాదును గురించి ప్రశ్నించగా శ్రీ చక్రధర్ ఎన్నికల ఏర్పాట్ల పర్యవేక్షణకై అక్కడికి వెళ్లటానికి శ్రీ సంపత్‌కుమార్ అంతకుముందు రోజుల ముందే అనుమతి తీసుకున్నారన్నారు. తమకు చిక్‌మగలూర్‌వెళ్లే ఆలోచన లేదని ఆయన అన్నారు.

జాగ్వార్ కొనుగోలు: భారత్-బ్రిటన్ ఒడంబడిక

న్యూఢిల్లీ, అక్టోబరు 22:

భారత వైమానిక దళానికి 150 జాగ్వార్ విమానాల కొనుగోలు, ఉత్పత్తికి సంబంధించి భారత్—బ్రిటన్ అధికారులు ఎన్నికల కమీషన్ పక్షాన పరిశీలకులుగా వ్యవహరించగలరని శ్రీ చక్రధర్ వెల్లడించారు.

స్వాతంత్ర్యానంతరం మన వైమానిక ఇంత పెద్దవిత్తున మున్నెన్నడూ సైనిక సామగ్రి కొనుగోలు చేయలేదు. ఈ కొనుగోలుకు 1300 కోట్లకు రూపాయలు ఖర్చవుతుంది.

కణేకల్లులో పాడి పరిశ్రమ

రాయదుర్గం, అక్టోబరు 22:

అనంతపురం జిల్లా రాయదుర్గం తాలూకా కణేకల్లు పంచాయితీ సమితిలో సమగ్ర గ్రామీణాభివృద్ధి పథకం క్రింద కకనేల్లు, ఎర్రగుంట, శ్రీరంగాపురం, శ్రీధర గుడ్డి, ఉడెహాల్ గ్రామములందు కనేకల్లు ఆంధ్రాబ్యాంకు రైతు సేవా సహకార సంఘము మరియు బళ్ళారి ఆంధ్రాబ్యాంకు రైతు సేవా సహకార సంఘము మరియు బళ్ళారి ఆంధ్రాబ్యాంకువారి ఆర్థిక సహాయముతో రూ. 5 లక్షల విలువ చేయు 100 మూగజాతి గెదెలను 25 శాతము సబ్సిడితో పన్నుకారు రైతులకు సబ్సిడీకాకుండా ఇతర రైతులకు సరఫరా చేయుటం ద్వారా, పాడి పరిశ్రమను వెనుకబడ్డవారికు నిర్మాయించడమైనది. కనేకల్లు నందును, లాలూర్ నగర్ నందును సహకార పాల కేంద్రములు ఏర్పాటు చేయుటకు కూడా నిర్ణయించి సమాచారం కొరకు ప్రతి పాడనలు కూడా పంపబడినవి.

ఈ పాడి పరిశ్రమను స్థాపించిన యీ పరిశ్రమ నుండి రోజుకు 500 లీటర్ల పాలు ఉత్పత్తి కాగలదనియు, వినియోగదారులకు సరసమైన ధరలకు యీ పాల కేంద్రముల ద్వారా పాలు సరఫరా చేయబడుననియు, కొందరు నిరుద్యోగులకు ఉద్యోగావకాశములు కూడా యీ పాడి పరిశ్రమ ద్వారా కల్పించబడగలదని కనేకల్లు, ఆంధ్రా బ్యాంకు రైతు సేవా సహకార సంఘము మేనేజింగ్ డైరెక్టరు శ్రీ సి. రాజగోపాల్, కనేకల్లు పంచాయితీ సమితి మండలాభివృద్ధి అధికారి శ్రీ టి. శ్రీనివాస మూర్తి తెలియజేశారు.

ఆంధ్ర కర్ణాటక ఒప్పందం: బచవత్ సంఘంకు నివేదన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 22:

న్యా: బచవత్ సంఘం గోదావరి జలాల పంపకం తగాదా విచారణ నవంబరు 21వ తేదీకి వాయిదా వేసినది. అక్టోబరు 17న ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్, తమవాదాలను వినిపించినవి. కర్ణాటకతో చేసుకున్న ఒప్పందాన్ని ఆంధ్రప్రదేశ్ నివారణ సంఘం ఎదుట దాఖలు చేసినది. కర్ణాటక— మహారాష్ట్ర మధ్య సర్దుబాటు జరుగవలసి ఉన్నది. పోలవరం డాం ఎత్తు 150. 6అడుగులు ఉండటానికి ఒరిస్సా ఆమోదం రావాలి. ఇంకా ఒరిస్సా దారికి రాగలదనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆశిస్తోంది. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌ల మధ్య జరిగిన ఒప్పందాన్ని ఇదివరకే నివారణ సంఘానికి దాఖలు చేశారు. ఆంధ్రప్రదేశ్ పక్షాన అడ్వోకేట్ జనరల్ శ్రీ పులిగోరు రామచంద్రారెడ్డి, అడ్వోకేట్ శ్రీ డి. వి. శాస్త్రి, రీడ్ ఇంజనీరు శ్రీ సత్యనారాయణ సింగ్, ఢిల్లీలో విచారణకు హాజరై తిరిగి వచ్చారు.

కులపతులకు అతీతంగా నిస్వార్థంగా సంఘ సేవ: శ్రీ అక్బర్ అలీఖాన్

అనంతపురం, అక్టోబరు 22: సంఘ సేవకుడు తన జీవితంలో నిస్వార్థంగా సేవ చేస్తాడని, చేసిన సేవలకు ఫలితాలు ఆశించడనీ, అలాంటి కార్యకర్తలకు పదవులు లేవనీ, రాజకీయాలతో కూడా ముడిపడి ఉండవనీ అనంతపురంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ స్వచ్ఛంద సేవా సంస్థల సంఘ సేవకుల సమావేశాలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఒరిస్సా మాజీ గవర్నరు, శ్రీ అక్బర్ అలీఖాన్ మంగిపూ సభలో తెలియజేశారు.

స్వచ్ఛంద సేవా సంస్థలు తమ కార్యక్రమాలలో ప్రభుత్వ విధులకు ఎదురు నూడవసరం లేదనీ, ఒక వేళ ప్రభుత్వం సహాయాన్ని అందజేయడానికి అంగీకరిస్తే అట్టి సహాయాన్ని వినియోగించుకోవడంలో తప్పులేదని అన్నారు. సేవలు చేయడానికి అన్ని విధములైన సేవా సంస్థలు ముందుకు రావాలన్నారు. గాంధిజీ ఎనలేని సేవ చేశారన్నారు.

మాజీ మంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు సేవలను సభలో అభినందించారు.

సభకు అధ్యక్షత వహించిన ప్రో. రంగా మాట్లాడుతూ సమాజంలో సేవ చేస్తున్నవారికి అభినందనలు తప్ప ఉంటాయనీ అంతమాత్రాన ఏ సాంఘిక సేవకుడూ తన స్వచ్ఛంద సేవాసంస్థ నిరుత్సాహపడరాదని అన్నారు.

స్వచ్ఛంద సేవా దళాలు సాంఘికమార్పును తేవాలి. ఈ మంగిపు సభలో కాకినాడ న్యాయవాది శ్రీ మండలి వెంకటకృష్ణారావు వివిధ సంస్థలకు వాయకులకు తమ కృతజ్ఞతను తెలియజేశారు. శ్రీకోదాటి నారాయణరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ స్వచ్ఛంద సేవా సంస్థల సంఘ సేవకుల సమైక్య సంఘానికి అధ్యక్షులుగా శ్రీ అక్బర్ అలీఖాన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలియజేశారు. సభలో ఉపాధ్యక్షులు శ్రీ వాసిరెడ్డి రామి, శ్రీ దత్తాత్రేయులు ఉపన్యసించారు. సర్వోదయ వాయకులు శ్రీ ప్రభాకర్‌జీ, గాంధిజీ పీస్ ఫౌండేషన్ కార్యదర్శి శ్రీ రాధాకృష్ణ మాట్లాడారు. ముగింపు ప్రసంగ కార్యదర్శి [illegible] సభకు [illegible] చేశారు.

ఐ.డి.పి.ఎల్. కార్మికులకు సి.పి.ఐ. మద్దతు

హైదరాబాదు, అక్టోబరు 22:

ఐ.డి.పి.ఎల్. కార్మికుల కోర్కెలకు పూర్తి మద్దతు తెలుపుతూ కమ్యూనిస్టుపార్టీ రాష్ట్రమండలి ఒక తీర్మానం చేసింది.

ప్రభుత్వరంగ సంస్థలలోని సిబ్బందికి మాదిరిగానే తమకు వేతనాలు, సెలవు సౌకర్యాలు మొదలైనవి కల్పించాలని ఐ.డి.పి.ఎల్.సిబ్బంది కోరటం న్యాయసమ్మతమేనని ఆ తీర్మానం పేర్కొంది.

రెడ్ యూనియన్‌లతో సంధి చేసికొని, త్వరలో రాజీ కుదుర్చుకోవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని ఐ.డి.పి.ఎల్. యాజమాన్యాన్ని కమ్యూనిస్టుపార్టీ రాష్ట్రమండలి కోరింది.

పాసింజర్ రైళ్ల పునరుద్ధరణ

హైదరాబాదు, అక్టోబరు 22:

బొగ్గు నిల్వ పరిస్థితి మెరుగు పడినదృష్ట్యా ఏడు పాసింజర్ రైళ్లను పూర్తిగాను, రెండు పాసింజర్ రైళ్ళను పాక్షికంగాను ఈనెల 25, 26 తేదీలనుంచి తిరిగి నడపటానికి దక్షిణ మధ్య రైల్వే ఏర్పాట్లు చేసింది.

దక్షిణ మధ్య రైల్వే విడుదల చేసిన పత్రికా ప్రకటన ప్రకారం పునరుద్ధరించబడిన పాసింజరు రైళ్ళలో సికింద్రాబాదు—వర్లి వైద్యనాథ్ పాసింజర్, బళ్ళారి—రాయదుర్గ్ పాసింజర్, సోలాపూర్—బిజాపూర్ పాసింజర్, విజయవాడ—కదిరి పాసింజర్ 26 వ తేదీ నుంచి పునరుద్ధరించబడతాయి.

మద్రాసు—విజయవాడ పాసింజర్, కరవధి—గుంటూరు పాసింజర్ ఈనెల 25 వ తేదీనుండి మామూలుగా నడుస్తాయి.

గ్రామప్రజల కనీస అవసరాలు తీర్చడమే ప్రభుత్వ లక్ష్యం

శ్రీ నీలం సంజీవరెడ్డి

ఏలూరు, అక్టోబరు 22: [illegible] పథకం క్రింద మారుమూల గ్రామాలకు బస్ సౌకర్యం కలిగించడానికి పి. పాడు, పోలవర్లి దగ్గర పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ నీలం సంజీవరెడ్డి జాండ్లగూడెం, ద్వారకా తిరుమల బస్ సర్వీసులు (పయాపల్లి, కొత్తపల్లి, పి పాడు, పోలవర్లి, రాళ్లకుంట) ప్రారంభోత్సవం చేశారు.

పార్లమెంటరీ కార్యదర్శి బస్‌సర్వీసుల ప్రారంభోత్సవమేకాక మారుమూల గ్రామాల ప్రజల కనీస అవసరాలు తీర్చడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.

చిన్న, సన్నకారు రైతులకు బ్యాంకులలోనే ఉద్దేశంతో భూమిని సమీప భవిష్యత్తులో పేదలందరి ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర రోడ్డు రవాణాసంస్థ అధికారులకు బస్సులకు సరిగ్గా విడిపోయేటు ఏలూరు ప్రజలు వారితో సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఏలూరుకు చెందిన రాష్ట్ర రోడ్డురవాణా సంస్థ డివ్యూటీ ఏరియా మేనేజరు శ్రీ ఎస్. వెంకటనారాయణ ఈ సందర్భంలో మాట్లాడుతూ, రహదార్లు ఉన్నటువంటి అన్నిగ్రామాలకు రోడు రవాణా సంస్థ బస్సులను నడుపుతుందన్నారు. జిల్లాలో ఆరుబస్సుడిపోలు పని చేస్తున్నాయనీ, గిరిజన, వెనుకబడిన ప్రాంతాల సౌకర్యంకోసం జంగారెడ్డిగూడెంలో మరొక బస్‌డిపో త్వరలో ప్రారంభమవుతుందనీ, చింతలపూడిలో ఒకసబ్‌డిపో ప్రారంభమవుతుందనీ ఆయన చెప్పారు. శ్రీ కడియాల సత్యనారాయణ వెనుకబడిన ప్రాంతాలకు బస్ సర్వీసులు ఏర్పాటు చేయాలన్నారు: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి గ్రామాలలోని ధనికులు పరిశ్రమలు స్థాపించాలని ఆయన పిలుపునిచ్చారు. బస్సు సర్వీసులు విజయవంతంగా పని చేయడానికి ప్రజలు, రోడ్డు రవాణాసంస్థ అధికారులు పరస్పరం సహకరించుకోవాలని ఆయన అన్నారు.

శ్రీ పి. హెచ్. శోభనాద్రిరావు ఉపన్యసించారు. అంతకు ముందు శ్రీ పి. హెచ్. రాజమోహన్‌రావు స్వాగతం పలికారు. తాడేల్లి గూడెం డిపో మేనేజరు శ్రీ పి. హెచ్. ప్రసాదరావు వందన సమర్పణ చేశారు.

రాళ్లకుంట

ద్వారక తిరుమల సమీపంలోని రాళ్లకుంట వద్ద జరిగిన ఒక కార్యక్రమంలో దేవాదాయ శాఖమంత్రి శ్రీ వి. వెంకటనారాయణ ఏలూరు జగన్నాథపురం బస్ సర్వీసుకు ప్రారంభోత్సవం చేశారు.

పార్లమెంటరీ సెక్రటరీ శ్రీ తనుపుత్రి నాగభూషణం ఈ సందర్భంలో మాట్లాడుతూ ఏలూరులో తమ పనులు ముగించుకొన్న తరువాత రాత్రిపూట తాడేపల్లి ఈ బస్ సర్వీసు 10 గ్రామాల ప్రజలకు రోడ్డుదుర్భరంగా నడుస్తోందన్నారు.

ఉంగుటూరు ఎం. ఎల్. ఏ. శ్రీ కడియాల సత్యనారాయణ అధ్యక్షత వహించారు. రాష్ట్ర రవాణా సంస్థ విజయవాడ ఏరియా మేనేజరు శ్రీ పి. వి. రమణయ్య 26 సర్వీసులు గల 28 [illegible] పథకాలను ప్రకటించామని తెలియజేశారు. ఈ పథకం 1978 గ్రామాలకు బస్ సౌకర్యం కలుగ జేస్తుందన్నారు.

ఏలూరు డివ్యూటీ ఏరియా మేనేజరు శ్రీ ఎస్. వెంకటనారాయణ [illegible] కేంద్రాల నుండి ద్వారకా తిరుమలకు బస్‌సౌకర్యం త్వరలో కలిగించనున్నారు. ప్రక్క జిల్లాలలో కూడా బస్ సౌకర్యం ఏర్పాటు చేయబడ్డదంటే చెప్పారు. 26 మారుమూల గ్రామాలకు బస్‌సౌకర్యం ఏర్పాటు చేయడానికి 6 కొత్త సర్వీసులు ఈ వారం ప్రారంభించబడినవని ఆయన చెప్పారు.

శ్రీ మాలే వెంకటనారాయణ, శ్రీ కమ్ముల కాలసుబ్బారావు ఉపన్యసించారు. ఆంతకు ముందు శ్రీ ఘంటా పరమేశ్వరమూర్తి స్వాగతం పలికారు. ఏలూరు డిపో మేనేజరు శ్రీ వి. వల్లపురాజు వందన సమర్పణ చేశారు. (స్వ. వి.)

సంజయ్‌కి మూడు వారాల గడువు

న్యూఢిల్లీ, అక్టోబరు 22:

మాజీ ప్రధానితో తన సంబంధాన్ని ఆసరాగా తీసుకున్నాడనే ఆరోపణలకు శ్రీ సంజయ్‌గాంధి సమాధాన మివ్వడానికి గుప్తా కమీషన్ మూడు వారాలు గడువు యిచ్చింది.

57 అంశాల నోటీసుకు ఈనెల 25 నాటికి సమాధానమివ్వవలసిందిగా కమీషన్ ఆయన్ను కోరింది. అందుమీదట ఆయన తాము చాలా కేసుల్లో వున్నామని, కిస్సా కుర్సీకా కేసు ఈ ఏడాది ఆఖరు దాకా కొనసాగవచ్చునని కమీషన్‌కు వ్రాసిన లేఖలో తెలియజేశారు. తనకు వ్యతిరేకంగా ప్రచారం చేయడానికి కమీషన్ ఉపయోగించుకోబడుతున్నదని, తాను చెప్పేదేమిటో చెప్పదలచుకున్నామని ఆయన తెలియజేశారు.

ఏజంట్లు కావలెను

ఈ క్రింది వూర్లలో ఆంధ్రపత్రిక, ఆంధ్ర నచిత్ర వారపత్రిక, భారతులను వారి స్వంత బాధ్యతపై నిర్వహించుకొనుటకు ధరావతు కట్టగల న్యూస్ ఏజంట్లు కావలెను.

వూరు	జిల్లా
చొప్పదండి	కరీంనగరు
భానాపురు	అదిలాబాదు
బిచ్‌కొండ	నిజామాబాదు
నెహ్రుకల్	కర్నూలు

మేనేజరు, ఆంధ్రపత్రిక.

వసతి కావలెను

చిక్కడపల్లి, ముషీరాబాద్‌లలో సుమారు 3000 చ. అడుగులు గల వసతి నూపరిం టెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీసెస్, సికింద్రాబాద్ డివిజన్, వారికి అద్దెపై కావలసి వున్నది. భవనంయొక్క సమీపాన స్కెచ్ మరియు పాండగోరు అద్దె తెలియజేయుచు నూపరిం టెండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీసెస్, సికిందరాబాద్ డివిజన్, సికింద్రాబాద్—500003 వారికి తేది 4.11.78 నాడు లేక అంతకు ముందుగా చేరునట్లు పంపగోరడమైనది.

కనబడుటలేదు



రామకృష్ణా!

నీవు ఎక్కడవున్నా వెంటనే వచ్చేది. ఏదైనా నీ మేలుకోరి అన్నాను. నాయన, అత్తగారు నీ కొరకు దిగులులోవున్నారు. డబ్బు కావాలంటే ఉత్తరం వ్రాయుము. మీ అన్న

యన్. కరియప్ప

13/497, రామచంద్రనగరు, అనంతపురం.

HEADACHE, BODY-ACHE
COLD, TOOTHACHE
PANJON ®
తలనొప్పి, ఒళ్లునొప్పులు
జలుబు, పంటినొప్పులకు
పేన్‌జాన్ ®
తీసుకోండి...సత్వరనివారణ పొందండి
అన్నిమందులషాపులలోదొరకును.
పెద్దలకు మోతాదు రెండు మాత్రలు
శ్రీ సత్యసాయి ఎంటర్‌ప్రైజెస్
కొటుంబరావు వీధి విజయవాడ-1.

పండుగల సందర్భముగా .... అదునాతనమైన మరియు అందమైన డిజైన్‌లలో వచ్చియున్నాయి ....
మోడీ ఫ్యాబ్రిక్స్
ప్రత్యేక తగ్గింపు
10%
పొందండి.
సూటింగ్ - షర్టింగ్ - చీరలు - డ్రస్ మెటీరియల్స్ - తువ్వాళ్ళు వగైరా ....
దయచేసి విచ్చేయండి.
మోడీ ఫ్యాబ్రిక్స్ రిటెయిల్ షోరూం
బషీర్‌బాగ్, హైదరాబాదు. ఫోన్ : 36665.
తిలక్‌రోడ్, న్యూమార్కెటింగ్‌కాంప్లెక్స్. హైదరాబాదు. ఫోన్: 221174.

కాయతోలుచు పచ్చపురుగులు మీ ప్రత్తిపంటను నాశనం చేస్తున్నాయా?
నువాన్‌ని
పిచికారి చేసి పచ్చపురుగులను
అతి శక్తివంతముగా అరికట్టండి
• నువాను ఈ క్రింది మూడు విధములుగా వాడవచ్చు.
• పచ్చపురుగులను వెంటనే రంపపు స్పర్శజేతను, విష లక్షణాలను, మందు రక్షిత లక్షణములను తగ్గించుటలోనను
• అంతేగాక తెల్లదోమను, ఇంకా పురుగులను మరియు రసాలను పీల్చుపురుగులను కూడ నువాను అతిశక్తివంతముగా అరికట్టుటకు
పచ్చపురుగులతో పాటు ఆకుముచ్చ, కాయతుళ్ళు, తెగుళ్ళు నివారించిన ఎడల నువాను మందు నీటిలో సర్ఫాక్టాంట్ యల్‌ను కూడ కలపండి.
CIBA
RADEUS/CG-C-3178

మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై కేంద్ర అధికారుల బృందం ప్రాంతీయ సమావేశాలు

విశాఖపట్నం, అక్టోబరు 22: త్వరలో జరిగే మునిసిపల్ ఎన్నికల సందర్భంగా వోటర్ల జాబితాల సవరణ, ఇతర ఏర్పాట్లపై కేంద్ర మునిసిపల్ వ్యవహారాల శాఖకు చెందిన ఉపరాష్ట్రపతి అధికారుల బృందం కనిపనర్ల, స్పెషల్ ఆఫీసర్లతో ప్రాంతీయ సమావేశాలను ప్రారంభించింది. ఈ కార్యక్రమం విశాఖపట్నంతో ప్రారంభమైంది.

మునిసిపల్ కార్యదర్శి శ్రీ కె. వి. నటరాజన్ ఈ బృందానికి నాయకుడు. డైరెక్టరీ శ్రీ కె. మూపతి, డిప్యూటీ సెక్రటరీ (శ్రీ కె. ఎస్. రామచంద్రరావు డిప్యూటీ డైరెక్టరు స్పెషల్‌ఆఫీసర్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు

ప గోదావరి, కృష్ణ, గుంటూరు, ప్రకాశం జిల్లాల మునిసిపల్ ఆఫీసర్లు శ్రీ ఎం. వి. లక్ష్మీదేవి [illegible] తులు ఈ బృందంలో సభ్యులు.

విశాఖ, శ్రీకాకుళం, తూర్పు గోదావరి జిల్లాలకు చెందిన 16 మునిసిపాలిటీల సమావేశం విజయవాడలోను, కర్నూలు, రాజమండ్రిలో, అనంతపురం జిల్లాల సమావేశం కడప్పాలలో అక్టోబరు 25న జరుగుతాయి. కడప, చిత్తూరు జిల్లాల సమావేశం తిరుపతిలో 27న జరుగుతాయి.

తెలంగాణా జిల్లాలకు సంబంధించిన ప్రాంతీయ సమావేశాలు ఆ తర్వాత జరుగుతాయి.

కమిషనర్లకు క్రొత్త చట్టాన్ని అమలు చేసి తీసుకోవలసిన అంశాలపై ప్రత్యేక అధ్యయన తరగతులు నిర్వహిస్తున్నట్లు సమావేశానంతరం శ్రీ నటరాజన్ తెలియజేశారు. వోటర్ల సమోదుతో పాటు వార్డుల పునర్విభజన కూడా చేపట్టబడుతుందని, జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులుగాను, తాము మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టరు కాక్షా ఎన్నికల అధికారులుగాను వ్యవహరిస్తామని అయన అన్నారు. [వ్య.వి.]

కదిరిలో శ్రీగంధం చెక్కలు పట్టివేత

కదిరి, అక్టోబరు 22:

కదిరి ఫారెస్టు రేంజి ఆఫీసరు శ్రీ పి. కృష్ణమూర్తి రెడ్డి అసిస్టెంటు సబ్‌ఇన్‌స్పెక్టరు శ్రీ రమణ కదిరి టౌనులోని బంగారు వర్ధ ఒక వ్యక్తి చేతి సంచులో దొంగతనంగా తీసుకొని పోబడుతున్న 11 కి. 943 గ్రా. శ్రీగంధంచెక్కను స్వాధీనం చేసుకొన్నారు. రవాణాదారును అరెస్టు చేసిన తదనంతరం అతనిని బెయిల్‌మీద విడుదల చేశారు. అదేరోజున కదిరి బస్సుస్టాండు సమీపాన అయినా ఆత్మపరిశీలన చేసుకొని, ఏ రకం బస్తాలో తీసుకొని పోబడుతున్న 23 కిలోలు 465 గ్రాముల గంధం చెక్కలను శ్రీ పి. కృష్ణమూర్తి రెడ్డి స్వాధీనం చేసుకొన్నారు.

జనతా నాయకుల ప్రకటనలపై తులసీదాస్ విమర్శ

హైదరాబాదు, అక్టోబరు 22:

జనతా అధ్యక్

డాక్టర్ కబుర్లు

క్షయ-2

గతవారం క్షయరోగ లక్షణాలను గురించి, ఆ రోగం వచ్చినవారు వెనువెంటనే చికిత్స పొందాల్సిన అవసరం గురించి కొంతవరకు తెలుసుకొన్నారు.

1955—1958 వ సం. ల మధ్య కాలంలో నేషనల్ సాంపిల్ సర్వే జరుపబడిందనీ, తద్వారా దేశం మొత్తంమీద ప్రతి వెయ్యి జనాభాకి 15 నుంచి 18 మందివరకూ క్షయరోగులు ఉన్నారని తేలిందనీ, వారిలో నాల్గింట ఒక భాగం ఈ రోగాన్ని ఇతరులకి సంక్రమించే విధంగా తమ "కఫం" ఈ రోగకారక క్రిములను కలిగి ఉన్నారనీ తెలియవచ్చింది.

ఇంత భారీ ఎత్తు రోగానికిగాను ప్రభుత్వంవారు తీసుకున్న చర్యలేమిటి?

ఈ రోగాన్ని నివారించటానికి కొన్ని శాస్త్రోక్త చర్యలను తీసుకొనడం ప్రభుత్వం వారు చేసిన మంచిపనులలో ఒకటి

ఈ రోగానికిగాను వాడబడే నుందుల వాడకంలో ఎంత తక్కువ వ్యయంతో ఎక్కువ మందికి చికిత్స చేయవచ్చును? అనే అంశంపై పున పరిశీలనా కార్యక్రమాలు మద్రాసులోని "ట్యూబర్క్యులోసిస్ కీమో తేరపీ సెంటర్"లో నిర్వహింపబడ్డాయి

అదే సమయంలో బెంగుళూరులో "నేషనల్ ట్యూబర్క్యులోసిస్ ఇన్‌స్టిట్యూటు" ను నెలకొల్పటం జరిగింది ఇందులో ఈ రోగం ఎలా ప్రబలి ఉన్నదనే అంశాన్ని గురించి (సిపిడెమియోలజీ) సమాజంలో ఈ రోగంకి అభ్యసమవుతున్న సౌకర్యాలను గురించి, వారు ఈ రోగానికిగాను ఏ ఏ చర్యలు తీసుకుంటున్నారనే విషయాలను గురించి సమగ్ర సర్వే (సోషియలజికల్ ఎంక్వయిరీ) నిర్వహించబడ్డాయి.

ఈ సర్వేల ఫలితంగా నూటికి 58 మంది రోగులు తమకి తాముగా క్షయరోగం తమలో ఉన్నదని తెలుసుకుని చికిత్సకోసం వెళ్ళగా వారికి కేవలం దగ్గుమందు మాత్రమే ఇవ్వబడటం జరిగిందనీ తెలియవచ్చింది.

ఇదివరకు కాలంలో ఈ రోగం వచ్చిన వారికి సానిటోరియంలో మాత్రమే చికిత్స సాధ్యమయ్యేది. అందువలన ఈ రోగానికి చికిత్సకి చాలా ఖర్చు అవటం జరిగేది.

మద్రాసులో జరిగిన పునః పరిశీలనా కార్యక్రమాల ఫలితంగా కొన్ని నిజాలు తెలియవచ్చాయి.

మామూలుగా ఇదివరకు స్ట్రెప్టోమైసిన్ ఇంజక్షను ప్రతినిత్యమూ ఒక సం. పాటు వేసేవారు. దీనితోబాటుగా ఐ. ఎన్. హెచ్., పీ. ఎ. ఎస్. మాత్రలను విధిగా ఒక సం. పాటు సానిటోరియంలో వాడేవారు.

మద్రాసులో జరిగిన పునః పరిశీలనా కార్యక్రమాలలో, ఐ. ఎన్. హెచ్. మాత్రలను మాత్రమే రోజుకి 400 మి. గ్రా. వంతున ఒక సం.పాటు వాడితే ఈ రోగం 98.5శాతం తగ్గిపోతుందని తేలింది. రోగులకి వారివారిఇంటి వద్దనే వైద్యేతరుల పర్యవేక్షణలో ఈమాత్రల నందజేస్తే, శానిటోరియంలో చేర్చి చికిత్స చేసిన వారితో సమానంగా రోగం అదే కాల పరిమితిలో నయం అవటం అనేది మెచ్చుకోతగిన విషయమే కదా!

—డాక్టర్ కె. వెంకటేశ్వరరావు.

అయోధ్యా కాండ

యామినీజుల పద్మనాభస్వామి

116 వ సర్గ

ఇత్యుక్తవంతం రామస్తం
రాజపుత్రస్తపస్వినం
న శశాకోత్తరైర్వాక్యై
రవరోద్ధుం సముద్యతం 23

మునికులపతి ఇలాగనగా విని రాముడు ఏలాటి సమాధానము చెప్పడానికిగానీ, వారి సంకల్పమును మరలించడానికిగానీ సాహసించలేకపోయాడు

అభినంద్య సమాపృచ్ఛ్య
సమాధాయ చ రాఘవం
న జగామాశ్రమం త్యక్త్వా
కుసైః కులపతి స్సహ 24

కులపతి లేచాడు రాముడు నమస్కరించాడు ఆయన ఆశీర్వదించాడు వస్తామని చెప్పాడు మునులతో సహా ఆశ్రమం విడిచివెళ్లిపోయాడు

రామ స్సంపాద్యత్ర
గణ మనుగమ్య ద్వైతాన్
తస్మాత్కులపతి మభివాద్య ఋషిసంఘ
మప్యక్రీతైః పైరనుగతః

మత ఉన దిష్టార్థ :
పుణ్యం వాసాయ
స్వనిలయ మువసంసేదే 25

వారితోనే రాముడు సాలుగడుగులు వెంట వెళ్లాడు. మునికులపతికి మునులకూ నమస్కరించాడు. వారు ఆనందంగా దీవించి, యిక నువ్వు ఉండు! మేము వెళ్లి వస్తాము—అని అన్నారు. మహర్షి ఏదో కొంత బోధ చేశాడు. తరువాత రాముడు వారివద్ద సెలవు తీసుకుని తన ఆశ్రమానికి వెళ్లిపోయాడు.

ఆశ్రమ వృక్షే
విరహితం ప్రభుః
క్షణమపి న
జహౌ న రాఘవః
రాఘవం హి సతత
మనుగతా స్తాపసా
శ్చార్ష చరిత
ధృతగుణా : 26

రాముడు ఋషులు లేకపోయినా ఆ ఆశ్రమమును వారిపైగల ఆదరాతిశయం వల్ల క్షణమైనా విడిచి ఉండలేక పోయాడు. ఋషులు రాముని యందున్న పుత్ర గుణములకు ముగ్ధులై అనుసరించి ఉండేవారు.

ఇది 116 వ సర్గ

(సశేషం)

ఎరువుల రవాణా అమ్మకం క్రమబద్ధంచేస్తూ ఉత్తర్వు

హైదరాబాదు, అక్టోబరు 22

రాష్ట్రప్రభుత్వం ఎరువుల పంపిణీ అమ్మకం ఉత్తర్వులను (ఫీర్జ్ ద్వారా) ప్రకటించింది ఇది ఈనెల 18న అమలులోకి వచ్చింది అమ్మోనియం సల్ఫేట్, కాల్షియం అమ్మోనియం నైట్రేట్ వంటి ఎరువుల నిల్వ, రవాణా, పంపిణీ, అమ్మకం, స్వాధీనం కార్యకలాపాలు క్రమబద్ధం గావించి న్యాయమయిన విధంగా పంపిణీ చేయించాలని, ఇందుకు పర్మిట్లు ఇవ్వాలని ప్రభుత్వం భావించింది.

ఈ ఉత్తర్వు ననుసరించి తహశీలుదారు జారీ చేసే కార్డులున్న వారికే వర్తకులు ఎరువులను అమ్మాలి డిప్యూటీ తహశీలుదారు కూడా కార్డు జారీ చేయవచ్చు కాని అంతకు తక్కువ హోదా గల అధికారులు జారీ చేయకూడదు పంచాయతీ సమితి అసిస్టెంటు వ్యవసాయాధికారి జారీ చేసే పర్మిట్లు గల వారికి వర్తకులు ఎరువులు అమ్మవచ్చు కార్డులు జారీ అవుతున్నంత కాలం ఈ పద్ధతి అమలులో వుంటుంది వ్యవసాయ డైరెక్టరు పర్మిట్లు ద్వారా వర్తకులు ఎరువులను ప్రభుత్వ శాఖకు లేదా సంస్థకు అమ్మవలసిందిగా ఆదేశించవచ్చు.

ఈ ఉత్తర్వులో జిల్లాల మధ్య ఎరువుల రవాణా నిషేధించబడింది. అయితే వ్యవసాయ శాఖ డైరెక్టరు లేదా ప్రభుత్వామోదం పొందిన ఏ ఇతర అధికారి అయినా జారీ చేసిన పత్రం చూపిస్తే రవాణా చేయవచ్చు. అయితే ఈ నిర్బంధం ఉత్పత్తిదారులకు వారి క్రింది అధికారులకు, ఆహారసంస్థకు కేంద్ర గిడ్డంగి సంస్థకు వర్తించదు.

వర్తకులు జిల్లాకలెక్టరు ఆదేశించిన విధంగా ఆయా రోజులలో తమ దుకాణాలను తెరచి వుంచాలి. సరుకు వివరాలు, ధరలు గురించిన పట్టికను ప్రదర్శించాలి.

పడుచు పిల్లపై మోజు వృద్ధునికి ప్రాణాంతకమే!

జాంగర్, అక్టోబరు 22 :

పడుచు పిల్లను పెండ్లి చేసుకోవాలని ముచ్చటపడి అన్ని ఏర్పాట్లు చేసుకున్న 60 ఏండ్ల వృద్ధుడు పెండ్లి వందిరంలోనే, ప్రాణాలు విడిచిన ఉదంతం ఇక్కడకు 6 కి. మీ.ల దూరంలోగల పాపా గ్రామం నుంచి తెలియ వచ్చింది. అంతకుముందు అతడు కడుపు నొప్పితో బాధపడుతున్నట్లు మొత్తుకున్నాడు. అతనివద్ద మొదటవుండిన రూ 15వేలు కనుపించ లేదు. శవ పరీక్ష జరుగగా అతని కడుపులో నల్లమందు వున్నట్లు కనుగొనబడింది.

ఏదో మోసం జరిగిందని మృతుని పోడరుతు ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ సంఘటన ఈ నెల 16వ తేదీన జరిగింది.

ప్రకాష్‌సింగ్ బాదల్‌కు అస్వస్థత

చండీగఢ్, అక్టోబరు 22:

పంజాబు ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశ్‌సింగ్ బాదల్ అస్వస్థతకు గురైనందువల్ల రెండు నెలలు రోజులు పూర్తి విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సలహా యిచ్చారు.

ఆయన అధికార కార్యక్రమాలు ఈరెండు రోజులు తన్ను చేయబడ్డాయి.

—పి.టి.ఐ.

ఎండమావిని అందుకొనడంగా వున్న

ఆదాయ విధాన నిర్ణయం

2

కనీస జాతీయ వేతనం రు 150లు ఉండాలి

ప్రస్తుత ధరల ప్రకారం కనీస జాతీయ వేతన ప్రమాణం నెలకు రు. 150 లు ఉండాలని భూతలింగం సంఘం సిఫార్సు చేసింది. ఏవైనప్పటికి 7 పంచ్చ కాలంలో ఈ లక్ష్యాన్ని చేరే కృషి జరగడం చాలా అవసరం.రోజుకు 8 గంటల పనికి రు. 4 లకు తక్కువ భత్యంతో (లేదా నెలకు రు. 100 జీతం) ఎట్టి ఉద్యోగానికి అనుమతించరాదని అది స్పష్టం చేసింది. ఇంతకు మించిన కనీస భత్యం ఇప్పటికే పొందుతున్న వారి పరిస్థితికి ఇది ఏ విధంగాను భంగం కల్గించదు. కనీస వేతనాల చట్టం పరిధిలోకి వచ్చే ఉద్యోగ వర్గాలకు ఇంతకు మించిన కనీస వేతనం నిర్ణయించే పూర్తి స్వేచ్ఛ రాష్ట్ర ప్రభుత్వాలకు ఉన్నది. గ్రామీణ కుటుంబాల కనీస ఆదాయం— 30 శాతం ఉన్న అట్టడుగు ఆదాయాల వర్గం అ పై వర్గం స్థాయికి చేరేందుకు వీలుగా ఉండాలి. ప్రస్తుత ప్రణాళిక ప్రయోజనాలకోసం రు. 1800 లు కనీస వార్షిక వేతనంగా అంగీకరించాలని భూతలింగం సంఘం సిఫార్సు చేసింది. (నెలకు రు.150లు) ముగ్గురున్న చిన్న కుటుంబ పోషణకు సైతం చాలనంత తక్కువ మొత్తం ఇది అని భావించబడింది. ఎట్టి స్థితిలోను అది నెలకు రు. 250 లకు తగ్గరాదు. ఇది రు. 400 లుగా (నెలసరి కుటుంబ ఆదాయం) ఉండేందుకు కూడా ప్రయత్నాలు జరగాలి.

ప్రైవేటు రంగంలో జీతాల వ్యత్యాసాలు

ప్రభుత్వోద్యోగుల జీతాలు, పబ్లిక్ రంగంలోని ఉద్యోగుల జీతాలపై ఇప్పటికే కొంత అదుపు ఏర్పడి ఉంది. పన్నుల చెల్లింపు తర్వాత గరిష్ట, కనిష్ట వేతనాల నిష్పత్తి 9:1 ఉంది. సమర్థులను తగిన ఉద్యోగాలకు ఆకర్షించేందుకు గాను ఈ వేతనాలను పెంచడం అవసరమూ అనేది పరిశీలించదగిన ఒక ప్రశ్న. అయితే ప్రైవేటు రంగంలో వ్యత్యాసాలు మరింతగా ఉన్నాయి.

ప్రభుత్వ రంగంలో వలె కాకుండా ఈ రంగంలో అధిక వేతనాలవారి జీతాలు సైతం ద్రవ్యోల్బణాన్ని బట్టి ఎగువకు సవరిస్తూ ఉండడం ఇందుకు కారణం. పరిశ్రమకు, పరిశ్రమకు మధ్య జీతాల వ్యత్యాసం (పన్నుల చెల్లింపు తర్వాత) చాలా ఎక్కువగా ఉంది. ఆయా పారిశ్రామిక రంగాలలో నష్టాలు కల్గితే అవి కాళాలు ఎక్కువగా ఉంటాయి కనుకను నిర్వహణా సామర్థ్యం కలవారి కొరత ఉండడం వల్లను ప్రభుత్వ ప్రైవేటు రంగాల జీతాల మధ్య వ్యత్యాసం చాలా ఎక్కువగా ఉండవచ్చు. వానిని ఇంకా తగ్గించవలసిన అవసరం ఉంది. ప్రభుత్వేటు రంగంలో అధిక వేతనాలకు తోడుగా కమిషన్‌లు, పన్ను మినహాయింపు లేదా తగ్గింపు మనుతలు కూడా ఉండడంతో వారి జీవనాలు సంపన్నంగా (భోగమయముగా కూడా) ఉండడం సంభవం. పైగా పదవీ విరమణ సమయపు సహాయాలు ఉదారంగా ఉంటాయి గనుక పదవీ కాలంలో ఎక్కువ పొదుపుకు తావ్రత్యయం లేకుండా ఎక్కువగా ఖర్చుకు వాడుకునే వీలు ఉంటుంది.

ఉద్యోగుల మొత్తం నెలసరి ఆదాయాలు వారి ప్రతిపదిక జీతానికి 25 శాతాన్ని మించి ఉండరాదని, లాభాలపై కమిషన్‌ను అంచల వారిగా విభజించాలని, కొత్త కంట్రాక్టు లివ్వడంలో నెలకు రు. 6000 వేల జీతం వద్ద పరిమితి పెట్టాలని, అన్ని రకాల వసతులకు పూర్తి పన్ను చెల్లింపు ఉండాలని లేదా అనుమతింపబడిన పొదుపును మించిన మొత్తాలను డిపాజిట్ చేసే పద్ధతిని స్వీకరించాలని ప్రభుత్వం సిఫార్సుచేసింది. అయితే ఇది పని చేయలేదనేది ఇటీవలి అనుభవం. వ్యవసాయ ఆదాయాలపై వ్యక్తిగత పన్నులే లేవు. ఇతర ఆదాయాలపై చట్టరీత్యా పన్ను విధింపబడి ఉన్నా ఆచరణలో వాని చెల్లింపు లేదు. పైగా ఆదాయాలపై అదుపు భయం ఉండడం సంస్థలలో పని చేయడం ఎడ ఆసక్తిని తగ్గిస్తుంది. అందువల్ల వ్యవసాయంతో సహా అన్ని రకాల ఆదాయాల మొత్తం ఒక పరిమితిని దాటినప్పుడు వారికి ఎక్కువ నష్టం కలిగే విధానం అవలంబించడం ద్వారా మాత్రమే వినియోగము, ప్రైవేటు పెట్టుబడులకు సంబంధించిన లక్ష్యాలను సాధించగలమని భూతలింగం సంఘం అభిప్రాయపడింది.

ఇండెక్సు పాయింట్స్‌నుబట్టి అధిక ధరల భత్యం

అధిక ధరల భత్యానికి సంబంధించి నేడు ఆచరణలో ఉన్న రెండు ప్రధాన పద్ధతులను జీతాన్నిబట్టి లేదా, ఇండెక్సు పాయింట్స్‌ను బట్టి ఉంటున్నాయి. ఇందులో రెండవది ఎక్కువ హేతుబద్ధంగా భావింపబడుతోంది. దీనివల్ల అధికధరల భత్యానికి జీతాలలో సంబంధం లేకుండ పోవడం మరియొక మంచి విషయం. అది వేతన వ్యవస్థను దెబ్బతీయదు కూడా. ముందు ముందు జరిగే వివరణలలో దీనినే అవలంబించడం మంచిదని భూతలింగం సంఘం సిఫార్సు చేసింది.

బోనసు పద్ధతి అనివార్యం

భారతదేశపు పారిశ్రామిక జీవన విధానంలో బోనసు పద్ధతి ముఖ్యభాగమైందని సర్వత్రా గుర్తింపబడింది. ఆర్థిక వ్యవస్థలో ఉత్పత్తిస్థాయి, సంక్షేమం పెరిగే వరకు దానిని విడనాడడం ఆచరణయోగ్యంకాదు. భూతలింగం సంఘం దీనికి బదులుగా దీర్ఘకాలిక పదవీవిరమణ ప్రయోజనాలు, ఒకసారి ఉద్యోగంలో చేరి తాత్కాలికంగా నిరుద్యోగం సంభవించే (సంస్థల భాగస్వామ్యులు, గనులు, తోటలలో) సందర్భాలలో నిరుద్యోగభృతి ఇచ్చే పద్ధతి అవలంబించాలని ఆ సంఘం సిఫార్సుచేసింది. ఆదాయ విధానానికి తోడుగా అన్ని రంగాలలోను సాంఘిక భద్రతా పథకాలను ప్రవేశ పెట్టాలని కూడా ఆ సంఘం సిఫార్సు చేసింది. భవిష్యత్తులోభద్రతలకు సంబంధించి ఆలోచనాపరిధి ఎంత ప్రశస్తమీయమయినప్పటికి సాధారణ జీతాలు నిత్యావసరాలకు చాలని స్థితిలో మనం ప్రస్తుత వినియోగశక్తికి ఎక్కువ ప్రాముఖ్యమిస్తామనేది నిజం. అందువల్ల ఈ విధాన్ని త్వరితగతిన అమలుపరిచేందుకు కృషి జరగాలి.

ప్రభుత్వ వ్యూహంవల్ల గ్రామాలలో పేదరికం

ఆర్థిక అసమానతలకు మూలకారణం ద్రవ్యోల్బణం. ప్రణాళిక బద్ధ అభివృద్ధి పేరిట అన్ని రకాల వినియోగ వస్తువుల మీద భారీగా ఎక్సైజు సుంకాలను విధించి లోటు బడ్జెటు విధానాన్ని అవలంబించి వనరులను ప్రోది చేయడం ప్రభుత్వ వ్యూహం. దీనివల్ల ఇన్ని సంవత్సరాలుగా పేదరికం కొనసాగుతూనే వచ్చింది.

ధరలు విపరీతవేగంతో పెరిగిపోతుంటే— జీతాలు పెంచడం ద్వారా ఆ పరిస్థితి నర్దుబాటు చేయాలని కోరే వ్యవస్థితి కార్మిక వర్గాన్ని మనం సమీపించజాలం. ఇట్టి విధానాలవల్ల నిజంగా దెబ్బతినిపోయేది గ్రామీణ పేదలు. ఈ విధానాలు వారికి ఎంతమాత్రం ఉపయోగించలేదు.ఆర్థిక వ్యవస్థలో ద్రవ్యోల్బణ దోరణులు సాగడానికి కారణం ప్రభుత్వ విధానం.

అల్పాదాయవర్గాలమీద భారం

మూడవ ప్రణాళిక అయిన తర్వాత 11 సంవత్సరాలుగా పరిశ్రమలు స్థంభించిపోతున్నాయి. వ్యవసాయోత్పత్తి ఏడాదికి 2 శాతాన్ని మించి అభివృద్ధి కావడం లేదు. అభివృద్ధి మందగించడం కొరతలకు దారి తీసింది. దీని ప్రభావం ద్రవ్యోల్బణ రూపంలో ప్రతిబింబించింది. ద్రవ్యోల్బణంవల్ల నగరాలలోని స్వయం ఉపాధికులకు, గ్రామాలలోని పెద్ద రైతులకు లాభం కల్గినా (కనీసం వారు నష్టపోలేదు) ఈ భారం మొత్తం అల్పాదాయ వర్గాల మీద పడింది. ఫలితంగా ఇటీవలి సంవత్సరాలలో ధనికులకు, పేదలకు మధ్య ఆదాయాల వ్యత్యాసం నివారితమయిపోయింది.

పేదల ఆదాయం పెంచే విధానం

ఆదాయ విధానం అనేది తప్పనిసరిగా ఆదాయాలను ధనికుల వైపు నుండి పేదల వైపుకు తరలించేందిగా ఉండాలి. నిరుపేదరికంలో ఉన్న వారికి కొనుగోలుశక్తి కల్గించాలంటే ఇది తప్పనిసరి. ఆదాయాల వ్యాపనలో ఉన్న వ్యత్యాసాలను అదుపు చేయాలనే లక్ష్యంతో ఇది జరగాలి. భారతదేశంలో సమ సమాజ నిర్మాణం జరగడానికి సరియైన వ్యూహం ఇదే.

(అయిపోయింది)

—వీరేంద్ర అగర్వాలా.

లేఖలు

అత్తిలి ప్రాముఖ్యం

ఆర్యా, అత్తిలి పశ్చిమ గోదావరి జిల్లాకు మధ్యస్థంగా ఉన్న పట్టణం. దీనికి తాలూకా ప్రతిపత్తి కల్గించడం సముచితం. అత్తిలిని చుట్టి దాదాపు 90 గ్రామాలున్నవి: అత్తిలి— పెనుమంట్ర ఫిర్కాలు కలసి ఉన్నవి. దీనికి గణనవరం ఫిర్కా గ్రామాలు, పెరవలి సమితి గ్రామాలు చాలా చేరి ఉన్నాయి. వ. గో. జిల్లా, ముఖ్యంగా తణుకు తాలూకాలో అత్తిలి ప్రాంతం అధిక జనసాంద్రత గల ప్రాంతం.

ఈ పట్టణంలో జూనియర్, డిగ్రీ కళాశాలలు, ఇంకా అనేక విద్యా సంస్థలున్నాయి. టెలిఫోను ఎక్స్చేంజి, రైల్వే స్టేషన్, బస్సుసౌకర్యం అత్తిలికిఉన్నాయి. వ్యాపార కేంద్రము, విద్యా కేంద్రం అయిన అత్తిలిని పరిపాలనా సౌలభ్యం కోసం తాలూకాగా మారిస్తే సమీప, స్థానిక ప్రజలకు సౌకర్యంగా ఉంటుంది. విద్యుత్ సబ్—స్టేషన్, ఫైర్‌స్టేషన్ నిర్మాణంలో ఉన్నాయి గతంలో జాతీయ స్థాయిలో ఉత్తమ సంచాయితీగా ఎన్నికగావటం గమనార్హం.

జూనియర్ కళాశాల విద్యార్థులు, చుట్టు ప్రక్కల గ్రామాలు, రెవిన్యూ సేవకులు విద్యా, రెవిన్యూ రుసుములు చెల్లించడానికి తణుకు వెళ్లాలంటే ఒక రోజు పని చెడిపోతుంది. ఇక్కడ 'యూకో", ఆంధ్ర బ్యాంకుల శాఖలున్నా వాటలో రుసుములు చెల్లించడానికి వీలు లేదు. అందువల్ల అత్తిలి తాలూకా అయితే స్టేట్ బ్యాంక్ ఏర్పడే అవకాశం కలదు. ఇటీవల పెనుమంట్ర సమితి సర్పంచ్‌లు అత్తిలికి తాలూకా ప్రతిపత్తి కల్గించమని ప్రభుత్వాన్ని కోరడం సమర్థనీయం.

మారం పూడి వెంకట రామచంద్రుడు కంచుమర్రు (వ. గో.)

పెదకాకాని అవసరం

ఆర్యా, మా పెద కాకాని జనాభా ఎనిమిది వేలు. ఇంత మంది జనాభా వున్న మా గ్రామానికి ప్రత్యేకంగా మరుగు దొడ్లు సౌకర్యం లేదు ఇంతకుముందు మా వూరి చెరువుమరుకు దొడ్డిగా ఉపయోగపడుతుండేది. కాని ఇప్పుడుచెరువు నిండటం వలన ముఖ్యముగా స్త్రీలకు చాలా ఇబ్బందిగావుంది ఇంతకు ముందు మరుగు దొడ్లు విషయమై జిల్లా కలెక్టర్‌గారికి, తహశీల్దారు గార్కి మా వూరి ప్రజలు "అర్జీ" పెట్టుకున్నారు. కానీ లాభము లేక పోయింది. కనుక ఇప్పటికైనా ఈ అసౌకర్యాన్ని తొలగించాలని కలెక్టర్ గార్కి మా తాడికొండ ఎం. ఎల్. ఎ అమృతరావుగార్కి విజ్ఞప్తి చేస్తున్నాము.

తాతినేని తులసీమోహన్, రావు, ఇంకా గ్రామ ప్రజలు, పెదకాకాని

ముత్తగూడెం హరిజనవాడ

ఆర్యా, కేంద్రంలో 30 సం. కాంగ్రెస్ పాలన" అంతమొంది దాదాపు 2 సం. "జనతా పాలన" మొదలైనా గాని, అలాగే రాష్ట్రంలో "ఇందిరా కాంగ్రెస్ పాలన" మొదలైనా గాని వారి పరిపాలనా విధానంలో మాత్రము ఎట్టి మార్పు లేదనటానికి యీ క్రింది ఉదాహరణను పరిశీలించవచ్చును.

ఖమ్మం జిల్లా సత్తుపల్లి తాలూకా ముత్తగూడెం గ్రామ హరిజన వాడకు విద్యుచ్ఛక్తి ఏర్పాటుకు యీ నాటికి ఎట్టి ప్రయత్నములు జరుగకుండుట, విచారకరము. ప్రభుత్వం పేద ప్రజలను, హరిజనులను, గిరిజనులను ఉద్ధరిస్తామని కబుర్లు చెప్పి వారిని మభ్యపెట్టడమే గాని వారి కనీస సౌకర్యములైన "వీధి దీపాలు" వెలిగించుకొనుటకు వారిని నోచుకోకుండా చేసింది పాలక వర్గము. అలాగే హరిజనులకు నివాస గృహములు కట్టిస్తానని ఎన్నో ఏండ్లు గడచినా యింకా ఆ పని పూర్తి చేయక పోవడం ప్రభుత్వ అసమర్థతను తెలియజేస్తుంది.

ఇప్పటికైనా పై విషయములను దృష్టిలో వుంచుకొని వారికి న్యాయము చేకూర్చగలరని ఆశిస్తున్నాము.

ఎస్. ఎస్. రెడ్డి, ముత్తగూడెం, సత్తుపల్లి తాలూకా, ఖమ్మం.

హిందీ

ఆర్యా, హిందీని బలవంతముగా రుద్దితే ప్రతిఘటిస్తామని మన ముఖ్యమంత్రి అన్నారు. బలవంతంగా రుద్దటం రెండు విధాలుగా ఉన్నది. (1) హిందీ నేర్చితే ఉద్యోగం ఇవ్వటం (2) కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలతో హిందీతో సంప్రతించటం. (3) హిందీలో తక్కువ మార్కులు వచ్చిన విద్యార్థులను పరీక్ష తప్పించటం. ఈ మూడులో ఏది జరిగినా బలవంతముగా రుద్దడమే అవుతుంది ఇక్కడ నాకు తెలిసిన శంకర్ అ విద్యార్థి 10 వ తరగతి మార్చి 78 అన్ని సబ్జక్టులలో పాసయి, హిందీలో కొన్ని మార్కులు తక్కువగా వచ్చిన కారణంగా పరీక్ష తప్పినాడు ఈ విద్యార్థి పరీక్ష తప్పడానికి రాష్ట్ర ప్రభుత్వమే కారణము బలవంతము చేస్తున్నది రాష్ట్ర ప్రభుత్వము—కేంద్రం కాదు హిందీని బలవంతంగా రుద్దితే ప్రతిఘటిస్తామని ముఖ్యమంత్రి అనడంలో అర్థం లేదు ఆ వాక్య శ్రీ కరుణానిధి అంటే అర్థం ఉంటుంది ఉత్తరాది రాష్ట్రాలలో త్రిభాషా సూత్రం ప్రకారం ఏదయినా దక్షిణాది భాషను తప్పనిసరిగా నేర్చుకుంటున్నారా? దక్షిణాది భాషలో మార్కులు తక్కువ వచ్చిన కారణంగా ఎవరయినా పరీక్ష తప్పుతున్నారా? ఈ విషయం తెలిసిన వారు జవాబు ఇచ్చిన కృతజ్ఞులమవుతాము.

ఎస్. ఎస్. రెడ్డి, ముత్తగూడెం, సత్తుపల్లి తాలూకా, ఖమ్మం.

చిత్రసమీక్ష :

తుఫాన్ మెయిల్

ప్రతికారాగ్ని జ్వాలలు పొగదయంతో తగ్గుతూ ఉండుతున్నప్పటికి, చట్టబద్ధమైన పోలీస సంగతి గుర్తు ఉండదు కాని పగ తీర్చుకోవాలనుకుంటే వట్టాన్ని తాను చేతులోకి తీసుకుని వ్యవహరిస్తే సమాజంలో కొన్ని చెడు పరిణామాలు తప్పవు

సురేశా ఆర్ట్ పిక్చర్స్ పతాకం కింద శ్రీ ప్రకాష్ నిర్మించిన రంగులచిత్రం "తుఫాన్ మెయిల్". ప్రతికార వాంఛతో దహించుకుపోయిన ఒక ఆధునిక యువతి కథ

పెరుమాళ్లు సముద్రంలో చేపల వేట సాగించి జీవించే మంచి మనిషి ఒక రోజున సముద్రతీరాన కొన పూపిరితో పడివున్న భుజంగాన్ని ఇంటికి తీసుకుని వస్తాడు భుజంగం తనకు పనిచేసిన పెరుమాళ్ల భార్యపై అత్యాచారం చేసి వెళ్లిపోతాడు. పెరుమాళ్లు భార్య చనిపోతుంది పెరుమాళ్లు తన పెద్ద కూతురు మంజాను, చిన్న కూతురు గౌరిని తీసుకుని పట్నం చేరుకొంటాడు అక్కడ వారిని తప్పిపోతుంది. పెరుమాళ్లను బిడ్డంగం, ఆతడి అనుచరులు చంపేస్తారు. తన కుటుంబాన్ని నాశనం చేసిన భుజంగం ముటాపై మంజా పగబడుతుంది. తుఫాన్ మెయిల్ పేరుతో దాదులు సాగిస్తుంది. భుజంగం అనుచరులు తెలుసుకొని ఆతడి ముటాలోని వారిని ఒకరి వెంట ఒకరిని హతమారుస్తుంది. ఈ హత్యల గురించి దర్యాప్తు జరుపడానికి ప్రభుత్వం ఆనంద్ అనే యువకుడిని నియమిస్తుంది. ఆతడు మంజాకు ప్రేయుడు. భుజంగం ముటాలో ఉన్న రాణి తన వెల్లలేనని మంజా నిర్ణయిస్తుంది. భుజంగం రాణికి తుఫాన్ మెయిల్ పేరు పేసి, ఆమె చేత అనేక కుయుక్త అఘాయిత్యాలు చేయిస్తారు.

మంజాగా, తుఫాన్ మెయిల్‌గా మంజాల మంచి నటనాకౌశలం నటించింది. రాణిగా విజయలలిత, భుజంగంగా గిరిబాబు, ఆనంద్‌గా వరసింహారావు నటించారు. ఇతర పాత్రలను ప్రభాకరరెడ్డి, వరలక్ష్మి, శరత్‌బాబు పోషించారు. పాటలను ఆత్రేయ, వేటూరి ప్రభృతులు వ్రాశారు. సంభాషణల స్థాయి పరికించేం మెరుగుగా ఉంటే బాగుండేది. పత్యం కూర్చిన బాణీలు ఒకటి రెండు మాస్‌కు నచ్చుతాయి.

దర్శకుడు కె.ఎస్. రెడ్డి స్టంట్ దృశ్యాలను సామాన్య ప్రేక్షకులకు ఉత్సాహం కలిగించే విధంగా చక్కగా చిత్రీకరించారు.

పుత్తూరు ప్రాంతంలో సంక్రాంతి జీవులతో తీసిన దృశ్యాలు బాగున్నాయి. కుక్క ప్రాధాన్యంగా నాగరాజు, కుక్క నేంటపోలిసు స్టేషనుకున్నప్పుడు దృశ్యంయూమ్ ఆకట్టుకొంటుంది. కెమెరా దేవరాజ నిర్వహించారు. తుఫాన్ మెయిల్ (రిలీజ్) వారి ద్వారా విడుదలయింది.

(వి. అ.)

హోటళ్ల వ్యాపారానికి ప్రభుత్వం కల్పిస్తున్న చిక్కులు

హోటళ్లలో ఆహారపదార్థాల గురించి ప్రభుత్వం చేసిన ఉత్తర్వు పరిశ్రమలో ఉన్న వారందరికీ ఆందోళన కలిగిస్తోంది. ప్రభుత్వ సహాయం, సాధిన సంపత్తులు ఏమీ లేకుండా ప్రజల అదరాభిమానాలతో ఇప్పుడిప్పుడే ఒక పరిశ్రమగా విస్తరిస్తున్న హోటలు వ్యాపారాభివృద్ధికి ఈ ఉత్తర్వు గొడ్డలి పెట్టు వంటిది. స్వల్ప పెట్టుబడులతో స్వయం కృషితో తాము జీవిస్తూ, పలువురికి జీవనోపాధిని కల్పిస్తున్న ఈ ప్రయత్నం వ్యాపారం పట్ల ప్రభుత్వం కనబరుస్తున్న కటిన వైఖరికి వ్యాపారవర్గాల వారు విస్మయం చెందుచున్నారు.

ప్రభుత్వం చేసిన ఉత్తర్వు వ్యాపారాభివృద్ధికి, ఏ మాత్రం సహకరించకపోగా, వినియోగ దారులకు అసౌకర్యాన్ని కల్పించడం, వేలాది కార్మికులకు, చిన్న తరగతి వర్తకులకు పొట్టమీద కొట్టినట్లు కాగలదు.

ప్రభుత్వ ఉత్తర్వులో పెక్కు లోపాలు ఉన్నాయి.. ఒక వైపున ఇబ్బడి ముబ్బడిగా పెరిగి పోతున్న నిత్యావసర వస్తువుల ధరలను ప్రభుత్వం అదుపులో పెట్టలేక పోతూ, ఆ వస్తువులతయారు చేసే ఆహార పదార్థాల ప్రమాణంలో పరిమాణంలో, ధరల్లో ఆంక్షలను విధించడం హాస్యాస్పదం. హోటళ్లకు పరపర అవుతున్న మాడి పదార్థాల ధరపరల విషయాన్ని ప్రభుత్వం ఆలోచించినట్లు లేదు. వ్యాపారానికి అవసరమైన మంచి మార్జాలాన్ని, వస్తుసామగ్రి, తదితర ఎస్టాబ్లిష్‌మెంటు ఖర్చులు ఎంతగా పెరిగి పోయాయో గమనించినట్లు లేదు.

జంటనగరాలలోను, పెద్ద పెద్ద నగరాలలోను కొద్దిపాటిగా ఉన్న పెద్ద హోటళ్లను దృష్టిలో ఉంచుకోవి ఈ ఈ ఉత్తర్వు చేసినట్లు ఉన్నదే కాని, మాటికి 95 శాతంగా ఉన్న చిన్న మధ్య తరగతి హోటళ్ల శ్రేయస్సును దృష్టించి చేసినట్టదిగా లేదు.

టూరిస్టు హోటళ్ల పేర కొందరికి లక్షలాది రూపాయలను పెట్టుబడిని సమకూర్చుతూ, వాటికి రాయితీలను కల్పిస్తూ, మరొక వైపున సన్నకారు వ్యాపారుల పై ఆంక్షలను విధించడం సమానత్వ ఆర్థిక వ్యవస్థ ఏర్పాటుకు ఎంత వరకు దోహదకారి కాగలదన్న విషయం కూడా ఈ సందర్భంలో ఆలోచించదగిన ఉంది.

ఒక ముఖ్యమైన ఉత్తర్వును జారీ చేసే ముందు ప్రజాభిప్రాయాన్ని సేకరించక పోవడం లేదా హోటలు వ్యాప

ఆదోని అల్లర్లపై న్యాయవిచారణ జరిపించాలి: ముఖ్యమంత్రికి విజ్ఞప్తి

ఆదోని, అక్టోబరు 22:
ఆదోనిలో జనతా పండుగవారు లేనిచ్చిన అల్లర్ల, లూటీల గృహదహనాలపై న్యాయ విచారణ జరిపాలని దాదాపు 20 మంది స్థానిక ప్రముఖుల బృంద గవర్నరుకు, ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

ఈ అల్లర్లలో దాదాపు 50 లక్షల రూపాయల ఆస్తి నష్టపోయిందని అల్లర్లకు మొదట ఒక కుంభకోణపన్నం ఉందని వారిని పట్టుకొని ప్రజలను అస్తులను కాపాడాలని కోరారు.

దసరా పండుగనాడు మధ్యాహ్నం రెండు గంటల సుమారు రాత్రి 8 వరకు వాద్య సంగీతాలతో ఊరేగింపు రథం బేగంపురు పోలీసు వారు ఆపివేసారు. కాని సాయంత్రం 5 గంటలకే పోలీసువారు రోడ్డుపై ఆపివేసి, అనుసరంగా అల్లరిమూకలు లాఠీ దాడి ప్రదర్శించారని వారు పేర్కొన్నారు.

దుంగనూరు ముందుగా అదుపాజ్ఞ ప్రకటన వరకూ దాయలు జరిపారని, సాయం త్రం 6 గంటల సుమారు రాత్రి ఒంటిగంట వరకు పటాణం దాయగుల పర్యవేక్షణలోనే ఉన్నదని, సెక్టరోలు కిరణ్ ప్రేమదు అయిదాలతో వారు ప్రజల అస్తులను ధ్వంసం చేస్తూ వారిని దండుతున్నా పోలీసు వారు జోక్యం చేసుకోలేదని విమర్శించారు. సకాలంలో జోక్యం చేసుకుంటే ఇంత దారుణం సంభవించేది కాదన్నారు.

ఇటుగానే ఇంకా గూడాలు సంఘ విద్రోహులు రహస్యంగా ఉన్నారని మంత్రుల మాటలనుబట్టి దాడులపాలని ఉన్నట్లు తెలుస్తోందని వెంటనే వారిని బంధించి ప్రజలను రక్షించాలని కోరారు. అల్లర్లలో నష్టపోయిన వారికి ప్రభుత్వం పరిహారం చేయాలని అర్థించారు.

కానగల్లుండలి సభ్యుడు శ్రీ డి. సూర్య ప్రకాశ రెడ్డి జనతా సభ్యుడు పల్లిదార్జున శాస్త్రి పటాణ్ని సందర్శించారు. దుండగులు టపాలుడ్డు కూడా ఉపయోగించారని హిందువుల లక్ష్యంకే ఎక్కువ నష్టం కలిగిందని ఈ కథకం గురించి పోలీసు కేసులు పోలీసు స్పెషల్ బ్రాంచి వారు విచారించాలని అందుకే బంధువులను జరిగిందని ఈ సందర్భంగా ఆదేశమంతి అవాయకులను ఆదేశం చేసి అసలు నిజ వారిని పట్టడం ఆశ్చర్యంగా ఉందనిఅన్నారు. దీనిపై సంపూర్ణ న్యాయవిచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు చెప్పారు. ఇం పద్ధతుల్లో ఆదేశం చేయడంలో ప్రజ ప్రభుత్వం లైనారని అన్నారు. (స్వ. వి.)

నిజామాబాద్జిల్లాలో విద్యుత్ సిబ్బంది సమ్మె జయప్రదం

నిజామాబాదు, అక్టోబరు 22:
విద్యుత్శక్తి సిబ్బంది సమ్మె ఇక్కడ జయప్రదమైనదని నూటికి 95 మంది సమ్మెలో పాల్గొంటున్నారని సిబ్బంది సంఘం ప్రతినిధి ఒకరు ఇక్కడ చెప్పారు.

విద్యుత్శక్తి మండలి పిర్యాదుపై యూనియన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ రఘు పరిధి సభ్యులు అరెస్టు చేయిస్తున్నట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ పి. హనుమంతరెడ్డి చెప్పారు. ఈ అరెస్టును యూనియన్ ఖండించింది. (స్వ. వి.)

సిమెంటు అధికోత్పత్తికి సబ్సిడీ: ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, అక్టోబరు 22: గత మూడేండ్లలో గరిష్టస్థాయిలో పాదించిన ఉత్పత్తికి మించి కేంద్ర రైతు సౌకర్యక్రమ ఉత్పత్తి స్తోమతులో రరశాతానికి మించి— ఏది ఎక్కువయితే దానికి మించి— దేశంగా సిమెంటును ఉత్పత్తిచేసే ఫ్యాక్టరీల వారికి సబ్సిడీ యిచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయించింది.

సిమెంటు ఉత్పత్తిని పెంచేందుకు దీనితో పాటు ప్రభుత్వం మరికొన్ని నిర్ణయాలు తీసుకుంది. ప్రభుత్వరంగంలోని సిమెంటు ఫ్యాక్టరీల ఉత్పత్తిస్తోమతు విస్తరింపబడుతున్నది. ఉక్కు కర్మాగారాలలో లభించే మసిసురడి సిమెంటు ఉత్పత్తి చేసేందుకు 'స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా" పెద సిమెంటు కర్మాగారాలను వెంకట్పదలచింది. ఈ విషయాలు ప్రణాళికా శాఖ తాలూకు పార్లమెంటు సంప్రతింపుల సంఘ సమావేశాలకి తెలియజేయనైంది.

1982—83 లో 310 లక్షల టన్నుల సిమెంటు అవసరమని అంచనాచేయబడింది. 1977—78 లో 218.7 లక్షల టన్నులుగానున్న ఉత్పత్తి స్తోమతను 1982—83 నాటికి 350 లక్షల టన్నులకు పెంచాలనుకున్నారు.

వెనుకబడిన తరగతులకు మూడవసంఘం

చిక్మగళూరు, అక్టోబరు 22:
కేంద్ర ప్రభుత్వం కాకా కాలేల్కర్సంఘం మాదిరిలో వెనుకబడిన తరగతులకు తృతీయ సంఘాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు దేశీయ వ్యవహారాల సహాయ మంత్రి శ్రీ ఎస్. డి. పాటిల్ ప్రకటించారు.

ఆయన పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఈ సంఘం తాలూకు వివరాలు పార్లమెంటు శీతాకాలపు సమావేశంలో ప్రకటింపబడతాయని తెల్పారు.

సంఘాధ్యక్ష పదవికి ఎవరిని నియమించాలా అని ప్రభుత్వం ఆలోచిస్తున్నదని, ఈ పదవికి ప్రతిష్ఠకానికి చెందిన వ్యక్తి కూడా నియమింపబడవచ్చునని చెప్పారు.

మణిపూర్ మంత్రివర్గం విస్తరణ

ఇంఫాల్, అక్టోబరు 22: మణిపూర్ మంత్రివర్గంలో కొత్తగా ఇద్దరుమంత్రులు చేరడంతో మంత్రులుసంఖ్య 12 అయింది.

శాసనసభాపతి డా. ఎల్. చంద్రమణి సింగ్, శ్రీ హరోలాల్ తాంగ్జమ్‌లచే గవర్నర్ శ్రీ ఎల్. పి. సింగ్ నేడు ప్రమాణ స్వీకారం చేయించారు. మంత్రివర్గంలో చేరినందున సభాపతిపదవికి డా. చంద్రమణి సింగ్ రాజీనామా ఇచ్చారు. మంత్రివర్గంలో ఇప్పుడు 7 గురు కేబినెట్ మంత్రులు 5 మంది సహాయమంత్రులు ఉన్నారు.

ఢిల్లీ అశోక్ హోటల్‌కు మళ్లీ పేదల దండు

న్యూఢిల్లీ, అక్టోబరు 22
ప్రభుత్వరంగానికి చెందిన ఇక్కడి ఆడంబర స్థాయి అశోకా హోటల్‌లో మామూలుగా జరిగే వాణిజ్యం నేడు ఛిన్నాభిన్నమైన టీపార్టీ జరిగింది. ఈవిధంగా జరగటం ఈ మూడు వారాల్లో ఇది రెండవసారి.

రాజధాని పరిసరాలలోని పునరావాస కాలనీలలో నివసించే పేద కార్మికులు ఏడు బస్సులలో సుమారు 10—15 గంటల సమయంలో అశోకా హోటల్‌లో ప్రవేశించారు. "లోక్‌నాయక్ జయప్రకాశ్ జిందాబాద్", "డా. రామమనోహర్ లోహియా అమర్ రహే" అంటూ నినాదాలు కొడుతూ నినాదాలు చేస్తూ గార్డులను ఆశ్చర్యంలో ముంచివేసారు. చేతులు జరిగేలోపలనికి చేరారు.

ఇలా హోటల్‌లోనికి ప్రవేశించినవారిలో కొంతమంది సోఫాలలో మఖాసీను అయ్యారు. కొంతమంది గుండ్రంగా తిరిగే కుర్చీలలో కూలి అనుభవించారు. మిగిలిన వారు నేల మీద చతికిల బడ్డారు.

ఈ నేల కార్మికుల వాయులు సోఫా మీదకు ఎక్కి అతిథులకు "మీ తెమ్మని చెప్పాము. కొద్దిసేపట్లో మీకు టీ అయిపోతుంది" అని చెప్పారు. ఇది ప్రజల ప్రదేశమని, అందువలన సంబంధులవలె మీకు కూడా దీనిని అనుభవించే హక్కు ఉందని వారు తెలిపారు.

ప్రభుత్వ రంగానికి చెందిన ఈ హోటల్ తమ సొత్తు అని నాయకుడు చెప్పగా గుంపులో నున్న ఒక వ్యక్తి వర్గాల మధ్య ఇక్కడి మమ్మల్నులను మనం ఎంచికి పట్టుకు పోవాలనన్నాడు. వారి నాయకుడు మరలా కొంచెం సేపు ఆగిన తరువాత మనం కూడా ఇతర అతిథులవలనే టీకి డబ్బు చెల్లిద్దాం అని చెప్పాడు.

విదేశీ యాత్రికులు కళ్లు నిటారుకలియ కొని చూస్తుండగా కాసేపు వస్త్రాలు ధరించిన ఒక స్వామీజీ వేదికపైకి వచ్చి, తగిన సౌకర్యాలు లేక పేద ప్రజలు అలమటిస్తుండగా సంపన్నుల కోసం జనతా ప్రభుత్వం ఆడంబరమైన హోటళ్లను నిర్మించటాన్ని నిందించారు. పార్యాన రిజర్వేషన్ పేరు మీద ఢిల్లీ మెట్రోపాలిటన్ కౌన్సిల్ సభ్యులలోను, కొద్ది మంది నాయకుల లోను అనుసరించి వెళ్లారు.

అనేక మంది పోలీసు ఇన్స్పెక్టర్లు లోపలికి ప్రవేశించి పరిస్థితిని అదుపులోకి తీసుకుంటున్నప్పుడు హోటల్‌వారు తమకు టీ అందించటానికి నిరాకరించారని ఒక నాయకుడు చెప్పాడు.

ఇది ఇలా ఉండగా మరొక గుంపువారు నినాదాలు చేసుకుంటూ గోనెసంచితో వచ్చారు. ఉన్నాయాలు కొనసాగుతుండగా కడగల మరమరాలు తింటూ విన్నారు. 11 గంటలు కావస్తున్నదనగా నిరసన తెలపటం అయిపోయినట్లు నాయకులు ప్రకటించారు. ఎంత హడావుడిగా వచ్చారో అంత హడావుడిగా వారు హోటల్ నుంచి నిష్క్రమించారు. కాగితపు ముక్కలను, బీడీ ముక్కలను విడిచివెళ్లారు.

జనతాప్రభుత్వం తప్పుడు ఆరోపణలు

చిక్మగళూరులో ఇందిర ప్రచారం

చిక్మగళూరు, అక్టోబరు 22:
ఉత్తరాదినుండి వస్తు లుక్కడ నుండి లోకి నడుచు పోటీ చేస్తున్న శ్రీమతిగాంధిని గురించి యిక్కడి హోటళ్ళు నెమ్మదిగా మదింపు చేస్తున్నారు.

కరూర నుండి చిక్ మగళూరు వరకు జరిపిన పర్యటనలో ఆమె జనాన్ని చెప్పగానే ఆకర్షించారు. శ్రీమతిగాంధి సేవా అనే ఆశాభావంతో దారిపొడ్డు ప్రక్కల చేరిన జనం హర్షధ్వానాలు చేశారు. చేతులు వూపారు. స్త్రీలు చేతులు జోడించి భక్తి ప్రపత్తులతో ఆమెను దర్శనం చేసుకున్నారు. అయితే కొద్దిమోట్ల మాత్రమే యిలాంటి వారు కనిపించారు.

రోడ్డు ప్రక్కల జరిపిన సభలో శ్రీమతి గాంధి చెప్పేది వోటర్లు, వోటర్లు కానివారు నెమ్మదిగా విన్నారు.

శ్రీమతి గాంధి మాట్లాడిన కర్కుంద సభలో శ్రోతలు అంత పెద్ద ఉత్సాహం చూపలేదు. శ్రీమతి గాంధి అనుచరులు మాత్రమే ఆమె గెలుపు తథ్యమనే అంటున్నారు. పెద్ద మెజారిటీ కూడా వస్తుందంటున్నారు.

"నాదేవ, నా కుటుంబం మీద, పార్టీ సభ్యుని మీద జనతా ప్రభుత్వం తప్పుడు ఆరోపణలు చేస్తున్నది." అని శ్రీమతి గాంధి తమ ప్రసంగాలలో పార్టీపక్కా తీస్తూ వస్తున్నారు. అత్యవసర పరిస్థితిని సమర్థించారు. ప్రతిపక్షం వారు తాము అత్యవసర పరిస్థితిని విధించే వరకు పరిస్థితిని తీసుకు వచ్చారన్నారు.

శ్రీమతి గాంధీపై గల ఆరోపణలు అన్నీ వోటర్లకు తెలుసు. కొన్నివోట్ల పెద్దలు శ్రీమతి గాంధి తరపున ప్రచారం చేస్తుంటే వారి పిల్లలు జనతాపార్టీ అభ్యర్థి తరపున నని చేస్తున్నారు.

ఈ నియోజక వర్గంలో ఆమె యిందా మకుటం లేని మహారాణిగానే చలామణి అవుతున్నారని పి. టి. ఐ. విలేకరి వ్రాస్తున్నారు.

జనతా ప్రభుత్వాన్ని అదుపులో పెట్టక పోతే, ఎమర్జెన్సీలో ఎవరైతే భూములు, నివేశన స్థలాలు, ఇళ్లు పొందారో, అని పోతాయని, తాము అధికారములోవుండగా పేదల కోసమే ప్రణాళికలు, కార్యక్రమాలు అమలు జరిపామని ఆమె తమ ప్రసంగాలలో చెప్పారు.

కార్కల సభలో శ్రీ అర్స్ మాట్లాడుతుండగా కొందరు పిల్లికూతలు కూశారు.

స్వదేశానికి బిజూ తిరిగి రాక

న్యూఢిల్లీ, అక్టోబరు 22: కేంద్ర ఉక్కు, గనుల శాఖ మంత్రి శ్రీ బిజూ పట్నాయక్ 12 రోజులు విదేశాల్లో పర్యటించి ఈ ఉదయం స్వదేశానికి తిరిగివచ్చారు.

తమ ఈ విదేశ పర్యటన 'విజయవంతమైంది' అని ఆయన అన్నారు. దేశంలోని సమగ్ర ఉక్కు కర్మాగారాలను ఆధునీకరించడం గురించి తాము చర్చలు జరిపామన్నారు.

సంగ్రహ వార్తలు

నిజామాబాద్

స్థానిక శ్రీ కన్యకా పరమేశ్వరీ ఆలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా కవులను సత్కరించారు. తొలి రోజున జరిగిన సమావేశానికి దేవాలయ కమిటీ అధ్యక్షుడు శ్రీ పెండ్యాల వెంకటేశం గుప్త అధ్యక్షత వహించారు. శ్రీ ఎస్. లాజలింగం ముఖ్య అతిథిగా వచ్చారు. జిల్లా రచయితల సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ నంది శ్రీధరరావు, సభ కన్వీనర్ శ్రీపార్థి రాములు గుప్త సభలో ప్రసంగించారు. కార్యదర్శి శ్రీ కె. విశ్వనాథం గుప్త వందన సమర్పణ చేశారు.

జనగామ

"జనగామలో శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణ ధర్మకర్తల సంఘమునకు శ్రీ వేంకటేశ్వర భక్తమండలి వారిచే ఈ దిగువ సభ్యులను ఏకగ్రీవముగా నియమించబడారు.

సర్వశ్రీ చందా యాదగిరి, బుద్ధా గురవయ్య, తాటి బాలాజీ, రామిని వఫాకర్, ఎర్రం లక్ష్మీనారాయణ, నాగబుడ సుదర్శనం, అరుగుల సాయిరంగం."

వచ్చే ఏడాదిలోగా మంగళూరులో ఉక్కు కర్మాగారం

చిక్మగళూరు, అక్టోబరు 22:
ఏడాదికి 15 లక్షల టన్నుల ఉత్పాదక శక్తిగల పెద్ద ఉక్కు కర్మాగారం మంగళూరులో వచ్చే సంవత్సరం నాటికి— తయారు కాగలదని కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ జార్జి ఫెర్నాండెజ్ చెప్పారు.

చిక్ మగళూరు నియోజక వర్గంనుంచి జరుగుతున్న ఉపఎన్నికలో తమపార్టీ తరపున ఎన్నికల ప్రచారం జరుపటానికి గాను కరకల్ వెళ్లేముందు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఈ ఉక్కు కర్మాగారానికి సహాయం చేసే వారందరూ ఈ పథకానికి తుది మెరుగులు దిద్దుతున్నట్లు శ్రీ ఫెర్నాండెజ్ వివరించారు.

తుది దశలో ఏడాదికి 40 లక్షల టన్నుల ఉత్పాదక శక్తిగల ఈ ఉక్కు కర్మాగారం గురించి వివరాల తెలుసుకుంటూ ఇంతవరకు నాలుగు స్థలాలను చూశామని, అందులో రెండు తిరస్కరించ బడ్డాయని ఆయన తెలిపారు. ప్రస్తుతం నిర్మాణ స్థల పరిశీలన జరుగుతున్నదన్నారు.

సాంకేతికజ్ఞానాన్ని, ఆర్థిక సహాయాన్ని కోరుతూ, జాతీయ, అంతర్జాతీయ ఆర్థిక సంప్రదింపుల సంస్థలతో రాయబారాలు జరుపుతున్నట్లు శ్రీ ఫెర్నాండెజ్ చెప్పారు.

చిక్ మగళూరులో పెద్ద ఎత్తున వోట్ల కొనుగోలు: ఫెర్నాండెస్ ఆరోపణ

చిక్మగళూర్, అక్టోబరు 22:
మళ్లీ తాను అధికారంలోకి రాగలమనే ఆశాభావంతో శ్రీమతి ఇందిరా గాంధి ఎమర్జెన్సీని సమర్థించడాన్ని కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ జార్జి ఫెర్నాండెజ్ తీవ్రంగా విమర్శించారు.

శ్రీమతి గాంధి మానవ మాత్రురాలుకాదని దెయ్యమనీ ఆయన దుయ్యబట్టారు.

విలేకరులతో మాట్లాడుతూ చిక్ మగళూరు ఉప ఎన్నికలో "ధనశక్తి" ముఖ్య పాత్ర వహిస్తున్నదని ఆయన అంగీకరించారు. అయితే మాకు ఉమ్మడిగా వోట్లు కొని వేసేందుకు చేసే ప్రయత్నంలో జనతా పార్టీ యితరులతో పోటీ చేయదని, బహుశా కొంత కనీస మొత్తం ఖర్చు చేయవలసి వుంటుందని ఆయన అన్నారు.

కర్కల సభలో శ్రీమతి గాంధి ఎమర్జెన్సీని సమర్థించడాన్ని ప్రస్తావించి, శ్రీ ఫెర్నాండెజ్ ఉద్వేగంతో యిలా అన్నారు: "అందరినీ జెయిళ్లలో పెట్టడాన్ని ఆమె సమర్థిస్తుంది. జె. పి., మురార్జీ వంటి వారిని అరెస్టు చేయడాన్ని ఆమె సమర్థిస్తుంది. మాతృత్వాన్ని మానవత్వం చేస్తామని తెగిరించడాన్ని, మా పోరులోని చిత్తశుద్ధిని శంకించడాన్ని, మా పోరులోని చిత్తశుద్ధిని ఆమె సమర్థిస్తుంది. ఇవన్నీ న్యాయమేనంటుంది. ఎమర్జెన్సీ అంటే నాకు అర్థమవుతుంది. యిదే.

హోస్పేట ఉక్కు కర్మాగారం పథకాన్ని విరమించు కోవడాన్ని కాంగ్రెసు నాయకులు సమర్థిస్తున్నారు. హోస్పేట ఉక్కు కర్మాగారం స్థాపనకు శ్రీమతి గాంధి చేసిందేమిటో చెప్పమనండి. ఈ ఫ్యాక్టరీ శంఖుస్థాపన చేసిన తరువాత శ్రీమతి గాంధి మూడేండ్లపాటు సాధ్యాసాధ్యాల నివేదిక కోసం వేచివున్నారు. ఆమె ఏడేండ్ల పాలనలో 5 ఏండ్లు ప్రధానిగాను, రెండేండ్ల నియంతగాను పరిపాలించారు. పునాదిరాయిన్నా కాకులు కూర్చున్నవే. అలా ఆమె ఎందుకు కానిచ్చారు?

"ఉక్కు ఫ్యాక్టరీ పథకానికి జరిగిన హాని ఏమీలేదు. ఇప్పుడు మా ప్రభుత్వం వుంది. ఆమె ఎలా అబద్ధాలు చెప్పి, కర్ణాటక ప్రజలను ఎలా అవివేకులను చేస్తున్నదీ మాకు తెలుసు.

"నన్ను కొందరు "భిక్షాధిపతిగా" అభివర్ణించడాన్ని ప్రశంసగా నేను తీసుకుంటున్నాను. పాదయాత్రలో రు. 12 వేల సేకరించాము. పదిహేనువేలు, రు. 20 చొప్పున విరాళాలు వచ్చాయి.

"ప్రజలను కలుసుకోవడమే నా ఎన్నికల ప్రచార పద్ధతి. శ్రీమతి గాంధి తన పెంట 40 కార్లతో ప్రచారం సాగిస్తున్నారు. పోలీసు రక్షణ పెట్టుకున్నారు. ఆమె ప్రచారానికి, నా ప్రచారానికి తేడా ఉంటే."

వచ్చే ఏడాదిలోగా మంగళూరులో ఉక్కు కర్మాగారం

చిక్మగళూరు, అక్టోబరు 22:
ఏడాదికి 15 లక్షల టన్నుల ఉత్పాదక శక్తిగల పెద్ద ఉక్కు కర్మాగారం మంగళూరులో వచ్చే సంవత్సరం నాటికి— తయారు కాగలదని కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ జార్జి ఫెర్నాండెజ్ చెప్పారు.

చిక్ మగళూర్ నియోజక వర్గంనుంచి జరుగుతున్న ఉపఎన్నికలో తమపార్టీ తరపున ఎన్నికల ప్రచారం జరుపటానికి గాను కరకల్ వెళ్లేముందు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఈ ఉక్కు కర్మాగారానికి సహాయం చేసే వారందరూ ఈ పథకానికి తుది మెరుగులు దిద్దుతున్నట్లు శ్రీ ఫెర్నాండెజ్ వివరించారు.

తుది దశలో ఏడాదికి 40 లక్షల టన్నుల ఉత్పాదక శక్తిగల ఈ ఉక్కు కర్మాగారం గురించి వివరాల తెలుసుకుంటూ ఇంతవరకు నాలుగు స్థలాలను చూశామని, అందులో రెండు తిరస్కరించ బడ్డాయని ఆయన తెలిపారు. ప్రస్తుతం నిర్మాణ స్థల పరిశీలన జరుగుతున్నదన్నారు.

సాంకేతికజ్ఞానాన్ని, ఆర్థిక సహాయాన్ని కోరుతూ, జాతీయ, అంతర్జాతీయ ఆర్థిక సంప్రదింపుల సంస్థలతో రాయబారాలు జరుపుతున్నట్లు శ్రీ ఫెర్నాండెజ్ చెప్పారు.

స్పీకర్ల మృతి పట్ల సంతాపం

జయపూర్, అక్టోబరు 22:
లోక్‌సభ మాజీ స్పీకరు శ్రీ ఎం. అనంతశయనం అయ్యంగార్, ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకరు శ్రీ నీలం సంజీవరెడ్డి, ఆంధ్రప్రదేశ్ శాసనమండలి మాజీ అధ్యక్షులు శ్రీ ఎస్. వెంకట సుబ్బయ్య, ఉత్తర ప్రదేశ్ విధానసభ మాజీ స్పీకరు శ్రీ నరసింహన్ మృతిపట్ల శాసనసభల సభ్యులు రెండు రోజుల సమావేశంలో సంతాపాన్ని ప్రకటించారు.

ఈ సమావేశం సంతాప తీర్మానాలను ఆమోదించి, రెండు నిముషాల పేపు మౌనం పాటించింది.

మహబూబ్‌నగర్ జిల్లాలో సమగ్రగ్రామీణాభివృద్ధి పథకం

హైదరాబాదు, అక్టోబరు 22:
మహబూబ్‌నగర్ జిల్లాలో సమగ్ర గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల క్రింద ఈ రబీ సీజనులో చిన్న, సన్నకారు రైతులకు 30 లక్షల రూపాయల ఋణాల నిస్తున్నట్లు జిల్లా వ్యవసాయశాఖ డిప్యూటీ డైరక్టర్ శ్రీ ఎస్. డి. ఎ. రాజా తెలియజేశారు. ఈ ఋణాలలో ఎకరాకు రు. 270 లు చొప్పున వేరుసెనగకు, రు. 325 లు చొప్పున వరి కంటకు ఇస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

సమగ్ర గ్రామీణాభివృద్ధి పథకాన్ని వివరిస్తూ ఈ కార్యక్రమాన్ని అమలుపరచేందుకు వరి పంచాయతీలను ఎంపికచేసే అందులో పంచాయితీకి 50 ప్రదర్శనక్షేత్రాలు వంతున 500 ప్రదర్శన క్షేత్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. దీనివల్ల పేద, చిన్న, సన్నకారు రైతుల కెంతో ప్రయోజనం చేకూర గలదు. ఈ రబీసీజనులో నాల్గు వేల ఎకరాలలో వేరుశనగ, వెయి ఎకరాలలో గోధుమ, నాల్గు వేల ఎకరాలలో వరి సంపంచేందుకు ఆ జిల్లాలో కృషి చేస్తారు.

రష్యాచే భూగర్భంలో అణు పరీక్ష

ఉప్సలా (డెన్మార్క్), అక్టోబరు 22:
ఉత్తర యూరప్ పర్వత ప్రాంతంలో సోవియట్ యూనియన్ పంగనిహారంనాడు భూగర్భ అణుపరీక్ష జరిపినట్లు ఉప్సలా భూప్రకంపన పరీక్షా కేంద్రం ప్రకటించింది.

గిరిజనాభ్యున్నతికోసం నీటిపారుదల పనులకు 20 వేల టన్నుల గోధుమ

భద్రాచలం, అక్టోబరు 22: గిరిజనుల అభివృద్ధికై శ్రీకాకుళం, విశాఖపట్నం, పశ్చిమగోదావరి, ఖమ్మం, అదిలాబాదు గిరిజన ప్రాంతాలలోని లక్షఎకరాలకు నీటిపారుదల సౌకర్యం కల్పించటానికి పనికి ఆహారం పథకం కింద ఈ ఏడాది దాదాపు 20 వేల టన్నుల గోధుమను విడుదలచేసినట్లు చిన్నతరహా నీటిపారుదలశాఖమంత్రి శ్రీ సి. దాసు చెప్పారు.

ఈ పథకాలన్నీ 1979 ఆఖరులోగా చేయబడతాయని ఆయన తెలిపారు. ఖమ్మం జిల్లాలో 50 వేల ఎకరాలకు నీటి పారుదల సౌకర్యం కల్పించటానికిగాను రు. 4.75 లక్షలతో 58 చెరువు పథకాలను చేపట్టబడినట్లు తెలిసినట్లు ఈ పథకాలు 30 వేల ఎకరాలకు నీటి పారుదల సౌకర్యం కల్పించటానికిగాను రు. 4.75 లక్షలతో 58 చెరువు పథకాలను చేపట్టబడినట్లు తెలిసినట్లు ఇప్పటికే 30 పథకాలు పూర్తి అయ్యాయని ఈఏడాది సుమారు 21 వేల ఎకరాలకు నీటిపారుదల సౌకర్యం కల్పించామని మంత్రి సి. దాసు అన్నారు.

భద్రాచలం తాలూకాలోని పెదబండిరేవు గ్రామానికి సమీపానగల ముసురువాగు మంచినీటిని తెలంగాణా స్టాన్లింగ్ అభివృద్ధి కమిటి చైర్మన్ శ్రీ ఎ. ఆనంతరెడ్డి విడుదల చేశారు. గిరిజన, బడుగు వర్గాల ప్రజలకు సహాయం చేసేందుకు నీటి పారుదల పథకాలు ఖమ్మం జిల్లాలో చేపట్టబడతాయని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.

తొలుత జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షులు శ్రీ ఆర్. భువనసుందర్‌రెడ్డి అతిథులకు స్వాగతం పలికారు. చీఫ్ ఇంజనీరు శ్రీ టి.కె. మోహనరావు, శ్రీయుతులు ఎస్. గోపాలరావు, టి. సంపత్కుమారయ్య ప్రభృతులు ప్రసంగించారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ పార్థసారథి వందన సమర్పణ చేశారు. (స్వ. వి.)

రాయదుర్గంలో 28నుంచి యువకుల సత్యాగ్రహం

రాయదుర్గం, అక్టోబరు 22 దక్షిణ మధ్య రైల్వే రాయదుర్గం—బల్లారి బ్రాంచి రైలుమార్గాన్ని తీసివేయకుండా 28 నుంచి సత్యాగ్రహంచేయాలని యువజనుల తీక్కడ నిశ్చయించుకున్నారు.

ఈ రైలుమార్గం ఇక్కడి ప్రజల న్యాయానికి, ప్రయాణికులకు చాలా ముఖ్యమైన జీవనాడివంటిదని పేర్కొన్నారు.

ఆదివారం జాక్‌పాట్ కారీడ్ వోవర్

హైదరాబాదు, అక్టోబరు 22:
ఆదివారం ఇక్కడ జరిగిన రేసులలో ఈ క్రింది గుర్రాలు గెలిచాయి.

1 వ రేసు : 1 చెరూకీ—కరన్‌సింగ్. 2 డిక్టేటర్—పి. ఇడి, 3 డాంట్‌బిస్—సమర్‌సింగ్. ఆల్యాబ్బు హల్గొనలేదు.

విన్: రూ. 5, ప్లేసులు: రు. 5, పార్ట్‌కార్డ్: రు. 6, క్వినెలా: రు. 5.

2వ రేసు: 1. డుక్‌తర్—ఇ—ఖ్‌ప్రిబాబ్ దీపక్, 2.డిస్టైన్‌స్ట్రిక్—కరన్‌సింగ్, రాబిన్ సన్ క్రూసో—మహ్మద్ దస్తగిర్. 4. లిగర్ బర్డ్—సమర్‌సింగ్.

విన్: రు 24, ప్లేసులు రు 9, రు 7 పార్‌కార్డ్: రు. 30, క్వినెలా: రు. 9.

3 వ రేసు : 1. సిల్వర్ క్రేస్—ఉదేష్ 2. విన్నింగ్ కెవెలియర్—జ్ఞపాల్‌సింగ్ 3. బోనిఫ్రెజ్—యూనాసఖాన్, 4. స్కైయింగ్ లోబిన్‌హార్—సమర్‌సింగ్.

విన్: రు. 180, ప్లేసులు: రు. 18, రు. 10, రు. 8. పార్‌కార్డ్: రు. 953, క్వినెలా: రు. 284.

4 వ రేసు: 1. దయినారా—పి. ఇడి. 2. లిటిల్ ఎంపరర్—ఆనన్. 3. స్ట్రిక్ అప్ పార్టనర్—పూనాజ, 4. ఉత్తరాపెడ—టి. విజయన్.

విన్: రు. 20, ప్లేసులు రు. 9, రు. 8, రు. 16. పార్‌కార్డ్: రు. 41, క్వినెలా: రు. 17.

5 వ రేసు: 1. భాగ్యలక్ష్మి—అప్పద్, 2. మేజిక్ లవ్—సమర్‌సింగ్,3. ఆర్తీ—పీరమణి, 4. అపర్ బోయ్—ఫ్రెగ్రేడో.

విన్: రు. 21, ప్లేసులు: రు. 6, రు. 6, రు. 6. పార్‌కార్డ్: రు.47, క్వినెలా: రు. 17.

6 వ రేసు : 1. స్ట్రీట్ మెలోడీ—దీపక్. 2. ప్రిన్స్ ప్రశాంత్—సమర్‌సింగ్, 3. జరీబా—మహ్మద్ దస్తగిర్, 4. అనారి—కె. దయాల్.

విన్: రు 24, ప్లేసులు: రు. 13, రు. 21, రు. 17, పార్‌కార్డ్: రు. 304, క్వినెలా: రు. 162.

7 వ రేసు : 1. ప్రిన్సెస్ అప్ పిప్పిన్స్—దీపక్, 2. కాష్మిక్ ప్యూరీ—యూనాసఖాన్, 3. పెర్షాక్—మహ్మద్ దస్తగిర్. 4. కింగ్ మెలోడీ—విజయన్.

విన్: రు. 15, ప్లేసులు: రు8. , రు.10, రు. 9. పార్‌కార్డ్: రు. 107, క్వినెలా: 81.

మొదటి తనాలా: రు. 224—108 టిక్కెట్లు.

2 వ తనాలా: రు. 1744—12 టిక్కెట్లు.

3 వ తనాలా: రు.982—20టిక్కెట్లు.

ట్రిబుల్ : రు. 205—229టిక్కెట్లు.

జాక్‌పాట్: రు. 1,00,087 కారీడ్ వోవర్.

జాక్‌పాట్ కన్సోలేషన్—రు. 10,723 4 టిక్కెట్లు.

దూరదర్శన్ కార్యక్రమం పొడిగింపు

హైదరాబాదు, అక్టోబరు 22:
హైదరాబాదు దూరదర్శన్ కేంద్రం పనిచేయడం ప్రారంభించి రేపటికి ఏడాది పూర్తి అవుతుంది. ఆ సందర్భంగా దూరదర్శన్ కార్యక్రమాలు రాత్రి 10.30 దాకా పొడిగించారు.

తెర తొలగింది, కొత్త కిరణం—దూరదర్శన్‌పై పాట, మీనవలో—అనే దూరదర్శన్ సమీక్ష, వివిధ కార్యక్రమాలనుంచి కొన్ని భాగాలు, టి. వి. సంబరం, కామెడీ కథ (ఫిల్మ్) మున్నగు కార్యక్రమాలు ప్రసారం చేస్తారు.

ఐరోపాకు ఇతోధికంగా భారత్ వస్త్రాల ఎగుమతులు

న్యూఢిల్లీ, అక్టోబరు 22:
1979 లో భారతదేశపుండి ఇ. ఇ. సి. (ఐరోపా) దేశాలకు వస్త్రాల ఎగుమతులు బాగా పెరిగే అవకాశా లున్నాయి.

ఇ.ఇ.సి. దేశాలు ప్రాథమ్యతల పద్ధతిని పునర్విర్ణయించబడలనినందున, వర్ధమాన దేశాలనుండి వస్త్రాల దిగుమతులను రెండింతలుచేసుకోదలచినందున ఈ అవకాశాలు కనిపిస్తున్నాయి.

1978 లో 84 వేల టన్నుల జనుము దిగుమతిచేసుకోగా 1979 లో 140 వేల టన్నుల వస్త్రాలను ఇ. సి. సి. దేశాలు దిగుమతిచేసుకోగలవాయి. వీటిపై సుంకము వుండదు.

కలకత్తా, అక్టోబరు 22:
గంగారామ్‌పూర్‌లోని భారత జనుము కార్పొరేషన్ గోదాములలో నిల్వ ఉన్న రు. 10 లక్షల విలువగల జనుము అగ్ని ప్రమాదంలో బూడిదైపోయింది.

గంగారామ్‌పూర్ పశ్చిమ దినాజిపూర్ జిల్లాలో ఉంది.

జాంబియాపై రొడీషియా దాడి: 1500

చేతి వృత్తులవారికి కూడా సబ్సిడీ: మంత్రి చౌదరి సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 22:

రైతులకు, చేనేత పనివారికి ఇస్తున్న సంగానే చేతి వృత్తుల వారికి కూడా సబ్సిడీ ఇచ్చి హస్తకళలను అభివృద్ధిపరచాలని రాష్ట్ర ఉపశ్రమ మిల్లుల శాఖ మంత్రి శ్రీ పి. వి. చౌదరి సూచించారు.

అఖిల భారత హస్తకళల బోర్డువిభాగం చేసిన ఆంధ్రప్రదేశ్ హస్తకళల ప్రదర్శనకు విన్న సాయంత్రం ఇక్కడ గన్‌పౌండ్రీలో చౌదరి ప్రారంభోత్సవం చేశారు.

రాష్ట్ర పరిశ్రమల శాఖ డెవలప్‌మెంట్ కమిషనర్ శ్రీ వి. పి. రామారావు ఈ సందర్భంగా జరిగిన సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ చౌదరి తమ ప్రసంగాన్ని కొనసాగిస్తూ, హస్తకళలు చేసే వారికి మూలధనం సమకూర్చే సదుపాయాన్ని ఎక్కువ మందికి ఆ కళలలో శిక్షణ ఇచ్చేందుకుశిక్షణా కేంద్రాలను అభివృద్ధి చెయ్యాలనీ, వారు చేసిన వస్తువులకు వెంటనే అమ్మకం సదుపాయాలను సమకూర్చాలనీ, ఈ విషయాలలో లాభ నష్టాలలో నిమిత్తం లేకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారికి ఉదారంగా ప్రోత్సాహాన్ని కల్పించాలని అన్నారు.

మన దేశ అవసరాన్ని, కీర్తి ప్రతిష్ఠలను పాశ్చాత్య దేశాలలో ప్రదర్శించేందుకు హస్తకళలు ఎంతైనా తోడ్పడతాయనీ, వీటికి ప్రభుత్వం ప్రోత్సాహం ఇవ్వకపోతే ఆ కళలు అభివృద్ధి చెందకుండా పోయే ప్రమాదం కూడా ఉందని శ్రీ చౌదరి పేర్కొన్నారు.

రాష్ట్రంలోని వివిధ ప్రదేశాలలో తయారు చేసిన అనేక రకాల చేతితో తయారైన వస్తువులను ఈ ప్రదర్శనలో ప్రదర్శించడం జరిగింది.

శ్రీ రామారావు ప్రసంగిస్తూ, వచ్చే నాలుగైదు సంవత్సరాలలో మన దేశం నుండి రు. 500 కోట్ల విలువగల చేతితో తయారైన వస్తువులను విదేశాలకు ఎగుమతి చేయాలని కేంద్ర ప్రభుత్వం ఉద్దేశించిన దన్నారు. హస్తకళలను అభివృద్ధి చెయ్యడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక ప్రోత్సాహాలు కల్పించాలన్నారు. చేతితో తయారైన వస్తువులకు మార్కెటింగ్ సమస్య తీర్చ గలిగితే చేతివృత్తుల వారికి రుణాలు ఇవ్వడానికి రిజర్వు బ్యాంకు సంసిద్ధతను వ్యక్తం చేసిందని ఆయన చెప్పారు.

వరంగల్‌లోని హాండ్‌క్రాఫ్ట్స్ మార్కెటింగ్ సెంటర్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ రామయ్య అతిథులకు స్వాగతం చెప్పారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ మేనేజర్ శ్రీ బాల కోటయ్య అభినందనలు తెలియ జేశారు.

లాల్‌బహదూర్ స్టేడియంలో పాకిస్తాని గాయకురాలు 'మున్నీబేగం సంగీతవిభావరి' ప్రారంభించినప్పుడు పోలీస్ కమిషనరు శ్రీ పి. వి. పవిత్రన్ ప్రసంగించినప్పటి చిత్రం. శ్రీటి.సుబ్బరామిరెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీ తాజమహల్ హుస్సేన్ ప్రదాన అతిథిగా పాల్గొన్నారు

శాసన సభలు ప్రయోజనాత్మకంగా వ్యవహరించాలి: హెగడే ఉద్ఘాటన

జయపూరు, అక్టోబరు 22:

దేశంలోని శాసనసభలు మరింత ప్రయోజనాత్మకమయిన విధంగా వ్యవహరించాలని లోక్‌సభ సభాపతి శ్రీ హెగడే సూచించారు. ఈ శాసన సభలు కేవలం పరస్పరం దుమ్మెత్తి పోసుకునేందుకు వేదికలుగా మారరా దన్నారు.

సభావతుల సమావేశంలో మాట్లాడుతూ శాసన సభా నిబంధనలు, వ్యవహార నిర్వహణ సూత్రాలు ప్రజల పట్ల శాసన సభ్యులు తమ బాధ్యతలను గుర్తించి నిర్వహించేవిగా వుండాలని కోరారు. ఇంకా ఇలా అన్నారు

"ఉత్తమ మయిన పద్ధతులు విధానాలు గురించిన అన్వేషణ సాగాలి. సభ్యులు అతి ముఖ్యమయిన విషయాలను సభవారి ఎదుటకు తెచ్చి పరిపాలనలోని లోపాలను దిద్దడాటు చేయించడానికి తగిన అవకాశాలు కల్పించబడాలి. శాసన సభల ఆధిపత్యం, వాటిద్వారా ప్రజల సార్వభౌమాధికారం నిలబెట్ట వలసి వున్నది. గత సమావేశం జరిగే సమయానికి దేశం బాధా కరమయిన పరిస్థితి నుంచి బయట పడింది. ఆ కారుమేఘాలు తొలగిపోయాయి. ప్రజలు తిరిగి తమ స్వాతంత్ర్యం సాధించుకోగలిగారు. గత ఏడాది కాలంలో జరిగిన సంఘటనల పట్ల వివారం, సంతృప్తి రెండూ కూడా కలుగవచ్చని భావించ బడుతున్నది. అత్యాచారాల వలన కలిగిన హానిని తొలగించడానికి, రాజకీయ జీవనంలో చట్టం యొక్క ఆధిపత్యం, పున: ప్రతిష్ఠించడానికి గట్టి చర్యలు గైకొన బడడం సంతృప్తి కలిగించే విషయం. అయితే అన్ని పరిణామాలు సంతృప్తి కరమని చెప్ప లేములేదు. ప్రజాస్వామ్యం అనేది అంకెల గారడీ కాదు. ఉద్రిక్తతలతో కాలక్షేపం చేయించడమూ కాదు. నియమ నిబంధనలతో కూడిన రాజకీయ వ్యవస్థలోనే ప్రజాస్వామ్య వ్యవస్థ నిలుచగలదు. జాతీయ జీవన వాహినిలో కీలకమయిన స్థానం సామాన్యులకు లభించాలి. దీర్ఘకాలం వారు ఆశలతో వేచిఉండ లేరు. ఈ సత్యాన్ని మనం గ్రహించ లేనట్లయితే ప్రజాస్వామ్య సూత్రాల విలువలు నిరుపయోగమై పోతాయి."

"శాసన సభలలో అల్లరి, ఆగడం సాగడం విచారించ దగిన విషయం. భిన్న వర్గాల" పార్టీల సభ్యులు తమ తమ భావాలను స్వేచ్ఛగా వ్యక్తం చేయవచ్చు గాని వింత్రోధులుగా బలా బలాలు తేల్చుకునే పద్ధతిలో వ్యవహరించ కూడదు. న్యాయమయిన హద్దులు దాటి పోరాదు. అలా మితిమీరి ప్రవర్తిస్తే సభ గౌరవ మర్యాదలకు భంగం కలుగుతుంది. ప్రజల దృష్టిలో ఈ సభలు చులకన అయిపోతాయి. ఈ విషయమై నేను తరచూ హెచ్చరిస్తూనే వున్నాను."

"లోక్‌సభ నిబంధనల సంఘం ప్రశ్నోత్తరాల సమయం ఇంకా హుషారుగాను, చురుకుగాను వుండడానికి వీలుగా కొన్ని ప్రతిపాదనలను పరిశీలిస్తున్నది. సభ్యుల ధిక్కార వ్యాఖ్యలను కొట్టివేయించడం అవసరమవుతున్న సందర్భాలు వున్నాయి. కాని సభానిర్వహణ సాఫీగా జరగాలంటే ఆ శక్తి సభాధ్యక్షులకే వుంటుంది. వారు తమ అధికారాలను ఉపయోగించుకోక తప్పదు."

84 పట్టణాలలో మురికివాడల నిర్మూలనకు రు. 250 లక్షలు

తిరుపతి, అక్టోబరు 22

రాష్ట్రంలోని 84 పురపాలక సంఘ ప్రాంతాలలోను మురికివాడల నిర్మూలనకు రు. 250 లక్షలు కేటాయించబడిందని స్థానిక సంస్థల శాఖామంత్రి శ్రీ వడ్డే నాగేశ్వరరావు విలేఖరులకు తెలిపారు. కొద్దిపాటి పెద్దపురపాలక సంఘాలకు మాత్రమే కేంద్రం ఋణసహాయం ఇస్తూ వచ్చిందని, ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం అధికారానికి రాగానే పెద్దఎత్తున మురికివాడల నిర్మూలన కార్యక్రమం చేపట్టిందని చెప్పారు. అన్ని పురపాలక సంఘాలు ప్రతిపాదనలు పంపాయని, తిరుపతి పురపాలక సంఘం రు. 9 లక్షల ఖర్చుకు ప్రతిపాదనలు అందజేసిందని వెల్లడించారు.

ప్రజారోగ్య మాపరం చెందంగు ఇంజనీరు వెంట రాగా మంత్రి కల్యాణి డాం సమీపాన కొన్ని స్థలాలను సందర్శించారు. అక్కడ తరచు గొట్టపుమార్గాలు విచ్ఛేదనై నీరు కలుషితమై పోతోందని ప్రజలు ఫిర్యాదులు చేసి వున్నారు. మంత్రి వెంటనే 3 వేల అ. మేర డ్రాప్డికేట్ గొట్టపు మార్గం నిర్మాణానికి ఆదేశాలు ఇచ్చారు. ఇందుకు రు. 25 వేలు ఖర్చవుతుంది. మాజీ చెయిర్మన్ శ్రీ పి. మునిరెడ్డి ప్రజారోగ్యశాఖ సక్రమంగా గట్టాలు వేయక పోవడం వలనే మధ్యలో పగుళ్లు ఏర్పడుతున్నవని చెప్పారు. కల్యాణి నీటిసరఫరా పథకాన్ని కేవస్థానమే చేపట్టాలని సూచించారు. ఈ విషయం వెంటనే పరిశీలిస్తామని మంత్రి వాగ్దానం చేశారు. (స్వ. వి.)

నిజామాబాదులో విద్యుత్ సిబ్బంది సమ్మె

నిజామాబాద్, అక్టోబరు 22: నిజామాబాద్ విద్యుచ్ఛక్తి సిబ్బంది ఇక్కడ 13 నుంచి సమ్మె సాగిస్తున్నారు. విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. 19 తేదీన పట్టణానికి మాత్రం విద్యుత్ సరఫరా అయింది.

సిబ్బంది సంఘం కార్యదర్శి శ్రీ గంగాధర్ సంయుక్త కార్యదర్శి శ్రీ సురేంద్రరెడ్డి ఒక ప్రకటనలో ప్రజలకు విద్యుత్కండలి తప్పు సమాచారం ఇస్తోందని ఆరోపించారు. వేరొకచోట పెంపుదల తాము కోరలేదని అడనపు సిబ్బంది నియామకాన్నే కోరామని వివరించారు. ప్రజల సానుభూతి అర్థించారు. (స్వ. వి.)

కళాశాలల్లో వృత్తి విద్య కోర్సులు: విద్యామంత్రి వెల్లడి

హైదరాబాదు, అక్టోబరు 22:

కళాశాలల్లో వృత్తివిద్యాకోర్సులు ప్రారంభించడానికి పథకం సిద్ధమయిందని విద్యా మంత్రి శ్రీ భవనం వెంకట్రామరెడ్డి వెల్లడించారు. కళాశాలను వదలివెళ్లే నాటికి విద్యార్థులు స్వశక్తిపై నిలువగలిగే అవకాశం కల్పించడమే ఈ కోర్సుల లక్ష్యమని వివరించారు.

ప్రగతి మహావిద్యాలయ డిగ్రీ మరియు జూనియరు కళాశాలల విద్యార్థి సంఘాలకు మంత్రి 17వ తేదీన ప్రారంభోత్సవం గావించారు. ప్రిన్సిపాలు శ్రీ వేదాచలం ముఖ్యఅతిథిని పరిచయం చేస్తూ కళాశాలలవిద్యార్థి యూనియన్ ప్రగతి, విస్తరణగురించి వివరంగా చెప్పారు. విద్యారంగంలోను, ఇతర కార్యకలాపాలలోను కూడా కళాశాల బాగా ముందంజ వేసిందని తెల్పినారు. ప్రస్తుతం 900 మంది విద్యార్థులు కలరని పేర్కొన్నారు. డిగ్రీకళాశాల విద్యార్థి యూనియన్ అధ్యక్షులు శ్రీ కె. భగవాన్‌దాస్ స్వాగతమిచ్చారు. యూనియన్ కార్యవర్గ సభ్యులచే ముఖ్యఅతిథి ప్రదాన స్వీకారం చేయించారు. రెండు కళాశాలల యూనియన్ కార్యదర్శులు నివేదికలు చదివారు.

మంత్రి ప్రారంభంచేస్తూ విద్యాసంస్థలలో విద్యార్థి యూనియన్ ప్రాముఖ్యం ప్రస్తావించారు. విద్యార్థి యూనియన్ ప్రతినిధులు ముందుకు వచ్చి మేలురకం విద్యావ్యవస్థను రూపొందించడంలో సహకరించగలరన్న ఆశను వ్యక్తం చేశారు. గుజరాతీ ప్రగతి సమాజ అధ్యక్షులు శ్రీ ధనజీ లఖంసేశాలా అధ్యక్షత వహిస్తూ విద్యార్థులకు ఇతోధిక సౌకర్యాల కల్పన జరుగగలదన్నారు.

సాంస్కృతిక ప్రదర్శనలతో కార్యక్రమం ముగిసింది.

"ఇందిరకు అక్కడ పరిస్థితి అంత సులువుగా లేదు"

న్యూఢిల్లీ, అక్టోబరు 22:

శ్రీమతి ఇందిరాగాంధికి అక్కడ పరిస్థితి అంత సులువుగాలేదని, జనతాపార్టీ అభ్యర్థికి, ఆమెకు మధ్య గట్టి పోటీ ఉండగలదు అనే స్పష్టమైన అభిప్రాయంతో చిక్కమగళూరు నుంచి జనతాపార్టీ అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర్ నిన్న యిక్కడకు తిరిగి వచ్చారు.

ఢిల్లీలో ఒక వ్యక్తి చెప్పిన విషయానికి, అక్కడి వాతావరణానికి చాలా భేదం ఉందని పత్రికా విలేఖరులతో జరిపిన ఇష్టాగోష్ఠిలో ఆయన అన్నారు. స్థానిక జనతా కార్యకర్తలు భయపడటంలేదని, తమ అభ్యర్థి విజయం నట్లు వారికి విశ్వాసం ఉందని శ్రీ చంద్రశేఖర్ విలేఖరులకు తెలిపారు.

జనతా విధానాలపై ఇందిర విమర్శ

ముదిగెరె, అక్టోబరు 22

కేంద్రంలోని జనతా ప్రభుత్వం అనుసరిస్తున్న విదేశీ విధానాలు, దేశీయ విధానాలు దేశ స్వాతంత్ర్యమును బలహీన పరుస్తున్నాయని కాంగ్రెసు (ఐ) అధ్యక్షులు శ్రీమతి ఇందిరా గాంధి విమర్శించారు.

లోక్‌సభకు ఎన్నికయితే పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులుగా వుంటారా? లేక లోక్ సభలో ప్రతిపక్ష నాయకులుగా వుంటారా? అని ఒక విలేఖరి అడుగగా సమాధానం చెప్పేందుకు ఆమె నిరాకరించారు.

తాము లోక్‌సభకు ఎన్నికయితే మళ్ళీ అది రాజకీయపార్టీల ఏకీకరణకు దారి తీస్తుందన్న సూచనను కూడా ఆమె తిరస్కరించారు.

ఇందిర, బహ్మానందరెడ్డికి బర్మన్ కమిషన్ సమన్లు

అగర్తలా, అక్టోబరు 22:

బర్మన్ కమిషన్ మాజీ ప్రధాని శ్రీమతి గాంధికి, మాజీ హోంమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డికి నవంబరు రెండవ తేదీన హాజరు కావలసిందిగా సమన్లు పంపింది.

ఒరిస్సా హైకోర్టు రిటైర్డ్ ప్రధాన న్యాయమూర్తి శ్రీ యస్ డి. బర్మన్ అధ్యక్షతన ఉన్న ఈ కమిషన్‌ను షా కమిషన్ పరిధిలోకి రాని నేరాల విచారణకు అస్సాం ప్రభుత్వం నియమించింది.

మెదక్ జిల్లాలో 100 వయోజన విద్యా కేంద్రాలు

సిద్ధిపేట, అక్టోబరు 22:

సిద్ధిపేట నెహ్రూ యువక్ కేంద్రం మెదక్ జిల్లాలో వయోజన విద్యాస్వాస్థ్యానికై 100 వయోజన విద్యా కేంద్రములు ఏర్పాటు చేశారు. పటాన్‌చెరు, నరసాపూర్, సమితిలో అదనంగా 50 కేంద్రాలువిర్పాటు చేయగలమని నెహ్రూ యువక్ కేంద్రంవారు తెలిపారు. వయోజన విద్యా కేంద్రములను నడుపడానికి 40 మందికి శిక్షణ కూడా ఇచ్చారు. జహీరాబాద్, సిద్ధిపేటలలో జాతీయసేవా బచ్చిక బటులను నియమించారు. వయోజన విద్యా స్వాస్థ్యానికై 150 మంది యువకులకు శిక్షణ ఇస్తారు. జిల్లాలోని యూత్ క్లబ్‌లు కూడా వయోజన విద్యావ్యాప్తి కార్యక్రమాలు చేపట్టారు

సిటిజన్ క్లబ్బు చే 12 దుకాణముల నిర్మాణము

స్థానిక సిటిజన్ క్లబ్బువారు స్థానిక గాంధీ చౌక్‌తో సుమారు 25 వేల ఖర్చుతో నిర్మిస్తున్న భవన నిర్మాణానికి క్లబ్బు అధ్యక్షులు ఆర్. డి. వో. శ్రీ బి. రాజలింగం శంఖుస్థాపన చేశారు, ఈ కార్యక్రమానికి క్లబ్బు సభ్యులు, పురప్రముఖులు క్లబ్బుకార్యదర్శి శ్రీ టి. రాజయ్య, సంయుక్త కార్యదర్శి శ్రీ టి. సంప్రకాశ్, సూపర్ బజార్ అధ్యక్షులు హాజరయ్యారు.

దుట్కా జూదరుల అరెస్టు

అనంతపురం, అక్టోబరు 22:

అనంతపురం టవున్ పోలీసు సబ్ ఇన్స్పెక్టర్లు ఇటీవలి పట్టణ ప్రముఖ వ్యక్తులను దుట్కా జూదం ఏజెంట్లుగా సొల్గొన్నందులకు నారెవ్వరు 10,000 రు వరకు ప్రాత వీటీ లుండగా నాటిని స్వాధీనం చేసుకొని, 15 రోజులు రిమాండులో ఉంచారు. (స్వ.వి.)

వయోజన విద్య: ఉస్మానియా కార్యక్రమం

హైదరాబాదు, అక్టోబరు 21:

వయోజన విద్యా వ్యాప్తికి సంబంధించిన నిత్య విద్యాలయ (గ్రంథ్రు సంఘం బృందం ఉస్మానియా నిత్య విద్యాలయంలో ఇంటర్నేట్ ఒక విభాగం ప్రారంభించాలని నిర్ణయించింది. ఈ సంవత్సరంలో 15 కళాశాలలు ఒక్కొక్కటి 10 వయోజన విద్యా కేంద్రాలు ప్రారంభిస్తాయి. ఒక్కొక్క కళాశాలకు 14 రు. వేల రూపాయలు మంజూరు అవుతుంది.

యు.జి.సి. ప్రారంభించే విభాగం నిత్య విద్యాలయంలోని జాతీయ సేవా సభ్యులకు అనుబంధం చేయాలని వైస్ ఛాన్సలర్ శ్రీ జి. రామిరెడ్డిలో చర్చలు జరుపుతున్నారు.

కృతజ్ఞతలు

మా కుమార్తె చి॥సౌ॥ మోహిని, B.A., చి॥ బుల్లియ్య, B.Com [శ్రీ (గంధి పాండురంగారావుగారి కుమారుడు) లకు లేదా 14-10-78 జరిగిన వివాహమునకు, 15-10-78న రిసెప్షన్‌కు విచ్చేసి, మధురపరులను శుభాశీర్వదించిన బంధువులకు, స్నేహితులకు, శుభాకాంక్షలు అందజేసినవారికి ఇదే మా వ్యక్తిగత కృతజ్ఞతలుగా స్వీకరింపగోరుచున్నాము.

మాజేటి పర్శ్లోదరావు,
మేనేజింగ్ పార్టనర్, ఆంధ్రా ఆయిల్స్ అండ్ ఫర్టిలైజర్స్ కంపెనీ, విజయవాడ-1
మాజేటి శాంతాదేవి.



పాపం, దీనికి అమ్మా నాన్నాలేరు, మనం పెంచుకుందామా!



టింకూ లాంటి బాబు మీకూ వుంటే రీగల్ కావలసిందేమరి! ఇండియాలో అత్యధిక శక్తి గల డిటర్జెంట్ బట్టల సబ్బు.

టింకూ లాంటి పిల్లలు ఉంటే బట్టలు ఉతికే పని అధికం. అందుకు 'రీగల్' మాత్రమే సరయిన డిటర్జెంట్ సబ్బు. 'రీగల్'కుగల అధిక తెల్లదనాన్నిచ్చే శక్తి ఎంతటి మురికినైనా తొలగించి, మీ బట్టలను తళతళలాడే తెలుపుతోను, వెలుగుతోను మెరిసేలా చేస్తుంది. లోనికి చొచ్చుకొనిపోయి మురికిని తరిమివేయగల-శక్తివంతమైన-సురుగునిచ్చేది 'రీగల్.' ఇతర డిటర్జెంట్ సబ్బులన్నిటికన్నటికన్న ఎక్కువ ఉతుకులు ఇచ్చే 'రీగల్.' మీకు ఎంతో పొదుపు చేస్తుంది. 'రీగల్'ను మీ కుటుంబపు డిటర్జెంట్ సబ్బుగా చేసుకోండి.



Redifusion/D/767 TL

నవ్య నాటకసమితి సంగీత నృత్య పోటీలు

నవ్య నాటక సమితి వారిచే ఏటేటా నిర్వహింపబడే సంగీత, నృత్యకళా ప్రదర్శన పోటీలు హైదరాబాదులో 79 ఫిబ్రవరిలో జరుగుతాయని అర్రేంజింగ్ కార్యదర్శి శ్రీ వేమురాజు నరసింహారావు పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

కర్ణాటక సంగీతగాత్రం, ఫిడేలు, వీణా వాయిద్యం, హిందూస్తానీ గాత్రం, సితార్, భరతనాట్యం, కూచిపూడి, కథక్ నృత్యాలలో పోటీలు జరుగుతాయి. 16—30 ఏండ్ల నిండిన వయస్కులు సీనియర్లుగాను, 11—15 సంవత్సరాలు జూనియర్లుగాను, 1—10 సంవత్సరాలు సబ్ జూనియర్లుగాను పోటీలలో వర్గీకరణం చేయబడింది.

యాదగిరి గుట్టపై ఆరోగ్య శిబిరం

ఉప్పల్‌లోని ఆరోగ్య కేంద్రంవారు యాదగిరి గుట్టపై ఆరోగ్య పరీక్షా శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. ఉదయం 10 నుండి మధ్యాహ్నం 2 వరకు ఈ కార్యక్రమం జరుగుతుంది.

కాటికె నాగేందరావు మృతికి సంతాపం

నగర కాంగ్రెస్(ఐ) కార్యదర్శి శ్రీ కాటికె నాగేంద్రరావు, సిల్ మిలాప్ సైప్లు యజమాని అజయ్ ఏరాజేల మృతిపట్ల నగర కాంగ్రెసు(ఐ) కార్యవర్గ సభ్యులు మంత్రి శ్రీ బి. రాచయ్య, పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ వి. కృష్ణ, శ్రీ ఎం. బాలయ్య అధ్యక్షతన సమావేశమై తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ తీర్మానించారు.

నవ్య నాటకసమితి సంగీత నృత్య పోటీలు

నవ్య నాటక సమితి వారిచే ఏటేటా నిర్వహింపబడే సంగీత, నృత్యకళా ప్రదర్శన పోటీలు హైదరాబాదులో 79 ఫిబ్రవరిలో జరుగుతాయని అర్రేంజింగ్ కార్యదర్శి శ్రీ వేమురాజు నరసింహారావు పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

కర్ణాటక సంగీతగాత్రం, ఫిడేలు, వీణా వాయిద్యం, హిందూస్తానీ గాత్రం, సితార్, భరతనాట్యం, కూచిపూడి, కథక్ నృత్యాలలో పోటీలు జరుగుతాయి. 16—30 ఏండ్ల నిండిన వయస్కులు సీనియర్లుగాను, 11—15 సంవత్సరాలు జూనియర్లుగాను, 1—10 సంవత్సరాలు సబ్ జూనియర్లుగాను పోటీలలో వర్గీకరణం చేయబడింది.

గుంతకల్‌లో ఇంటర్ విద్యార్థుల సమ్మె

గుంతకల్లు, అక్టోబరు 22:

గుంతకల్లులని ఎన్. కె. పి. ప్రభుత్వ కళాశాల ఇంటర్ విద్యార్థులు ఈ నెల 17 నుంచి నిరవధిక సమ్మె చేస్తున్నారు. లేని లెక్చరర్లను నియమించాలనీ, 77లో వెనుకబడిన తరగతుల విద్యార్థుల నుంచి అక్రమంగా వసూలు చేసిన ప్రత్యేక ఫీజులను తిరిగి ఇవ్వాలనీ, కాలేజికి భవనం నిర్మించాలనీ వీరు కోరుతున్నారు.

భారతకు పశ్చిమ జర్మనీ ఋణం

న్యూఢిల్లీ, అక్టోబరు 22:

బొంబాయి సమీపంలోని ట్రాంబే థర్మల్ విద్యుత్ కేంద్రం విస్తరణకు పశ్చిమజర్మనీ రు. 36.6 కోట్ల ఋణాన్ని మంజూరు చేస్తుంది.